THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Third Day of the fifth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 30th July 1975

The House met at 9-00 A M of the Clock

(Mr Speaker in the Chair)

### RULING BY THE HON'BLE SPEAKER

re Raising Point of Order by a Minister who is not a Member of the House.

Mr Speaker — I am Pronouncing a Ruling

On 31-5-1975 after the S N Q No 6213-S was answered by the Minister for Health and Medical some supplementary questions were put and answered At one stage when Smt. J Eshwari Bai alleged that the Minister was not answering specifically and wasting all the time of the House Sri V Krishnamurthy Naidu, Minister for Medium Irrigation sought permission to raise a point of order and Sri N Sreenivasul Reddy raised an objection stating that the Minister was not a Member of the House and so he could not raise the point of order Sri A Sreeramulu while quoting the rule 339 regarding the point of order stated that only a Member can raise a point of order and not other Mr. C V K Rao, Sri S. Jaipal Reddy and Sri N Venkataratnam supported Sri A Sreeramulu stating that the Minister who is not a Member of the House cannot raise a point of order Hon Speaker said that he would give a ruling on this matter

Rule 339 (2) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly points out that only a Member may be permitted by the Speaker to raise a point of order and sub-rule (3) of Rule 339 points out that only a Member may formulate a point of order. Thus the rule is clear that a Member alone should raise a point of order and the 'Member' as defined in the rules means a Member of the Assembly. Thus it is clear that as per this Rule a Member of the Assembly alone should raise a point of order and not others and Sri V Krishnamurthy Naidu, is admittedly not a Member of the House

Ruling by Hon'ble Speaker re Regarding raising point of order by a Minister who is not a Member of the House.

But a Minister who is not a Member of the House has been given such a right under Article 177 of the Constitution which reads as follows :

" 177 Every Minister and the Advocate General for a State shall have the right to speak in, and otherwise to take part in the proceedings of the Legislative Assembly of the State or, in case of a State having a Legislative Council, both Houses, and to speak in, and otherwise to take part in the proceedings of, any committee of the Legislature of which he may be named a member, but shall not, by virtue of this article be entitled to vote "

According to article 177 of the Constitution every Minister has the right to speak in and otherwise to take part in the proceedings of any House of the Legislature of the State even though he is not a Member thereof

This Article 177 corresponds to Art 88 of the Constitution wherein similar provision is made in respect of a Minister of the Central Government to participate in the proceedings of the Parliament In England a Minister has the right to address a Chamber of the House in which he is a Member though he may address the other Chamber when matters relating to his own department are on discussion Otherwise, he has no right to speak in the House Again a Minister who is not for the time being a Member of Parliament has no right to speak in either House Every House of Parliament or a Legislature being an autonomous body would not allow any person who is not a Member of that House either to participate in the proceedings or to vote but Art 177 engrafts an exception to that General Rule. It enables every Minister to speak in either House of the Legislature though they may not be members of that particular House of any House at all Only restriction placed on such right is that he would have a right to vote only if he is a member of that House It is not necessary to mention the reasons here, it has been found desirable to permit Ministers who are not members of a House to participate in the proceedings of the House and Art 177 relates to the same This provision is an improvement upon English precedent and follows the French and the Irish precedents. In this connection I would also refer to Rule 2 (1) of the Karnataka Rule of Procedure and Conduct of Business.

"Member" means a member of the Assembly Provided that a Minister who is not a member and the Advocate-General shall be deemed to be members for the purpose of speaking in, moving motions

and otherwise taking part in the procedings of the Assembly but shall not by virtue of this rule be entitled to vote on any question or be deemed to be members for the purpose of forming a quorum

I therefore, hold that Sri V Krishnamurthy Naidu Minister had every right to raise a point of order and that the objections raised by the Hon'ble Members relying on Rule 339 of the Rules of Procedure and Conduct of Business ignoring Art 177 of the Constitution which is binding on this House are therefore not tenable

The Rules Committee of our Assembly is also considering to make suitable amendments to the definition of a ' Member ' as contained in Rule 2 (1) of Karnataka Assembly Rules in order to avoid a controversy and to make the matter clear beyond any doubt

## PAPERS LAID ON THE TABLE

### Appropriation Accounts, Finance Accounts, Reports of the Comptroller & Auditor General (Civil) and (Revenue Receipts) for 1973-74

The Minister for Finance (Sri P Ranga Reddi) — Sir, I beg to lay on the Table a copy each of the Appropriation Accounts 1973-74, Finance Accounts 1973-74, the Report of the Comptroller and Auditor General of India for the year 1973-74 (Civil) and the Report of the Comtproller and Auditor General of India for the year 1973-74 Revenue Receipts) of the Government of India under clause (2) of Article 151 of the Constitution of India.

### Rules issued for selection of Villages under V H P Scheme (G O.Ms No 56, Housing, dt 17-9-1971) and amendment to G O,Ms No. 7. P R., dt 6-1-1964 (G O.Ms No. 505, Housing, dt 17-9-1971).

Sir, I further beg to lay on the Table a copy of the Rules issued for selection of Villages under V H.P Scheme, in G O Ms No 56, Housing, dated 26-3-1970 and also a copy of the amendment to G.O. Ms No 7, P R , dated 6-1-1964 issued in G O.Ms.No. 505, Housing, dated 17-9-1971 as required under sub-section (2) of Section 69 of Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

Sri Vanka Satyanarayana (Penugonda) — Point of order, Sir.

Sri P. Ranga Reddy — May I explain before the Hon Member raises his point of order? Perhaps, he is going to refer to the delay.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, మంత్రిగారు ముందు చెప్పివుంటే కొంచెము అర్థం వుండేది. ఇప్పుడు తమరు గుర్తించడం సంతోషం ఈ అయిటము తమరు చదివితే తెలుస్తుంది. ఈ హౌసులో డిలేమీద తమరు రూలింగుకూడా

యిచ్చారు 1970 లో పాస్ అయిన జి. ఓ ఇప్పుడు మన పర్మిషనుకోసం మంత్రి గారు పెడుతున్నారు శ్రీ రంగారెడ్డిగారు ఈ పోర్టుఫోలియోకు వచ్చిన తరువాత తొందరగా యాక్షను తీసుకొనడం, స్ట్రీమ్‌లైన్ చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతున్నది ఈ డిలేకు ఎక్స్‌ప్లనేషను ఏమీ దొరకదనుకుంటున్నాను దీనికి కారకులైనవారిమీద యాక్షను తీసుకోకపోతే ఈ పరాసు రెస్పెక్టుకు అథారిటీకి ఒక డేంజర్ తీసుకొనిరావడానికి అవకాశం వుంది. కాబట్టి దీనిని లైట్‌గా తీసుకొన డానికి లేదు కాబట్టి ఈ ఆలస్యం చేసినవారిమీద యాక్షను తీసుకోవాలని మనవి చేస్తున్నాను ఇంతకుముందు తమరు యిచ్చిన రూలింగు ఉంది. శ్రీ రంగారెడ్డిగారు అధ్యక్షులుగా ఉన్నప్పుడు యిచ్చిన రూలింగు ఉంది. అంతకుముందు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగా ఉన్నప్పుడు యిచ్చిన రూలింగు ఉంది. రాష్ట్రానికి బాధ్యత వహించే అధ్యక్షులు యిచ్చిన రూలింగ్సును వైలేట్ చేసే ఆఫీసర్లమీద ఏమీ చర్య తీసుకోకపోతే భవిష్యత్తులో మనం చెప్పేవి అమలు జరుగవని మనవి చేస్తూ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని తెలుపుతూ సెలవు తీసుకొంటు న్నాను.

Sri A. Sreeramulu (Eluru) —In continuation of that, Sir, the Government have recently issued an order revising the pay scales of nearly 5 lakhs employees of the State. Naturally, we expected that a copy of the order would be placed on the Table I want to know whether that also would have the same fate of the 1971 order.

శ్రీ పి. రంగారెడ్డి —అధ్యక్షా, ఇందులో చాలా ఆలస్యం జరిగినమాట వాస్తవం నేను అధ్యక్షునిగా ఉన్నప్పుడు, అంతకు ముందు ఉన్న అధ్యక్షులు, తమరు దీనిమీద స్పష్టమైన రూలింగ్సు యివ్వడం జరిగింది ఈ జరిగినటువంటి ఆలస్యానికి ఎవరు బాధ్యులైనప్పటికీ యిప్పుడు నేను ఆ బాధ్యతను తీసుకొంటూ తమకు, సభవారికి నా విచారాన్ని తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని సభవారి ముందు పెట్టాలని నా ముందుకు వచ్చినప్పుడు జరిగిన ఆలస్యాన్ని నేను గమనించి ఎవరు దీనికి బాధ్యులు అనే విషయం మినిట్సు చేసి పంపించాను ఇన్ని సంవత్సరాలు అయిన తరువాత దానికి స్పష్టంగా ఎవరు బాధ్యులు అని తేల్చడం కొంచెము కష్టం. ఇప్పుడు అది అంత ఉపయోగకరంగా ఉంటుందో లేదో అనేమాట అన్నారు అయినప్పటికి భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా చూస్తానని తమకు, సభవారికి వాగ్దానం చేస్తున్నాను అంతేగాకుండా యీ విషయం యింకా పరిశీలన చేసి అది ఎందుకు జరిగిందని తెలుసుకుంటాను. తెలుసుకొని ఏమైనా ఫలితం ఉండేవిధంగా జవాబు వస్తే సభవారికి చెప్పడానికికూడా సందేహించనని మనవి చేస్తున్నాను.
9-10 a.m. ఇప్పుడు శ్రీరాములుగారు చెప్పినటువంటి విషయంగురించి నేను హుటాహుటీగా ఏమీ చెప్పలేనుగాని—అది నేను పరిశీలన చేస్తాను. అది వెంటనే సర్క్యులేట్ చేయ వలసి ఉంటే మన సభ సమావేశాలు లేకపోయినా గౌరవ సభ్యులకు పంపించేదానికి ఏర్పాటు చేస్తానని మనవిచేస్తున్నాను

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, మంత్రిగారు తాము అధ్యక్షులుగా ఉన్నప్పుడుకూడ కొన్ని ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వటం జరిగింది. వారు అధ్యక్షులుగా ఉన్నప్పుడు—మంత్రిగా ఉన్నప్పుడుకూడ ఆఫీసర్సు డిలే

చేశారని చెప్పారు అసలు వారికి మీరు ఏమి గైడ్‌లైన్స్ ఫిక్స్ చేశారు? వారి దగ్గర ఫైల్స్ ఇన్ని రోజులకు మించి ఉండకూడదని ఒక కోడ్ ఆఫ్ కాండక్టు ఫిక్స్ చేయాలికదా మీరు యిచ్చిన యిన్‌స్ట్రక్షన్స్ వారు వైలేట్ చేయరనే నమ్మకం ఉండాలి మీరు స్పీకర్‌గా ఉండి ఇచ్చిన రూలింగ్స్‌ను వారు వయిలేట్ చేశారు మీరు మంత్రిగా ఉండి ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ వయిలేట్ చేశారు ఫ్యూచర్లో మీరు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ వారు రెస్పెక్టు చేస్తారు, కీప్‌అప్ చేస్తారు అని అనుకొనే దానికి మీకు ఏమి గైడ్‌లైన్స్ ఫిక్స్ చేశారు? మీరు ఎంత చెప్పినా, ఎంత ప్రామిస్ చేసినప్పటికీ, వారి లెతర్జీ, వారి రెడ్ టేపిజమ్ తగ్గేటటువంటి అవకాశం కల్పించకపోతే లాభం లేదు అందుకు మీరు ఏవైనా ఫిక్సెడ్ గైడ్ లైన్స్ యిస్తారా?—అని అడుగుతున్నాను

శ్రీ పి రంగారెడ్డి —ఆలస్యం జరగకూడదు అని—ఇదివరకే ఫిక్సెడ్ గైడ్ లైన్స్ ఉన్నవి గౌరవ సభ్యులకు, యీ సభవారికి తెలుసు. ఇది ఒకప్పుడు చాలా సీరియస్‌గా మన సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగా ఉన్నప్పుడు తీసుకురావటం జరిగింది ఇది 1970-71 లో ఇష్యూ చేసిన జీ. ఒ. అసలు ఈరోజు దానియొక్క ఫలితము ఏమిటి, ఇవాళ ఆలస్యం అయినందువల్ల మనం నష్టపోయింది ఏమిటి అన్నది చూసినపుడు—అసలు ఈ స్కీము ఇప్పుడు అమలులో లేదుకూడ. అయినప్పటికి అది ప్రధానమైనది కాదు మన రూల్సులో వుంది ఇటువంటి జీ ఒ యిష్యూ చేసినపుడు సభవారిముందు తగిన సమయంలో పెట్టాలని వుంది. అది సెక్రటేరియట్‌లో, డిపార్ట్‌మెంట్స్‌లో అందరికి తెలుసు కాని ఒకప్పుడు ఆలస్యం జరుగుతూ వుంటుంది. దీనికి ఎవరు బాధ్యులు అన్నది మనం తేల్చి వారికి తగిన శిక్ష, లేదా అపరాధం వారిపైన విధించవలసి వుంటుంది అది తప్పకుండా మా డిపార్టుమెంట్‌కే కాదు, సెక్రటేరియట్‌లో అన్ని డిపార్టుమెంట్స్ వారికి వర్తిస్తుంది. తిరిగి నేను వారికి సూచన చేస్తాను ఇకముందు భవిష్యత్‌లో ఇటువంటి లేప్సెస్ జరగకూడదు, జరిగినట్లయితే దానికి మీరు బాధ్యత వహించి శిక్షకు పాత్రులు అవుతారు అనే సూచనకూడ చేస్తానని మనవి చేస్తున్నాను

Mr. Speaker —Last time, when this matter came before the House, number of objections have been raised by the Hon'ble Members about the long delays in placing the notifications before this House. Ultimately, I directed that there should not be any delay in placing such things and all those things that have not been placed before the House should be placed before the end of a particular month. I think it is by the end of February or March, the time was also given. Inspite of that, this lapse has come now.

Similarly, I wish to take this occasion and inform you that in regard to questions, there is a direction that the departments should furnish answers to the questions within 25 days after they receive notice of the questions. They are continuosly dis-regarding this for months together without explanation and without offering any remarks, they are absoutely dis-regarding. This is a matter in which I am taking serious notice My office sends notice to all and I also

addressed but nothing is forthcoming Let the Ministers take note of it and see tnat answers are recevied foi all questions within the time that is fixed by the rules of this House, which I am trying to enforce

G O Rt No. 749, Home, (Tr II), dated 11-4-1975 Under A. P Motor Vehicles Taxation Act, 1973

Sri J Chokka Rao (Minister for Agriculture) —Sir, I beg to lay on the Table under sub section (2) of 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963, a copy of the notifioation issued in G O Rt No 749, Home (Tr. II ), dated 11-4-1975 and published in the Andhra Paadesh Gazette dated 24 4 1975 under sub-section (1) of section 9 of the said Act

Notification issued in G O Ms No 180 Employment & Social welfare (W) Department, Dated 1-3-1975

Sri P Narasa Reddy (Minisier for Revenu) —Sir, on behalf of the Minister for Labour, I beg to lay on the Table a copy of the notification issued in G O Ms No 180, Employment and Social Welfare (W) Department, dated 1 3 1975, containing an amendment to the Andhra Pradesh Beedi and Cigar Workers (Cond tions of Employment) Rules, 1968, under sub-section (4) of section 44 of the Beedi and Cigar Workers (Condition of Employment) Act, 1966

Andhra Pradesh Legislative Assembly and Legislative Council Members (Free Transit by Railway) Rules 1975, issued in G O Ms No 395, General Administration (Election A) Department dated 29-6-1975

Sri P. Narasa Reddy —Sir I beg to lay on the Table a copy of the Andhra Pradesh Legislative Council Members (Free Transit by Railway) Rules, 1975, issued in G O Ms No 395, General Administration (Electlon A) Department, dated 29-6-1975 and pudlished in the Rules Supplement to Part I Extraordinary of the Andhra Pradesh Gazette, dated 30-6-1975, as required under sub-section (3) of section 13 of the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications Act, 1953

Administration Report of the Gram Panchayats for the year 1972-73, reviewed in G O Ms. No 404, Panchayat Raj, Dt. 21-7-1975.

Sri L Lakshmana Das (Minister for Panchayat Raj) —Sir, I beg to lay on the Table a copy of the Administration Report of the Gram Pancnayats for the year 1972-73 received in G O. Ms No 404, Panchayati Raj, dated 21st July, 1975, as required under section 43(4) of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 and rules there under,

Mr. Speaker ,—Papers laid on the Table.

## Presentation of the Report of the Committee of the House to Enquire Into the affairs of the Srisalam Devasthanam

Sri A Madan Mohan (Nagaram) —Sir, I beg to present the Report of the Committee of the House to enquire into the affairs of the Srisailam Devasthanam "

Mr Speaker —Report presented.

## Motions for Extension of time for Presentation of the Reports of the Committees

(1) Joint Select Committee on the A P Gram Panchayats (Amendment) Bill, 1975

Sri L Lakshmandas —Sir, I beg to move

"Under Rule 265 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the time fixed for the presentation of the report of the Joint Select Committee on the Andhra Pradesh Gram Panchayats (Amendments) Bill, 1975, be extended till 1st March, 1979 "

Mr Speaker — Motion moved

Sri A Sreeramulu —I have a submission on this. I want to know from the Minister what exactly is the difficulty that is holding up the Report This House must have an opportunity to understand the practical difficulties that are coming up in the way of the Joint Select Committee in completing its work before we accept the extention of time

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ —అధ్యక్షా, తమకు తెలుసు, ఇక్కడ రెండు మూడు సార్లు యీ జాయింట్ సెలక్టు కమిటీ మీటింగ్ ఆపటము; తర్వాత నా ఆరోగ్యం బాగా లేక ఒక నెలది నాలు హాస్పటల్‌లో ఉండటంవల్ల అది వెంటనే చేయ లేక పోయాము. ఈ లోగా మెంబర్స్ ఇతర రాష్ట్రాలు కూడ చూడాలని కోరటం వల్ల కొంత ఆలస్యం అయినది. ఈ ఎమర్జెన్సీ వచ్చిన తర్వాత మెంబర్స్ ఇతర రాష్ట్రాలకు వెళ్ళకూడదు అని అనటం చేత డిలే అయినది. అయినప్పటికీ వీలైనంత వేగంగా ఇది పూర్తిచేస్తామని మనవిచేస్తున్నాను

శ్రీ ఎ. శ్రీరాములు —అధ్యక్షా. ఒకటి మార్చి 76 వరకు టైమ్ అడుగుతున్నారు. కమిటీ సభ్యులు ఇతర రాష్ట్రాలు చూడాలంటున్నారని మంత్రిగారు చెబుతున్నారు. ఇతర రాష్ట్రాలు చూడటం ఎందుకోసం ? వినోదయాత్రలు కోసమా ? లేక, యీ బిల్లుకు సంబంధించిన విషయాలు పరిశీలన చేయటము కొరకా ? ఎంతకాలం, ఎంత వ్యవధి అవసరం అవుతుంది ? ఎందుకంటె దీని కాల

వ్యవధి 76 మార్చి వరకు పొడిగించటం వల్ల, అసలు యీ బిల్లు యీ హౌస్‌కు రాదని, పంచాయితీ ఎలక్షన్స్ జరగవనీ అభిప్రాయం చాలా మంది సభ్యులలో ఉంది. బయటకూడ ఉంది కాబట్టి మంత్రిగారు దానిని గురించి ఇంకా క్లియర్‌గా చెప్పవలసిఉన్నది మార్చి 76 వరకు టైమ్ ఎక్స్‌టెండ్ చేయటం చాలా ఎక్కువ టైం తీసుకొన్నట్లు అవుతుంది

శ్రీ ఎల్ లక్ష్మణదాస్ —అధ్యక్షా, మార్చి 76 వరకు టైమ్ కోరటం జరిగిందిగాని, ఇంకా వేగంగానే తీసుకువస్తామని మనవిచేస్తున్నాను. సభ్యులు బయట రాష్ట్రాలలో తిరగటం వినోదం కోసం కాదు. అధ్యక్షా, మీ పర్మిషన్ ఎప్పుడైతే రాలేదో, అప్పుడు అది స్టాప్ చేసుకొన్నాము కాబట్టి, ఇక వేగంగా కూర్చుని, వేగంగా దీనిని పూర్తిచేస్తామని మనవిచేస్తున్నాను. కొంత టైమ్ అడిగి, ఆ టైములోపల పూర్తికాకపోతే మళ్ళీ టైమ్ కోరటం బాగుండదనే ఉద్దేశ్యంతో ఒకేసారి మార్చి 76 వరకు టైమ్ కోరటం జరిగింది

శ్రీ వంకా సత్యనారాయణ —అధ్యక్షా, ప్రభుత్వం ప్రపోజ్ చేసిన బిల్లులో ప్రజంట్ సెటప్‌కు రేపు రాబోయే సెటప్‌కు కొన్ని ఫండమెంటల్ డిఫరెన్సెస్, వ్యూస్ ఎక్స్‌ప్రెస్ చేశారు ఈ బిల్లు పాసైన తర్వాత వచ్చేటటువంటి జిల్లా పరిషత్ చైర్‌మన్‌లు, సమితి ప్రెసిడెంట్స్ డైరక్టుగా, బ్రాడర్ ఎలక్టొరేట్ నుండి రావలసివస్తుంది ఇపుడు ఉన్నవారు లిమిటెడ్ డబ్బులే ఖర్చుపెట్టి వచ్చారు. ఇపుడు దీనిని వాయిదా వేయటం వల్ల ఏమి జరుగుతుంది అంటే—ఇపుడు ఉన్నవారు "ఇక మళ్లీ మనం రాలేము, ఉన్న అధికారాలన్నీ తీసేస్తున్నారు; అందుచేత మనం యీ ఒక సంవత్సరం వరకు—మనకు ఉన్న అధికారాలన్నీ ఉపయోగించుకోవాలి" అని చెప్పి వారికి ఉన్న అధికారాలన్నీ ఎంత దుర్వినియోగం చేయాలో అంతా మేక్సిమమ్ చేస్తున్నారు ప్రభుత్వంవారు యీ బిల్లు తీసుకురావటం ఆలస్యం అయితే-యీ బిల్లు వచ్చేనకు-యీ లోగా సమితులను, జిల్లా పరిషత్‌లను రద్దుచేసి-కోపరేటివ్స్‌కు వేసినట్లు-వాటికి అడ్వయిజరీ కమిటీలు వేసి చేయకపోతే లాభం లేదు. ఉదాహరణకు జిల్లా పరిషత్‌లో 20,30 ప్రమోషన్స్ వస్తే సీనియారిటీ ఓవర్‌లుక్ చేసి వారు వేసివేశారు వారు గవర్నమెంట్ అథారిటీని ఛాలెంజ్ చేస్తున్నారు. "మన పని అయిపోయింది, మన కోరలు పీకేస్తున్నారు; రేపు డైరక్టు ఎలక్టోరేట్ నుండి రాలేము, డబ్బు ఉన్నప్పటికీ రాలేము'' అనే దృష్టితో యీ విధంగా కాబటైజ్ చేస్తున్నారు. ఈ మూడు మాసాల వ్యవధి ఇచ్చినప్పటికే అధికారం దుర్వినియోగం చేస్తూ రూల్సు అండ్ రెగ్యులేషన్స్ వయిలేట్ చేస్తున్నటువంటి సంఘటనలు చాలా మీ దృష్టికి వస్తున్నాయి కాబట్టి వారిని రద్దు చేసి వారి స్థానంలో కమిటెడ్, సిన్సియారిటీ ఉన్నవారితో ఒక అడ్వయిజరీ కమిటీను ఆ స్పెషల్ ఆఫీసర్‌కు అసిస్టు చేయటానికి వేయటానికి మీకు అభ్యంతరం ఏమిటి? లేకపోతే యీ డేంజర్స్ ఉన్నవి. అవి ఎప్రోప్రియేషన్ బిల్లు సందర్భంలో చెబుతాను

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :— అధ్యక్షా, ఇప్పుడు ఎటువంటి డేంజర్ రాకుండా వుండడానికి సరియైన చర్యలు తీసుకోబడుతున్నాయి. ఎవరయినా రూల్సుకు వ్యతిరేకంగా వెడితే డిపార్టుమెంటును ఎలర్టుగా పెడుతున్నారు. వీలయినంత త్వరగా, వేగంగా పూర్తిచేసి, శాసన సభలోకి తీసుకురావాలని అనుకుంటున్నాం. ఇది ఎంతో కాలం పట్టదు. ఎవరూ అనుమానపడవలసిన పని లేదు. మెంబర్సుకు ఎంత ఆతృత వున్నదో ప్రభుత్వానికి అంతకంటే హెచ్చుగా ఆతృత వున్నదని మనవి చేస్తున్నాను. 9-20 a.m.

శ్రీ కె. రంగాదాసు (కొల్లాపూరు) —అధ్యక్షా, యదార్థంగా యీ బిల్లును పరిశీలించి ప్రవేశపెట్టడానికి రెండు రోజులు సరిపోతుంది. ఛీఫ్ మినిస్టర్ గారు దయతలచి రెండు గంటల టైము యిస్తే రెండు బిల్సు రెండు రోజులలో తయారుకావడానికి అవకాశం వుంది. దీనికి మళ్ళీ '76 మార్చి దాకా మినిస్టరు గారు పొడిగిస్తున్నారంటే యీ మధ్యన అసలు అసెంబ్లీ సమావేశాలే జరగవా అని అనుమానపడవలసి వస్తున్నది. ఛీఫ్ మినిస్టరుగారు బిజినెస్ అడ్వైజరీ కమిటీలో చెప్పారు—ఆగస్టు నెలాఖరులో అసెంబ్లీ సమావేశం జరుగుతుందని, కనీసం మంత్రిగారు నెక్స్ట్ సెషన్‌లో అయినా యీ బిల్సు తీసుకురావడానికి అనుమతిని కోరివుంటే బాగుండేది. మార్చి వరకూ కోరడం చాలా అసంబద్ధంగా వున్నది. మినిస్టర్‌గారు వారు పదేపదే యిచ్చిన ఎస్యూరెన్సెస్‌ను మరచిపోతున్నారు. జులై చివరి వరకు తప్పకుండా యీ బిల్సును మనం పూర్తిచేసి తీరవలయునని వారే అన్నారు. మినిట్స్‌లో కూడా ఉన్నది. నిజమే, వారికి ఆరోగ్యం బాగు లేదు. నెక్స్ట్ సెషన్ వరకు వారు రెండు రోజులు శ్రమ తీసుకుని హైదరాబాద్‌లో కూర్చుంటే రెండు బిల్సూ అవుతాయి. ఎమర్జెన్సీ ఎలాగూ వచ్చింది. ఇతర రాష్ట్రాలకు పోవలసిన అవసరం లేదు. ప్రభుత్వం శాసించింది. మెంబర్సుకూడా కుతూహలపడడం లేదు. అటువంటప్పుడు మార్చి వరకు ఎందుకు టైము తీసుకోవాలి? చిన్న చిన్న విషయాలలో కూడా ఎందుకు యిట్లా పొడిగింపులు జరుగుతున్నవి? ఇంకొక విషయం. మనం రేపు జరుపుకోబోయే సెషన్‌లో కూడా బిజినెస్ సరిగా లేదని, పది రోజులు పెట్టుకుంటే సరిపోతుందని ముఖ్యమంత్రిగారు, మీరు కూడ అనుకుంటున్నారు. ఇటువంటి చిన్నచిన్న బిల్సు మనం పూర్తిచేస్తే ఇంకొక రెండు మూడు రోజులు ఎక్కువ పెట్టుకుని బిల్సు పాస్ చేసుకున్న తరువాత—ఎలక్షన్సు జరపడం, వాయిదా వేయడం ఆ విషయం ప్రభుత్వంపై ఆధారపడి వుంటుంది—ఎప్పుడయినా చేసుకోవచ్చు. వంకా సత్యనారాయణగారు చెప్పినట్లుగా సమితులలో, జిల్లా పరిషత్తులలో అధికార దుర్వినియోగం విపరీతంగా జరుగుతున్నది. మంత్రిగారు అంటూవుంటారు—ఎక్కడ జరుగుతున్నదో స్పెసిఫిక్‌గా దృష్టికి తీసుకురమ్మని, ఏ సమితిలో జిల్లా పరిషత్తులో జరగడంలేదో చెప్పాలిగాని ఎక్కడ జరుగుతున్నదో చెప్పడమేమిటి? అన్ని సమితులలోను, జిల్లా పరిషత్తుల లోను యీ విధంగా జరుగుతున్నప్పుడు ఇంక చెప్పడమేమిటి. ఒక వేళ వారు మంత్రిగా కాకుండా, శాసన సభ్యునిగా గాని, పౌరుడిగా గాని వుంటే వారికి అన్నీ తెలిసి వుండేవి. ఇప్పుడు ఆ చెవిలో పడితే యీ చెవిలోనుంచి బయటకుపోయే

పరిస్థితి మంత్రులకు వుంటుంది కాబట్టి—ఒక వేళ టైము ఎక్స్‌టెన్షన్ తప్పనిసరిగా కావాలంటే కనీసం డిశంబరు వరకయినా పూర్తి చేసేటట్లుగా దీనిలో మార్పు చేసి, డిశంబరు అని పెట్టాలి. మిత్రులు చెప్పినట్లుగా, ఆరు నెలలు, సంవత్సరం అని పొడిగింపు చేశారు. గ్రామపంచాయతీలకు సంవత్సరం అని, జిల్లా పరిషత్తులకు ఆరు నెలలు అని పొడిగింపు చేశారు ఈ పొడిగింపు కాలంలో వీటికి సంబంధించి మంత్రిగారు బాధ్యత వహించి, ఎలాంటి అధికార దుర్వినియోగం జరగకుండా చూడవలసిన బాధ్యత వారు తీసుకుని చేయాలితప్ప, ప్రతిదానికి ట్రాన్స్‌ఫర్‌కి దగ్గరనుంచి అనేక విషయాలలో జరుగుతున్నవి చాలా వున్నాయి, అవి అందరికి తెలుసు, తెలిసి కూడా మెంబర్సు తీసుకువచ్చి చెప్పాలంటే అది సరికాదు; గట్టి ఇన్‌స్ట్రిక్షన్స్ ఇవ్వాలి, వారి క్రింద వున్న స్టాఫ్‌కు. ఆర్డర్సు సక్రమంగా నెరవేర్చకపోతే ఎవరూ చేయగలిగినదేమీ లేదు అందుచేత, యీ విషయంలో ప్రభుత్వం అశ్రద్ధాభావంతో చూడకుండా, మీ గౌరవం, మీ సర్క్యులర్స్ గౌరవం, మీ జి. ఓ.స్ గౌరవం కాపాడేటట్లు చేయవలసినదిగా నేను మీద్వారా మినిస్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—ఈ బిల్సు త్వరగా తీసుకోవాలనే ఉద్దేశమే ఉంది. దీనిలో ఆలస్యం చెయ్యాలని, కాలయాపన చెయ్యాలని ప్రభుత్వ ఉద్దేశం కాదు. మార్చి వరకు టైము తీసుకుంటే, మార్చిలోపలనే పూర్తి చెయ్యకూడదని ఎక్కడ వుంది? ఊరికే టైము అడిగారు మార్చివరకు. తప్పకుండా త్వరగా తీసుకు రావాలనే ఉద్దేశం వచ్చే సెషన్‌లో తీసుకురావడం కష్టమవుతుంది ఎస్యూరెన్స్ యిచ్చి లాభం లేదు. ఆగస్టు సెషన్‌లో ఎడ్యుకేషన్ బిల్లు ఇంట్రడ్యూస్ చెయ్యాలని అది సెలక్టు కమిటీకి వెళ్లేదే ఈ సారి వచ్చినప్పుడు పెట్టడానికి ప్రయత్నం చేద్దాం. టైము అడిగారు, యీతోగా వీలయినంత త్వరగా తీసుకురావాలనే ఉద్దేశం. టైము ఇవ్వకపోతే, స్పెషల్ ఆఫీసర్సును వేస్తే, స్పెషల్ ఆఫీసర్సును వేశారు, నానఫిషియల్స్‌ను తీసివేశారు అంటారు. ఇదివరకు కోఆపరేటివ్స్‌కు సంబంధించి కూడా అట్లాగే అనడం జరిగింది అందుకని, టైము తీసుకుని త్వరగా చెయ్యాలని ఉద్దేశమని మనవిజేస్తున్నాను

Sri Ch. Parasuram Naidu (Parvathipuram):—I make a submission on the matter. The remarks of some of our friends are really not warranted and they should not have been made. There is a responsibil ty cast upon the joint Select Committee in carring out its duties and deliberations and they were being certainly and resourcefully carried out. This is a measure for the welfare of the set up and also for the reformation of the administation to a large extent. When this is so, we take sufficent and necessary time. If time is requested for ample deliberations, it is not good to say that they are to go to Vilasa Yatra and all those things are uncharitable. My Hon Friend, Mr. Rangadas also made such remarks. Six months' time will have to

be taken wholly As early as possible, the members will complete. I do join with the Minister in supporting his request.

Sri A Sreeramulu —Then I am moving my amendment to this motion, because it is not our intention to criticise and we have got the greatest regard for him We have the greatest expectations from the people in the Committee Then why this work is postponed for several months. My amendment is: For the words "1st March," 1976" substitute "31st December 1975".

శ్రీ యం. నాగిరెడ్డి (గురజాల) :— అధ్యక్షా, ఈ బిల్లు విషయంలో, ఆ సెలెక్టు కమిటీలో నేనుకూడా ఒక సభ్యుడిగా ఉన్నాను. ఇప్పుడు, ప్రధానమైన మార్పులు వస్తున్న సందర్భంలో ఎన్నికల విధానంలోగాని, ఫైనాన్స్ రిసోర్సెస్ విషయంలోగాని, మెంబర్‌షిప్‌గాని, ఇంప్లిమెంటేషన్ పార్టుకు సంబంధించిగాని దీనిలో చాలా మార్పులు ఉన్నాయి. ఇతర రాష్ట్రాల బిల్సు అడిగితే కొన్ని సప్లయ్ అయినవి, కొన్ని కాలేదు వివిధ రాష్ట్రాలలో వివిధ రకాలుగా ఉన్నాయి. కొన్ని చోట్ల పంచాయతీ ప్రెసిడెంటుకు డైరెక్టు ఎన్నికల పద్ధతి ఉంటే, కొన్ని చోట్ల లేదు. ఇటువంటి కొన్ని బేసిక్ ఛేంజెస్ ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు కోటెర్మినస్ గురించి చెప్పినది ఉన్నది. తాలుకాలను ఎక్కువ చేయాల, తక్కువ చేయాలా, బ్లాక్సును పెద్దవి చెయ్యాలా, చిన్నవి చెయ్యాలా ? అనే ప్రధానమైన అంశాలు ఉన్నాయి. కేరళ, మద్రాసు, మైసూరు మొదలయిన రాష్ట్రాలలో వీటి ఇంప్లిమెంటేషన్ ఏ విధంగా ఉన్నదో చూడాలని కమిటీ మెంబర్సు అంతా ఏకగ్రీవంగా అనుకున్నది. ఎందుకంటే, డైరెక్టుగా అక్కడ ఏ విధంగా ఇంప్లిమెంటు అవుతున్నదో చూడడానికి వీలవుతుందని ఏ రకంగా ఈ పద్ధతులను వారు అమలు జరుపుతున్నారనేది డైరెక్టుగా తెలుసుకోవాలని. అయితే, మంత్రిగారి అనారోగ్యం వలనగాని, ఇప్పుడు ఎమర్జెన్సీ రావడంతో...తమరుకూడా వద్దన్నారు, సంతోషం ..

మిస్టర్ స్పీకర్ :—అంతకుముందే వద్దన్నాను.

శ్రీ యం. నాగిరెడ్డి :—అంతకుముందు అయితే మేము తిరిగి రిప్రజెంట్ చేసేవారము. మిమ్మల్ని కన్విన్స్ చేసే అవకాశం ఉంటుందనుకున్నాము. ఎమర్జెన్సీ రావడంతో కన్విన్స్ చేయడం వద్దని మేముకూడా అనుకున్నాం. తరువాత, మంత్రిగారు జబ్బుగా ఉండడంవలన కూడా ఆగిపోయింది. అదొక విషయం. ఇక ఇప్పుడు మనం ఏమి అనుకున్నప్పటికి జాయింట్ సెలెక్టు కమిటీ నుంచి ఈ బిల్లు వచ్చినప్పటికి కూడా, ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్నది సందేహాస్పదమైన విషయం. ఎందుకంటే పార్లమెంటు ఎన్నికలు మార్చిలో వస్తాయా ? ఎప్పుడు వస్తాయి ? అనే విషయంకూడా ఉంది దానిని అవకాశంగా తీసుకొని మిత్రులు, గౌరవ సభ్యులు వంకా సత్యనారాయణగారు చెప్పినట్లుగా వీటికి సంబంధించి కూడా సంవత్సరం, ఆరు నెలలు. సంవత్సరం ఇట్లా పొడిగిస్తే ఏమి

చెయ్యాలి? మంత్రిగారు చెబుతున్నారు స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకుంటామని. కాని, వారు అక్కడే ఇంప్లిమెంట్ చేయకపోతే ఏమి చెయ్యాలి? ఇంప్లిమెంటు చేయడంలేదు. ముఖ్యమంత్రిగారి వద్దకు కూడా ఈ విషయాలు వచ్చాయి గుంటూరు జిల్లాలో అనేక మంది సమితి అధ్యక్షులు అక్రమంగా టీచర్సును ట్రాన్స్‌ఫర్స్ చేస్తే, మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే, మంత్రిగారు స్వయంగా ఆర్డర్సు వేస్తే ఆ ఆర్డర్సును ఖాతరు చెయ్యని పరిస్థితి ఉంది వెస్ట్ గోదావరిలో హరిజనులకు సీనియారిటీ ఉంది ప్రమోషన్ అవకాశాలు వుంటే, వారికి ప్రమోషన్స్ ఇవ్వవలసివస్తుందని, ఓవర్ లుక్ చెయ్యాలని కాస్ట్ హిందూస్‌ను వారి ఇష్టం వచ్చిన వారిని తీసుకొచ్చి జిల్లా పరిషత్తువారు చేస్తుంటే ఏమిటి చేస్తున్నారు. టీచర్సు ట్రాన్స్‌ఫర్స్ విషయంలో నేటివిటీ 40 పర్సెంట్ ఈ సంవత్సరం చెయ్యాలి. వచ్చే సంవత్సరం 30 పర్సెంట్, పైన సంవత్సరం 30 పర్సెంట్ అని అంటే, ఈ లోగా గవర్నమెంటుపై వత్తిడి వచ్చేటప్పటికి మంత్రిగారు విత్‌డ్రా చేసుకున్నారు ఇంక ఎక్కడ ఇంప్లిమెంటు అవుతున్నట్లు? గవర్నమెంటు డైరెక్షన్ ఇచ్చినప్పటికి ఎంతవరకు ఇంప్లిమెంటు అవుతుందనే పరిస్థితి వున్నది. ఎల్. ఎం బిస్. గాని, వీటి ఎన్నికలుగాని ఎమర్జెన్సీ ఎత్తివేసే వరకు జరిగే పరిస్థితి కనబడడం లేదు ఎమర్జెన్సీ ఎత్తివేయడం మీ చేతుల్లో లేదు, సెంట్రల్ గవర్నమెంటు చేతిలో ఉంది. ఎమర్జెన్సీ పోనిదే ఏ ఎన్నికలు జరగవు. అందువలన, ప్రభుత్వం ఇచ్చే డైరెక్షన్ ఇంప్లిమెంటు కావడంలేదు. అది ముఖ్యంగా దృష్టిలోకి తీసుకోవాలి ఇట్లా దీనిని ఎక్స్‌టెండ్ చేసే బదులు వీటికి కమిటెడ్ పర్సన్స్‌ను అడ్వయిజరీ కమిటీస్‌గా వేసి, వీటిని సక్రమంగా ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది. అందువలన. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఈ విషయాలను దృష్టిలోకి తీసుకొని, వీటిని ఎంత త్వరగా రద్దు చేస్తే అంత మంచిదని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, ఇప్పుడు సభముందువున్న విషయం ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైము గురించి. మిగతావి వేరే విషయాలు. రద్దు చేయాలా, వాటి పవర్సు తీసివెయ్యాలా? అనేవి ఇక్కడ రావు. జాయింట్ సెలెక్టు కమిటీ రిపోర్టును ప్రెజెంట్ చెయ్యడానికి మరికొంత వ్యవధిని కోరుతూ అడుగుతున్నాను. శ్రీరాములుగారు అమెండుమెంటు పెట్టారు, డిశంబరుదాకా అని. శ్రీరాములు గారికి కూడా నేను మనవిచేస్తున్నాను. ఇది సాధ్యమైనంత త్వరగా చెయ్యాలని, ఎలక్షన్సు ఇప్పుడు పెట్టినా, పెట్టకపోయినా బిల్లు తీసుకురావాలని, చట్టం చెయ్యాలని ఆలోచన ఉంది. మార్చి వరకు అడిగినా ఈ లోగానే సాధ్యమైనంత త్వరగా తీసుకురావాలని ఉంది. అందువలన, వారు విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ వంకా సత్యనారాయణ :— ముఖ్యమంత్రిగారు ఇంటెలిజెంట్‌గా తప్పిస్తున్నారుగాని, టైమ్ ఎక్స్‌టెన్షన్ అడుగుతున్నారు. ఈ లోగా చేయవలసినదాని గురించి...

శ్రీ జె. వెంగళరావు:— ఇచ్చిన వాటిని విత్‌డ్రా చెయ్యలేముగదా. పవర్సు మిస్‌యూజ్ చేస్తే విత్‌డ్రా చేస్తారు. ఎక్‌స్టెక్షన్ ఎట్లా రద్దు చేస్తారు?

శ్రీ వంకా సత్యనారాయణ:—ముఖ్యమంత్రిగారు అట్లా చెబితే మే మేమి చెప్పలేముగాని. మేము దృష్టికి తీసుకువచ్చిన సంఘటనలు అనేకం ఉన్నాయి అక్కడ వారు జిల్లా పరిషత్తు చైర్మను, సమితి ప్రెసిడెంట్సు ప్రభుత్వ ఆర్డర్సును తలక్రిందులుగా అమలు జరుపుతున్నారు.

శ్రీ జె. వెంగళరావు—వారుకూడ ప్రజా ప్రతినిధులే వారు ఎందుకు అట్లా చేస్తారు?

శ్రీ వంకా సత్యనారాయణ:—ముఖ్యమంత్రిగారికి అన్ని విషయాలూ తెలుసు. లక్షల రూ.లు ఖర్చు పెట్టి వారక్కడ ఏ విధంగా చేస్తున్నది వారికి తెలుసు లక్షల రూ.లు ఎవరు ఈ రకంగా ఖర్చు పెట్టినప్పటికి వారంతా సంఘ విద్రోహులే అవుతారు. జిల్లా పరిషత్తు, సమితుల ఎలక్షను గురించి మీ రిపోర్టు లోనే వుంది ఇప్పుడెందుకు కాంట్రాడిక్టింగుగా చేస్తున్నారు? వెంగళరావుగారి రిపోర్టులోనే వుంది,

శ్రీ జె. వెంగళరావు:—నేను కాంట్రడిక్టింగుగా చెయ్యడంలేదు.

Sri M. Narayan Reddy (Bodhan) – Sir, on a very simple question of extention many controversial and political questions are brought in You should not have allowed. My submission is that basic changes are contemplated under both the Acts the motion that is to be moved and the motion that has already moved and approved There were a number of reports like Sri Vengal Rao Committee's report, Narasimharao Committee's report and so many seminars that were conducted at various places I have seen lot of material written and the recomendations made on those seminars and conferences. It would be fair enough if the Select Committee takes cognisance of and considers all those things and report to the House within a period of 3 or 4 months time. You must also allow the Committee or the Joint Select Committee to go into all questions, because, certain basic changes are contemplated It is felt that the time is the essence of this Bill. I don't think it so. This mis-use of power by the existing chairmen etc, is a matter which can be dealt with under the present Act. That kind of argument is purely motivated. Regarding the second point, the ban to visit the other States should not be a blanket ban applicable to all Committees under all circumstances My submission is, if not the whole the Committee atleast a Sub Committee consisting of 3 or 5 members might be allowed to go to places like Maharashtra, Gujerat within the next few days and study the working.

Sri Vanka Satyanarayana —Point Of Order, Sir

Sri M Narayan Reddy:—I am not yielding Sir

Mr.Speaker. When there is a relevant point of order .

వంకా సత్యనారాయణ —అధ్యక్షా, దీనిపై తమరు చెప్పాలి. వాస్తవ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినపుడు 'ప్యూర్‌లీ మోటివేటెడ్' అని మేము చెప్పిన విషయాల గురించి వారంటున్నారు. (ఇంటరప్షన్) వారు అనలేదంటే, నేను కూర్చుంటాను.

Mr. Speaker;—There may be motions also.

శ్రీ వంకా సత్యనారాయణ —'ప్యూర్‌లీ మోటివేటెడ్' అన్నారు ఆయన నెగటివ్ ఆర్గ్యుమెంటు చెబుతూ యాస్పర్షన్ కాస్ట్ చేశారు.

Mr Speaker:—I don't think so. He has not said anything.

Sri M NarayanReddy —It is not relevant to the discussion here Basic changes are contemplated when we are going to have a revision of the Act After 15 years of experience, it is necessary that we may also observe the working in some of the States, particularly in Maharashtra and Gujarat I only plead with the Government not to impose ban in respect of the Committees Wherever it is absolutely necessary we can send a Sub Committee After such a revision if we don't have the benefit of work of the States where the present Act is said to be good it is no good We have borrowed certain things Therefore that blanket ban should not be imposed on these commitees One or two Sub Committees may be allowed to go

The Select Committee, on the other hand, must have full time
9-40 a.m. to go into all the reports, discussions and the resolutions passed by various Seminars so that we may present a good report because we will be confining ourselves-i e., both Houses confining themselves-to the report of the Select Committee Therefore, there is no point for hustling through the report of the Select, Committee under any argument. As the Leader of the House puts it, it can be submitted even before March Now there is no hurry to place the report on the Table of the House.

శ్రీ జె వెంగళరావు —అధ్యక్షా, దీనికి ఇంత డిస్కషన్ అక్కరలేదు. నారాయణ రెడ్డిగారు, పరశురామనాయుడు గారు ఎక్స్‌పీరియన్స్‌డ్ లాయర్సు వారు చెప్పినదానికి విలువ ఇవ్వవలసి ఉంటుంది. త్వరలోనే చేస్తామని మనవి చేస్తున్నాము. మిగతా విషయాలు వేరే విషయాలు వారు చెప్పినవి అవి వచ్చినప్పుడు మాట్లాడుకుందాము.

This is only for extension of time.

Sri A Sriramulu:—Sir, in view of the explanation given by my friend Mr. M Narayana Reddy and the earnestness shown by the Chief Minister, I withdraw my amendment Let the report be expedited

Sri P Ramachandra Reddy (Sangareddy) —On perusal of the Agenda to-day, every Com ittee Chairman wants extension of time It gives an impression that the Committees are not sitting regularly and discharging their duties speedily, This an impression that these Committees which are appointed by the House are going to submit their reports before the next session But some of the Committees which are very small, they are also requesting for extension of time Our experience shows, whenever they sit here, since it is more a table work they can discharge there duties instead of going to different places. I have come across some cases, even House Committees also have visited the entire country. I do not see the necessity of such a Committee seing all the States. My point is, let us not give an impression to the Public that we are visiting picnic sports and not discharging our duties. It is a very serious thing. It is not one party affair Let us give an impression to the public that we are very serious about any Committee and any Report. Even as a Legislator, an impression has come to me many a time that we are going to some places unnecessarily.

Mr. Speaker:—Here is a matter where the Speaker has permitted to go outside the State. The House has given power to Speaker whose decision is final The Speaker has given permission by exercising his right conferred upon him by the House. It would not be proper, on behalf of any Member to say anything of the past. If you have got anything to suggest, it can be by way of a an amendment.

Sri P. Ramachandra Reddy:—I am not questioning the permission of the chair. These are the sentiments which we are having.

Mr. Speaker:—Those sentiments have been taken note of. I have, in this particular case, refused permission. Therefore, it is being exercised properly,

Sri P Ramachandra Reddy:—If the Members, who are in the Committee,are not interested, let them resign and those who are interested may participate and complete the report The entire agenda shows that no Chairman is ready with his report. It should not be encouraged

Mr. Speaker —One point I would like to bring to the notice of the Members in connection with this motion. I believe, when the Select Committee was appointed, a statement was made by the Hon. ble Member that elections will have to be conducted before a particular

day and therefore the general impression was that the Select Committee has not much to do in view of the earlier reports of Vengal Rao Committee and Narasimha Rao Committee Five Regional Conferences were held in the State in order to assess public opinion from various people participating in these institutions. I think, an impression was given like that and on that basis, they have asked for permission In view of what I have said in the House in order to see that the elections are held at an early date, I thought it was not necessary to give permission. So I did not go into the question

The other point is· Rule 265 says "Provided that where the Assembly has not fixed any time for the presentation of the report, the report shall be presented before the expiry of three months from the date on which the Assembly adopted the motion for the reference of the Bill to the Select Committee." Hon'ble Minister who moved the motion, did not ask for any extention of time That means, he was prepared to see that the Select Committee submits its report in time i e, within three months. Therefore, in view of that, we may now consider whether it is desirable to extend time, in view of the facts explained by them, so that they can submit a better report.

Mr Speaker.—The question is:

"Under Rule 265 of the Rules of Procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the time fixed for the presentation of the report of the Joint Select Committee on the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1975, be extended till 1st March, 1976."

The motion was adopted.

## JOINT SELECT COMMITTEE ON THE A P PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS (AMENDMENT) BILL, 1975

Sri L Lakshman Das·—Sir I beg to move:—

"That under Rule 265 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the time fixed for the presentation of the report of the Joint Select Committee on the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1975, be extended till 1st March, 1976."

Mr. Speaker —Motion moved.

The question is:

That under Rule 265 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the time fixed

for the presentation of the report of the Joint Select Committee on the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1975, be extended till 1st March, 1976"

The motion was adopted

## PRIVILEGES COMMITTEE RELATING TO THE PRIVILEGE MOTION AGAINST THE GENERAL MANAGER, T T DEVASTHANAM (TRANSPORT) TIRUPATHI.

Sri Syed Rehmat Ali —Sir, I beg to move·

"Under Rule 243 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the time fixed for the presentation of the report of the Privileges Committee relating to the Privilege motion against the General Manager, Tirumala Tirupathi Devasthanam (Transport), Tirupathi be extended till the next meeting"

Mr Speaker —Motion moved

The question is:

"Under Rule 243 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the time fixed for the presentation of the report of the Privileges Committee relating to the Privilage Motion against the General Manager, Tirumala Tirupathi Devasthanam (Transport), Tirupathi be extended till the next meeting"

The motion was adopted.

## PRIVILEGE COMMITTEE RELATING TO A PUBLICATION IN THE "INTERMEDIATE POURA SASTRAM" ON THE ADVANTAGES OF POLITICAL PARTIES.

Sri Syed Rahmat Ali:—Sir I beg to move :

"Under Rule 243 of the Rules of Proc.dure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the time fixed for the presentation of the report of the Privilages Committee relating to a publication in the "Intermediate Poura Sastram" on the advantages of political parties be extended till the next meeting"

Mr. Speaker:— Motion moved.

The question is:

"Under Rule 243 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the time fixed

for the presentation of the report of the Privileges Committee relating to a publication in the "Intermediate Poura Sastram" on the advantages of political parties be extended till the next meeting"

The motion was adopted

## COMMITTEE OF THE HOUSE ON THE AFFAIRS OF THE GIRIJAN CO-OPERATIVE CORPORATION.

Sri M Narayana Reddy:—Sir, I beg to move

"Under Rule 243 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the time fixed for the presentation of the report of the Committee or the House on the question of deficits and misappropiations etc in the Girijan Co-operative Corporation, be extended for a period of three months."

Mr Speaker:—Motion moved.

The question is

"Under Rule 243 or the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the time fixed for the presentation of the report of the Committee of the House on the question of deficits and misappropriation etc, in the Girijan Co-operative Corporation, be extended for a period of three months."

The motion was adopted.

## GOVERNMENT BILLS

## THE ANDHRA PRADESH APPROPRIATION (NO. 3) BILL, 1975.

Sri P Ranga Reddy:—Sir, I beg to move that the Andhra Pradesh Appropriation (No 3) Bill, 1975 be taken into consideration.

Mr Speaker:—Motion moved.

Sri P. Ranga Reddy:—We have discussed this matter at length yesterday and I appeal the Hon'ble Members to pass this Bill without much discussion

శ్రీ వంకా సత్యనారాయణ:—అధ్యక్షా, మంత్రిగారు కోరినడబ్బల్లా ఇవ్వడానికి యీ హౌస్‌కు అభ్యంతరం లేదు. అలాగే, హౌస్‌లో కూడా డబ్బు పెంచారు, ఆ పెంచినది సరిపోదని, రూపాయి విలువ పడిపోయిన దృష్ట్యా, ఏ వర్క్సు చేసినప్పటికి, గతంలో వంద రు.లతో అయ్యేదానిని ఇప్పుడు మూడు వందలు, నాలుగు వందలు కావలసి వస్తున్నది, మెటీరియల్ కాస్ట్ పెరిగిపోయినది. అందువలన, మీరు అదనంగా ఖర్చు పెట్టేదికూడా సరిపోదు మన నీడ్స్‌కు. అందుచేత, మన ఇంటర్నల్ రిసోర్స్ సెస్, అలాగే సెంటర్ నుంచి రావలసిన గ్రాంట్సు యివన్ని

కూడా పెంచడానికి కూడా మనం ప్రయత్నం చేయ్యాలని నేను అనుకుంటున్నాను. మన సభలోనే ముఖ్యమంత్రిగారి దృష్టికి ఆర్థిక మంత్రిగారి దృష్టికి వచ్చింది. ఎందుచేతనో ఈ విషయంలో మంత్రివర్గం వెనుకబడుతున్నది. మన రాష్ట్రంలో చక్కెర మిల్లులు చాలా ఉన్నాయి వాటిని జాతీయం చేయాలని శాసన సభ కేంద్ర ప్రభుత్వానికి రికమెండ్ చేసింది. ముఖ్యమంత్రిగారు లేచిపోతున్నట్లున్నారు. వారు కూర్చోవాలి. వారు పరిశ్రమల మంత్రిగా ఉండగా పాస్ చేసిన తీర్మానాన్ని ముఖ్యమంత్రిగా వెనుకకు పెడుతున్నారు. వాటికి పెట్టుబడులు వచ్చేసాయి. కొద్దిగా ఖర్చులు పెట్టి ఉంచారు. రోజుకు ఐదు వేల టన్నులు క్రష్ చేసే మిల్లులుకూడా ఉన్నాయి. మిల్లు యజమానులను పిలిపించి టన్నుకు రు 120 లు చొప్పున చెరుకు రైతులకు ఇవ్వాలంటే ప్రభుత్వం చెప్పినప్పటికి వారు మీ మాట మాకు లెక్కలేదు, మేము ఇవ్వము అన్నారు. చొక్కారావుగారు సభలో ఇప్పుడు ఉన్నారో లేదో కాని వారి మాటను వయలేట్ చేశారు. మిల్లు యజమానులకు కాంపెన్సేషను ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోతే ఆ యా మిల్లు ఏరియాలలో ఉన్న చెరుకు పండించే రైతులు షేర్లు కొనడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ మిల్లులను జాతీయంచేస్తే సంవత్సరానికి 20 కోట్ల రూపాయల వరకు అదనంగా వనరులు చేకూరుతాయి ఈ పాలసీని కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీకూడా ఆమోదించింది. శాసనసభ, తమ పార్టీకూడా, ఆమోదించిన ఈ విధానాన్ని అనుసరించడంవల్ల వనరులు వస్తాయని మేము చెబుతున్నప్పటికి ఎందువల్లనో వెనుకాడుతున్నారు డబ్బు లేదనడానికి లేదని చెబుతున్నాను ప్రభుత్వం ప్రకటనచేస్తే చాలును. ప్రతి రైతు కనీసం మూడవ వంతు ఎడ్వాన్సుగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడని చెబుతున్నాను. మిల్లు యజమానులు పెడుతున్న తిప్పలు, బాధలు పడలేక ఈ మిల్లులను ప్రభుత్వం కొంటే సహాయం చేస్తామని షేర్లు తీసుకుంటామని వారు ముందుకు వస్తున్నారు. ఇది నా అభిప్రాయం, మా పార్టీ అభిప్రాయం మాత్రమే కాదు. కాంగ్రెసు పార్టీలోకూడా అధిక సంఖ్యాకుల అభిప్రాయమని చెబుతున్నాను ఇది ఎందుకు చేయరని అడుగుతున్నాను. ఇక ఖండసారి ఫాక్టరీలున్నాయి. వారి మీద కేంద్ర ప్రభుత్వం వారు ఎక్సైజు డ్యూటీ ఎక్కువగా వేసారు. అంటే కేంద్ర ప్రభుత్వంలో షుగర్ లాబీ బలం, పట్టు, గ్రిప్ ఎంతగా ఉన్నాయో అర్థం అవుతుంది. చిన్న పరిశ్రమలను అభివృద్ధి చేయాలని వాటిని ప్రోత్సహించాలని ఒక ప్రక్క చెబుతూ మరొక ప్రక్క అవి పెరగకుండా మొట్టికాయలు నెత్తిమీద కొట్టే కేంద్ర ప్రభుత్వ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రొటెస్టు చెప్పాలి. ఆ పరిశ్రమలను మనం బ్రతికించాలి వారు ఇస్తున్న రు 10 ల పర్చేజ్ టాక్సు ఉంది, అక్కడ రోడ్డు నిర్మాణం కోసం మనం ఏమీ ఖర్చు చేయడం లేదు పెద్ద చక్కెర మిల్లుల నుంచి వసూలు చేస్తున్నామంటే ఆ ఏరియాలోని రోడ్లుగురించి మాస్టర్ ప్లానులో పెడుతున్నాం. చిన్న ఫాక్టరీలనుంచి వసూలుచేసే పర్చేజు టాక్సులో సగమైనా ఇస్తేకాని న్యాయం కాదు. దీనివల్ల ఉత్పత్తి పెరుగుతుంది, రైతుకు లాభసాటిగా ఉంటుంది. ఈ విషయమై మంత్రిగారు ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్ లోని ఖండసారి ఫాక్టరీలను ఒక యూనిటుగా మూడు నాలుగు కలిపి

9 50 a. m.

చేసి వాటిలో ఉత్పత్తి అయ్యే మొలాసిస్‌ను ఉపయోగించి రెక్టిఫైడ్ స్పిరిట్‌గా తయారు చేస్తే ఎంతో ఆదాయం వస్తుంది. ఇప్పుడు ఆ మొలాసిస్ అంతా బ్లాక్ మార్కెటులోనికి పోయి ఇల్లిసిట్ లిక్కర్‌గా తయారై ఒక అండర్ వరల్డు తయారు కావడానికి బ్లాక్ మనీ ఏర్పడడానికి అవకాశం కలుగుతోంది. మొలాసిస్‌పై కంట్రోలు పెడితే వారు నాశనమైపోతారు. రెక్టిఫైడ్ స్పిరిట్‌పై ప్రభుత్వానికి కంట్రోలు ఉంది. ఆ రకంగా ప్రోత్సాహం ఇస్తే వారు ముందుకు వస్తాం అంటున్నారు. వాటిని ఒక యూనిటుగా చేసి రెక్టిఫైడ్ స్పిరిట్ తయారుచేసే బట్టీలు వారికి ఇవ్వడంద్వారా వనరులు పెంచుకోవచ్చు. రాయలసీమ ప్రాంతంలో బ్రహ్మాండమైన మైన్స్ ఉన్నాయి. వాటిని ప్రయివేటు వ్యక్తులకు లీజ్‌కు ఇచ్చారు. భూసంస్కరణలు పెడుతున్నాం, పట్టణాల ఆస్థులపై పరిమితి పెడుతున్నాం, డబ్బు కాన్‌సెంట్రేషన్ ఉండకూడదు అంటున్నాం. ఆ విధంగా డైరెక్టివ్ ప్రిన్సిపల్స్‌లో పెట్టుకున్న తరువాత క్రొత్త జమీందారులు కోటీశ్వరులు మైన్స్ లీజ్‌కు తీసుకుని కోట్లు సంపాదించుకుంటున్నారు. పారిశ్రామికీకరణ జరగాలి అంటున్నప్పుడు ప్రభుత్వ ఆస్థులైన మైన్స్ లీజ్‌కు ఇవ్వడం ద్వారా బాటిల్ నెక్స్ తయారు అవుతున్నాయి. సంవత్సరం క్రితం రైతులందరూ కలిసి కాల్షియం కార్బైడ్ ప్లాంటు పెట్టడానికి 75 లక్షలు పూల్ చేసి జాయింటు సెక్టరులో పెట్టడానికి లెటర్ ఆఫ్ ఇంటెంట్ వేస్తే ఇంతవరకూ సఫలం కాలేదు. కర్నూలు జిల్లాలోని మైన్స్ లీజ్ తీసుకున్న వారందరూ ప్రభుత్వం ఎక్కడ తీసుకుంటుందో అనే భయంతో రాకెట్ స్పీడ్‌తో లీజులను రిన్యూ చేయించుకున్నారు. వారు ఇప్పటికే కోట్లు రూపాయిలు సంపాదించుకున్నారు. రాయలసీమ డెవలప్ కావాలంటే ఇది మార్గం కాదు. ప్రైవేటు లీజులను రద్దుచేసి మొత్తం మైన్స్‌ను ప్రభుత్వం మైనింగ్ కార్పరేషనుకు అప్పగించడం తక్షణం చేయవలసి ఉంది. దీనివల్ల కోట్ల రూపాయిలు ఆదాయం రావడమేకాక రంగారెడ్డిగారి హాండ్స్ స్ట్రెంగ్‌దెన్ అవుతాయి. అధికాహారోత్పత్తి విషయం ఢిల్లీలో ముఖ్యమంత్రిగారు కాని ఆర్థిక మంత్రిగారుకాని దర్జాగా తిరుగుతున్నారంటే మన రైతులు చేస్తున్న ఆహారోత్పత్తి ముఖ్య కారణమని చెబుతున్నాను. మనం ఒక జాతీయ బాధ్యతను నెరవేరుస్తున్నాం. ఈ సందర్భంలో నాగార్జునసాగరు ప్రాజెక్టుకు సంబంధించి కాని పోచంపాడు ప్రాజెక్టుకు సంబంధించికాని కేంద్ర ప్రభుత్వంనుంచి ఎక్కువగా నిధులు వస్తాయని ఆశలు పెట్టుకున్నాం. నాగార్జున సాగరు ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా తీసుకోవాలని ఎప్పటినుంచో డిమాండు ఉంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తున్నది. ప్రకటనలు మాత్రం వస్తున్నాయి. నాగార్జునసాగరులో నిలువ ఉన్న నీరుతో సేద్యం చేయడానికి కావలసిన కాలువలన్నీ స్పెసిఫిక్ పిరీడ్‌లో పూర్తిచేయడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇవ్వాలని మనం డిమాండు పెట్టవలసిన తరుణం ఇది. అంత డబ్బును ప్రభుత్వం తీసుకురాలేక పోయిందనే బాధను వ్యక్తీకరిస్తున్నాను. గోదావరి, కృష్ణా డెల్టాల క్రింద రైతులకు పుష్కలంగా నీరుసప్లయి చేసారు. అదనంగా ఆయకట్టును వారు ఊడ్చారు. మనం క్రెయిజ్ చేస్తాం. కాని వారిపై పది రెట్లు పెనాల్టీలు వేసారు. ప్రభుత్వం ఇస్తున్న డైరెక్షనుకు జమాబందీ

అధికారుల వైఖరికి ఎప్పుడూ పొసగడం లేదు. హరిజనుల ఇండ్లస్థలాలుగా బంజరు భూములు ఇస్తే వాటికి పన్ను వేయవద్దంటే, ఇక్కడ నుంచి మెమోలు ఇస్తూనే ఉంటారు, అక్కడ పది రెట్లు వేస్తూనే ఉన్నారు పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో చాలా స్ట్రిక్ట్‌గా పది రెట్లు వండించారు. కృష్ణా విషయం నాదృష్టికి ఇంకా రాలేదు. ఎమెర్జెన్సీని దృష్టిలో పెట్టుకుని రైతులు ఎంతో సహకారం ఇస్తుంటే ఈ విధంగా జరుగుతోంది. పది రెట్లు వేయడం రద్దు చేస్తున్నామని ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తే చాలును, రైతులు ఎంతో ముందుకు వచ్చి అధికంగా ఆహారం ఉత్పత్తి చేస్తారని చెబుతున్నాను రేడియోలో ధరలు తగ్గుతున్నాయని రోజూ వింటున్నాం. హోల్సేలు ధరలు కొంత పడిన మాట నిజమే వినియోగ దారు వద్దకు వచ్చేసరికి ధరలు అట్లాగే ఉన్నాయి. ఏవో కొన్ని అయిల్సు విషయంలో తప్ప, బియ్యం, ఇతర నిత్యా అవసర వస్తువుల ధరలు అట్లాగే ఉన్నాయి వినియోగదారుకు సంబంధించినంతవరకు వినియోగదారు కొనుక్కోవలసిన ధరలు తగ్గిన నాడే మనం తీసుకున్న చర్యలు ఉపయోగపడతాయి ఇందులో ఎక్కడ తేడా వస్తున్నదో చూడాలి. హోర్డర్లు, బ్లాకు మార్కెటు చేసే వారు కొంత కారణం. ఎమెర్జెన్సీ ఐనప్పటికి మనం తక్కువ మందినే అరెస్టు చేసాం అనుకుంటే చాలా ప్రమాదం అని చెబుతున్నాను. బ్లాక్ మనీ ప్రోగుచేసే వారిమీద దొంగ వ్యాపారం చేసే వారిమీద, లంచాలు తినే వారిపైన డి ఐ ఆర్. వినియోగించాలి. క్రింది ఆఫీసర్లు అక్రమంగా కొన్ని చోట్ల లంచాలు తీసుకోవాలని చూస్తున్నారు. దీనిని తీవ్రంగా పరిగణించకపోతే సమాజానికి ప్రమాదం వచ్చే అవకాశం ఉంది. దీనిని చెక్ చేయవలసి ఉంది. నెలకు రెండు వందల లోపల ఆదాయం వచ్చేవారికి చవక డిపోల ద్వారా బియ్యం సప్లయి చేయాలి. ఫాక్టరీ కార్మికులకు బియ్యం సప్లయి చేయాలి. ఎన్.జి.ఓ లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కోఆపరేటివ్స ద్వారా సప్లయి చేయాలి. డిస్ట్రిబ్యూషన్ అంతా జాతీయం చేయాలంటే స్టాఫ్ లేదు డబ్బు లేదు, మెషినరీ లేదు అనవచ్చును. దీనికి అక్కరలేదు. కాంగ్రెసు పార్టీ వారు అనేక మహా సభలలో తీర్మానం చేసారు. పబ్లిక్ డిస్ట్రిబూషన్ సిస్టం కావాలి అన్నారు. కొన్ని వర్గాల ప్రజలను బియ్యం చవకగా అందించే బాధ్యత తీసుకోవాలి మొత్తం వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం రేటు ప్రకారం బియ్యం ఇచ్చే ఏర్పాటు చేయాలి. 10-00 a.m. అలాగే ఆర్గనైజ్డ్ సెక్టారులో కార్మికులకు, వైట్ కాలర్డ్ పీపుల్‌కు కనీసం మనం ధాన్యం సప్లయి చేయగలిగితే మిగిలిన వారి గురించి ఫర్దర్ స్టెప్సు తీసుకోవ డానికి అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ ఉందో లేదో అప్పుడు చూసుకోవచ్చు. అప్రోచ్ మాత్రం ఈ రకమైన అప్రోచ్ ఇవ్వకుండా కేవలం ధరలు తగ్గిపోయాయని పత్రికా రిపోర్టులలోను ప్రభుత్వ రిపోర్టులలోను అంటే ప్రధానంగా మాసెస్ మాసెస్‌ను మనం బరామీటరుగా తీసుకోవాలి. నిత్యజీవితావసరవస్తువుల ధరలు ఏమి కూడ తగ్గలేదు. మన దగ్గర ఉన్న బఫరు స్టాక్సును విడుదల చేసి చౌకడిపోల ద్వారా విడుదల చేయవచ్చు. అప్పుడు మార్కెట్టు బ్యాలెన్స్ అవుతుంది. ఆ రకమైన దృక్పథం ప్రభుత్వం తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అలాగే వేల్సుటాక్సుకి సంబంధించిన ప్రాబ్లమ్స్ బిల్లు వచ్చినప్పుడు తెలియపరుస్తాను. రిపోర్ట్పన్ పెంతే

విషయం మీద లంచగొండి ఆఫీసర్సును సీరియస్‌గా డీల్ చేయడం మీదా పట్టించుకోకపోతే భవిష్యత్తులో తలపెట్టిన కార్యక్రమాలు నెరవేరవు వారు ప్రవేశ పెట్టిన అప్రొప్రియేషను బిల్లును బలపరస్తూ షుగరు ఫ్యాక్టరీల గురించి పాలసీ స్టేటుమెంటు యివ్వాలని ప్రజాసమస్యల మీద మేము యిచ్చిన సూచనలకు పాజిటివ్‌గా ఆచరణలో రెస్పాన్స్ యివ్వాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రంగదాస్ :— అధ్యక్షా, నిన్న మనం చర్చించి పాసు చేసిన దానిని ఈ రోజు అప్రొప్రియేషను బిల్లుగా ప్రవేశ పెట్టారు ఆర్థిక మంత్రిగారు. ఎక్కువగా చెప్పవలసినది ఏమీ లేకపోయినా ముఖ్యంగా మనం పాసుచేసి విడుదల చేస్తున్నటువంటి డబ్బు చాలా శాఖలలో సక్రమంగా సద్వినియోగం జరుగుతున్నదా లేదా అనే సంగతి ఎక్కువ శ్రద్ధతో పరిశీలించాలి. కనీసం ఈ ఎమర్జెన్సీ టైములోనైనా ప్రజల యొక్క ద్రవ్యాన్ని దుర్వినియోగం జరగకుండా చూడవలసిన బాధ్యత గుర్తించాలని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మన రాష్ట్రంలో అన్ని శాఖలలో విచ్చలవిడిగా ప్రబలిన లంచగొండి విధానాన్ని గురించి వీరు వారు అనే భేదం లేకుండా ఎలుగెత్తి చెబుతున్నప్పటికి దానిని నిరోధించే ప్రయత్నం యింతవరకు తీసుకోలేదు సరికదా ప్రతి అసెంబ్లీలో మంత్రులు గాని ముఖ్యమంత్రిగాని తప్పకుండా దీనిని అరికట్టి తీరుతాం, అరికట్టే ప్రయత్నం చేస్తామని అంటారు లేదా స్పెసిఫిక్‌గా ఏదైనా ఉన్నట్లయితే తెలపండి దానివిషయంలో విచారిస్తామంటారు. స్పెసిఫిక్ కేసెస్ ఆయా మంత్రుల దగ్గరకు పంపించినప్పుడు వాటిని పరిశీలించి చర్యతీసుకుంటారా అంటే అది కూడా లేదని దృఢంగా చెప్పడానికి ఆధారాలున్నాయి. ఈ పరిస్థితులలో శాసన సభలో చెప్పేమాటలకు గాని బయటచెప్పే మాటలకు గాని ప్రభుత్వ అధినేతలుగా మంత్రులు చెప్పినప్పుడు వాటిని ఎలా నమ్మాలని అనుకోవలసిన దుస్థితి ఏర్పడుతోంది. ఉదాహరణకు అనేక పర్యాయాలు ఈ సభలోనే తమద్వారా మంత్రుల దృష్టికి తేబడినది. నిన్న నేను మెన్షను చేశాను. ఇప్పుడు దురదృష్టవశాత్తు ఆ మంత్రిగారైతే యిక్కడలేరు అటవీశాఖకు సంబంధించినటువంటిది నాగర్ కర్నూలు డివిజనుకు సంబంధించినటువంటి ఒక కంప్లయింటు. ఆరు లక్షల రూపాయల ఫారెస్టు డిస్ట్రక్షను జరిగిందని ఫలానా డి. ఎఫ్. ఓ. బాధ్యుడు, విచారణ చేయించినట్లయితే నిరూపించగలను, నేను స్వయముగా ఉండి నిరూపిస్తాను అని 6 మాసాల క్రితం ప్రభుత్వ దృష్టికి తెస్తే ఈ రోజువరకు దానిని అధికారులు పట్టించుకోలేదు. 15 రోజులలోగా రిపోర్టు ఇవ్వాలని చెబితే ఈ రోజువరకు చర్య తీసుకోలేదు. పదేపదే మంత్రిగారికి వ్రాసినా దాని విషయంలో ఎలాంటి చర్య తీసుకోలేదు. కనపరచినప్పటికి ఉదాసీనత వహిస్తున్నారు అంటే కారణం ఏమిటో తమరే ఆలోచించాలి. ఒక శాసన సభ్యుడు రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరిస్తే ఎవరూ ఖాతరు చేయలేదు. ఇంతకంటె స్పెసిఫిక్‌గా ఎట్లా ఉంటుందో నాకు అర్థం కావడం లేదు. ఒక బొంత కాకరకాయలు కోసిన పేదవాళ్ళని పట్టుకొని మూడు వందల రూపాయలు వసూలు చేస్తే డి. ఎఫ్. ఓ చాలా ఖచ్చితంగా చేస్తున్నాడంటారు. బొంతకాకరకాయలు అడివిలో పండుకాయా

లేక కంపలలో పండుతాయా అనే విచక్షణ చేసే అవసరం కాని క్రమగాని పై అధికారులు తీసుకోవడం లేదు బీదవారు చింతచెట్లు కొట్టుకొని లారీలో తీసుకుపోతుంటె 1500 రూపాయలు ఫైను క్రింద కలెక్టు చేస్తే డి. ఎఫ్. ఓ. చక్కగా చేస్తున్నాడని సంతోషపడుతున్నారు. ఇది ఎంతవరకు న్యాయం ఎంతవరకు అన్యాయం అనే విచక్షణ లేకుండా చేసిన తప్పులను కప్పిపుచ్చుకొనడానికి చేస్తున్నారంటే వెనుకగిల్లి నైవేద్యం పెట్టడం తప్ప మరేమీ కాదు. ఈ ప్రకారం చేస్తుంటే ఉదాసీనత వహిస్తుంటే ఏ పరిస్థితికి దారితీస్తుందో ప్రజలు ఏమనుకుంటారో తమరే ఆలోచించవలసిందిగా కోరుకున్నాను. ఎలక్ట్రిసిటీ విషయంలో అదృష్ట వశాత్తు ఈ రోజు మంత్రిగారు సభలో ఉన్నారు దీనిలో ఎక్కువ డబ్బు ఆ మంత్రిగారి శాఖకే యివ్వబడినది. 18 కోట్ల రూపాయలు ఈ మంత్రిగారి క్రింద—లేక పైన ఉన్న—శాఖకు యివ్వబడినది. ఎక్కడ ఎలక్ట్రిపై చేయాలన్నా మెటీరియల్ లేదు, లేక మీరు యిచ్చిన డబ్బు ఖర్చయిపోయింది. మీరు యిచ్చిన గ్రామాలకు ఎలక్ట్రిసిటి ఇవ్వలేక పోయినాం కారణం ఏమిటంటే మెటీరియల్ యొక్క కాస్టు పెరిగినందువల్ల అని అంటారు ఇక్కడ మంత్రిగారి దృష్టికి తెచ్చినప్పుడల్లా నెక్స్టట్ మార్చి వరకు పూర్తిచేస్తామంటారు. వారు కనీసం శాసన సభకు బాధ్యత వహించినవారు కనుక మమ్ములను తృప్తిపరచడానికి చెబుతున్నారోఏమో గాని అధికారులు ససేమిరా వీలు కాదని అంటారు. మేము ఎక్కువకు ఎక్కువ డబ్బు ఎలక్ట్రిసిటీకి యిస్తాము కనీసం గ్రామాలకు ఎక్కువ గ్రామాలకు కరెంటు యిచ్చేదానికి ప్రయత్నం చేయవలసినది అంటే యిచ్చిన డబ్బు వృథా పోతుంది. మెటిరియల్ దొరకదు. ఆ పొరపాటు చేయవద్దు అంటారు చీఫ్ ఇంజనీర్ ఇంకొక మీటింగులోకి అధ్యక్షులు వారు వచ్చినప్పుడు అడిగితే అబ్బే అదేమీ లేదు ఎంత డబ్బు అయినా యివ్వండి బోర్డుకు కావలసిన 10-10 a. m మెటీరియల్ కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తామంటారు. ఈ రకంగా అధ్యక్షులవారి అభిప్రాయాలు చీఫ్ ఇంజనీరువారి అభిప్రాయాలు ఉన్నాయి అందువల్ల ప్రజలయొక్క సమస్యలు ప్రజలయొక్క అవసరాలను గుర్తించి అత్యవసరంగా కావలసిన అవసరాలను గుర్తించి ఎన్నికోట్లు శాసనసభముందు పెడుతున్నారో ఉదారంగా వాటికి శాంక్షను యిచ్చినప్పుడు అవి సద్వినియోగం పడేటట్లు చూడవలసినదిగా ప్రార్థిస్తున్నాను. ఎలక్ట్రిసిటీ బోర్డు గురించి ప్రజలలో అనేకమైన అపోహాలున్నాయి. ఆ అపోహాలు మంత్రిగారికి తెలుసునో తెలియదో దీనిలో పర్సంటేజీలు విపరీతంగా పెరిగిపోతున్నవి. మెటీరియల్ వందరూపాయలు ఖరీదుచేసేది 150 రూపాయలకు బిల్లు వస్తున్నది కోట్లానుకోట్ల రూపాయలు దిగమ్రింగడం జరుగుతున్నది. దీనివిషయంలో కాస్త జాగ్రత్త వహించవలసిన బాధ్యత మంత్రిగారికి ఉంది. గ్రామాలలో ఏదైనా సర్వీసు కనెక్షన్ను యివ్వవలసి వచ్చినప్పుడు రైతులు పడుతున్న బాధలు ఏ శాసన సభ్యులు ఎన్ని పర్యాయాలు చెప్పినా మంత్రిగారికి తెలియడం లేదు, ఒక బావికి సర్వీసు కనెక్షను యివ్వాలంటే 500 రూపాయలనుంచి వేయి రూపాయలవరకు లంచం యివ్వవలసి వస్తుంది. ఆ రకమైన దుస్థితి ఉండగా క్లీన్ అడ్మినిస్ట్రేషను అని శుభం చెప్పుకోవడమేకాని లంచాలుయిచ్చే రైతులు ఎట్లా అనుకుంటారు. ఎమర్జన్సీ

క్షేమములోనైనా రైతులకు మంచి పనులు చేస్తున్నారనే నమ్మకం కలిగించాలని కోరుతున్నాను. ఎమర్జెన్సీ రావడం మంచిదని ప్రజలు అనుకుంటున్నారని ముఖ్యమంత్రిగారు శలవిచ్చారు. ప్రజలకు ఎమర్జెన్సీ అంటే ఏమిటో తెలియదు. ఎందుకు ఎమర్జెన్సీ పెట్టారో తెలియదు. హైదరాబాదు పౌరులలో యింటలెక్చ్యువల్స్‌లో కొందరికే పరిస్థితి తెలియనప్పుడు రైతులకు ఏమి తెలుస్తుంది? ప్రజలకు ఏమి తెలుస్తుంది. ప్రచారంకోసం ఏమైనా చెప్పుకోవచ్చునుగాని ప్రజలకు ఎమర్జెన్సీ తెలియదు, ఏమీ తెలియదు. ఇక్కడ ఎవరినైనా అరెస్టు చేశారంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నందుకు పట్టుకున్నారని ప్రజలు అనుకుంటారుగాని ఎమర్జెన్సీ మూలంగా పట్టుకున్నారని అనుకోరు ఏమైనప్పటికి ఎమర్జెన్సీవల్ల మన రాష్ట్రానికి మేలు కలగడానికి ప్రయత్నం చేసి లంచగొండి విధానాన్ని రూపుమాపగలిగితే నిజంగా ఈప్రభుత్వం మంచి కార్యం చేసినదని నమ్మడానికి వీలుంటుంది అంతేగాని ఏదో జరుగుతూంటే అంటూంటారు వింటూ వుంటాము అనే పద్ధతిలో పోతే ఎమర్జెన్సీవల్ల ఏమీ ఉపయోగం జరుగదు. అందువల్ల యిటువంటి విషయాలలో ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవలసిందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా రివెన్యూ శాఖామాత్యులపైన ఫైనాన్సు శాఖామాత్యులపైన గురుతరమైన బాధ్యత ఉంది వసూలు చేసే వారు రివిన్యూ శాఖామాత్యులు. ఉదారంగా జమ చేసుకుని ఖర్చు చేసుకుంటారు, మన రంగారెడ్డిగారు, ఈ పరిస్థితులలో అనేక పర్యాయాలు యింతకు ముందు మనవి చేసినట్లు హైదరాబాదు సికిందరాబాదులలో ఉండే చెక్ పోస్టులమీద నిగరానా ఉంచండి దాని ద్వారా ప్రభుత్వానికి ఎక్కువ లాభం చేకూరుతుంది. లంచగొండి విధానాన్ని అణచడానికి వీలౌతుంది. వాటి విషయంలో ఈ రోజు వరకు ఎన్‌ఫోర్సుమెంట్ శ్రద్ధ అయినా తీసుకోలేదు. వాటి మీద శ్రద్ధ తీసుకుంటే సేల్సుటాక్సు విషయంలో మనం డబ్బు ఎక్కువ సాధించడానికి వీలవుతుంది జీరోబిల్సు ద్వారా లంచాలు తింటున్నారు. ఇక్కడే హైదరాబాదులో అమ్ముకునిపోతున్నారు. దానిని అరికట్టవలసిన బాధ్యత మీ మీద ఉంది. మేము విజిలెన్సు పోస్టులు పెట్టవచ్చు. కాని వారు కూడా కడుపు ఉన్నవారే. దినదినానికి పెరిగిపోతున్న ధరలలో మీరు ఇచ్చే జీతాలతో వారి భోగాలకు అవసరాలకు సరిపోతాయా? విజిలెన్సు సెల్‌లోకి కూడా దీనిలోంచి పోయేవారే నేను ఎవరనీ బ్లేం చేయడం లేదు కాని మంత్రిగారు ఈ విషయాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి కరప్షన్ రూపు మాపడానికి గట్టి ప్రయత్నం చేయవలసినదిగా మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:—అధ్యక్షా, ఈ మధ్య ప్రభుత్వం వారు రివిన్యూ డిపార్టుమెంటును రీ-ఆర్గనైజు చేయాలని ప్రయత్నం చేసినదని చెబుతున్నారు. నిజానికి చెప్పవలసి వస్తే రివిన్యూ డిపార్టుమెంటు అంతా కూడా రాష్ట్రంలో ఉండే అన్ని డిపార్టుమెంట్సుకంటే సుప్రీంగా ఫీల్ కావడం తక్కిన డిపార్టుమెంట్సును యిన్‌ఫీరియర్‌గా ట్రీట్ చేయడం జరుగుతున్నది మిగతా డిపార్టుమెంట్సును కించపరిచే పరిస్థితిలో తక్కిన వాటికి యిన్‌ఫీరియారిటీకాంప్లెక్సు రావడం స్టేటు అడ్మినిస్ట్రేటివ్ సెటప్‌కి మంచిది కాదు. దానిని రెక్టిఫై చేసి

రీ-ఆర్గనైజు చేయడం చాలా అవసరం అదీ కాకుండా ఇప్పుడు ఉండే అడ్మినిస్ట్రేటివ్ డిలేస్‌కు కారణం రెడిటేపిజానికి కారణం ఏమిటో డీప్‌గా పోయి కన్సిడరు చేయవలసిన నెసిసిటీ ఉంది. ఇందాక తమరు చెప్పారు మీరు యిచ్చిన ఆర్డరు ఆఫీసర్సు ఖాతరుచేయడం లేదని రంగారెడ్డిగారు అధ్యక్షపీఠాన్ని అలంకరించి నప్పుడు వారి ఆర్డర్సును కూడా ఆఫీసర్సు చేయలేదని శెలవిచ్చారు ఖాతరు చేయని ఆఫీసర్సును డెటెరెంటుగా పనిష్‌మెంటు ఎందుకు చేయలేదో ఎందుకు లూక్ వార్మ్ యాటిట్యూడ్ తీసుకుంటున్నారో అర్థం కావడం లేదు అడినిస్ట్రేషనును టోనప్ చేయాలంటే కొన్ని గైడ్‌లైన్సు యిచ్చి ఏ ఆఫీసరు దగ్గర ఒక్కొక్క ఫైలు ఎన్ని రోజులకు మించి ఉండకూడదో స్పెసిఫిక్‌గా చెప్పి పీరియాడికల్‌గా రిపోర్ట్సు తెప్పించుకోవాలి. ఆర్డర్సును లెక్కచేయని ఆఫీసర్సు మీద డెటెరెంటు పనిష్‌మెంటు అమలు జరిపాలి. అడ్మినిస్ట్రేషనుకు గైడ్‌లైన్సు ఫిక్సప్ చేయడం మంచిది ఇతర స్టేట్సులో ఎట్లా ఉందో తెలుసుకుని మంచి విషయాలన్నిటిని తీసుకుని కోడిఫికరించి కోడ్ ఆఫ్ కాండక్ట్ తయారు చేసుకోవలసిన నెసెసిటి ఉంది మన ఆఫీసర్సు గవర్నమెంటు ఆర్డర్సును ఫ్లౌట్ చేస్తే ఉపేక్షించి చూస్తూ ఊరుకోవడానికి వీలు లేదు. హిందూ పేపరులో చూశాము, బెంగుళూరులో రేసుకోర్సులో ఎక్కువ మంది ఐ.ఎ.ఎస్ సీనియర్ ఆఫీసర్సు డ్యూటీఅవర్సు వదిలిబెట్టి వచ్చినవారు కనిపించారని వార్త చూశాము, మన రాష్ట్రంలో హార్సు రేసెస్ ఈ నెలలోనో వచ్చేనెలలోనో ప్రారంభిస్తారు అక్కడ పరిశీలిస్తే ఎంతమంది స్టాఫ్ అక్కడికి వస్తారో అర్థం ఔతుంది. దానిని చెక్ చేయాలని మనవిచేస్తున్నాను. ఇటువంటివే కులాలు చెక్ చేయకపోతే ఎన్ని ఆదేశములు యిచ్చినప్పటికి ఉపయోగం ఉండదు. కాబట్టి ఈ విషయంలో స్ట్రింజెంట్ యాక్షను తీసుకోవాలి. మనం యిక్కడ రైతుల కష్టాలను గురించి చెప్పినప్పుడు మంత్రులు సానుభూతితో వింటున్నారు కాని జిల్లాలకు పోయేసరికి రైతుల కష్టాలు ఎప్పటిలాగానే ఉన్నాయి ఎంతో కష్టపడి పండించిన రైతునుంచి లెవీ ఒక పర్యాయం వసూలు చేసినప్పటికి మళ్లీ మిల్లర్సు లెవీ అంటూ అధికార్లు రైతులను యిబ్బంది పెడుతున్నారు దానివల్ల ప్రతి రైతుకు 200 రూపాయలు నష్టం వస్తుంది ఈ సందర్భంలో మిల్లరు లెవీ అంటూ రివిన్యూ అధికార్లు చేసే దౌర్జన్యానికి, దుర్మార్గానికి మితి లేదని నేను ఘంటాపథంగా చెప్పగలను. నేనునంబర్ ఆఫ్ పీపుల్‌తో మాట్లాడినప్పుడు ప్రతి ఒక్కరు 90 % రివిన్యూ ఆఫీసర్సు హైరాన్ చేస్తున్నారని అంటున్నారు.

ఇక్కడకు వచ్చి మేము మంత్రులకు చెప్పుకుంటే మేము ఆర్డర్ ఇచ్చాము 10-20 a.m.
అని అంటారు కాని ఇంప్లిమెంటేషన్‌లో అక్కడ లేనిపోనీ బాధలు పెడుతున్నారు. ఈ విషయంలో అవసరమైతే స్టేటులో వుండే ఆర్ డి వో. లందరినీ సమావేశ పరచి వారికి సీరియస్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి చేయకపోతే ప్రభుత్వంపై ప్రజలలో గౌరవం సన్నగిల్లుతుంది. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు 1973 లో లెవీకి సంబంధించి పెట్టిన కేసులు విత్‌డ్రా చేస్తామని ఎసంబ్లిలో చెప్పారు రైతులపై అరెస్టు వారెంట్లు వున్నాయి. రైతులు దుర్మార్గులు, స్మగ్లర్సుగా కన్సిడర్ చేయడం జరుగుతున్నది రైతులను పూజించవలసిన మనం రైతులను అవహేళన

చేస్తున్నామంటే-అది మన ఉద్దేశం కాకపోయినా క్రింది సబార్డినేట్స్ ఆవిధంగా చేస్తున్నారు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రెవిన్యూ స్టాఫ్‌ను హెచ్చరించి రైతులను బాధపెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పాలని కోరుతున్నాను

ఇక, అబ్కారీకి సంబంధించి రాష్ట్రంలోని పెద్ద పెద్ద పెట్టుబడిదారులు, లక్షాధికారులు సారాయి దుకాణాలతో పాటు కల్లుదుకాణాలుకూడా వారే వాడుకుంటున్నారు ఎక్సైజ్ ఆఫీసర్స్ వారితో కొల్యూడ్ అయి పేదలకు కాకుండా ఆ దుకాణాలను వారికే అప్పగిస్తున్నారు ప్రక్కన కల్లు దుకాణాలు వుంటే సారాయి అమ్మకం సాగదు అనే ఉద్దేశంతో కల్లు దుకాణాలు కూడా వారే పాడి టేపర్స్‌కు ఉపాధి లేకుండా చేస్తున్నారు ఇలాంటివి లేకుండా చర్యలు తీసుకోవాలని, ఈ బెల్ట్ సిస్టమ్‌ను రద్దు చేయాలని కోరుతున్నాను. బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌వారు బెనిఫిటు పొందాలంటే ఇలా గ్రూప్ షాప్స్ పెట్టడానికి వీలులేకుండా చేయాలని కోరుతున్నాను.

ఆర్ అండ్ బి రోడ్స్ విషయంలో తూర్పు గోదావరి జిల్లాలో సెంట్రల్ డెల్టాలో వున్న ప్రాంతం ప్రొడ్యూసర్స్ ప్రాంతం అక్కడ నుండి ధాన్యం మెయిన్ రోడ్డుకు రావాలంటే వున్నవన్నీ చిన్న రోడ్స్, లూజ్ సాయిల్‌వి కావడం వల్ల తొందరగా పాడైపోతున్నాయి వాటికి ప్రభుత్వం ఎయిడ్ ఇవ్వడం లేదు ఎక్కువగా ధాన్యం పండించే రైతాంగం అక్కడవున్నప్పుడు ఆ రోడ్లు బాగు చేస్తే తప్ప వారికి ప్రయోజనం వుండదు. ట్రాన్స్‌పోర్టు ఖర్చులన్నీ రైతులపై అధికంగా పడుతున్నాయి ఆ ఏరియాలలో వున్న రోడ్లను ఆర్ అండ్ బి కి ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంటు ఎంట్రప్రెనర్స్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పెట్టుకోవడం జరుగుతున్నది కాని ఎలక్ట్రిసిటీ బోర్డు ఎన్నో రిస్ట్రిక్షన్స్ పెట్టడంవల్ల రోజుకు 5 గంటలుకూడా పని చేయలేని పరిస్థితిలో వుండటం, తమ ప్రొడక్షన్స్ టార్గెట్ రీచ్ కాలేకపోవడం జరుగుతున్నది పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ మాదిరి కాకుండా సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీము క్రింద స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నడుపుతున్నవారిని ప్రత్యేక దృష్టితో చూసి వారికి ఎలక్ట్రిసిటీ సప్లయి చేయాలని కోరుతున్నాను కాయిల్ బేస్డు ఇండస్ట్రీసును స్టడీ చేయడానికి మన ప్రభుత్వం కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు ఒక ఎంట్రప్రెనర్స్ యూనిటును పంపడం జరిగింది. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను కోకోనట్ అభివృద్ధి చేయడానికి మన రాష్ట్రంలో ఎక్కువ అవకాశాలు వున్నాయి దీనికి సంబంధించి ఇండస్ట్రీసు డిపార్టుమెంటు ఒక రిపోర్టు సబ్‌మిట్ చేస్తున్నది అక్కడ తయారయ్యే ఫైబర్ కొంటే వారికి నష్టం వుండదు కనుక కేరళ మాదిరి ఇక్కడ కూడ నెలకొల్పే అవకాశం వుంది కనుక దాని గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

ఫారెస్టులలో పోడు కల్టివేషనును చాలామంది చేస్తూవుండడంవల్ల ఎట్మాస్ఫియర్ కండిషన్సులో తేడా వచ్చి రెయిన్సు లేకపోవడంవల్ల కల్టివేషను దెబ్బతింటున్నది గనుక పోడు కల్టివేషన్ను రిస్ట్రిక్టు చేయవలసి వుంది

ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో స్పోర్ట్స్ అండ్ గేమ్సు విషయంలో చాలా వెనుకబడివున్నాము ఇతర రాష్ట్రాల్లో సంవత్సరానికి 20, 30 లక్షలు ఖర్చు చేస్తుంటే మనం 7, 8 లక్షలకంటే ఎక్కువ ఖర్చు చేయడంలేదు. రష్యాలాంటి దేశంలో చిన్నతనం నుండే గేమ్సు అండ్ స్పోర్ట్సును ఎంకరేజ్ చేస్తున్నారు వాటివల్ల పిల్లలు మెంటల్గా ఫిజికల్గా డెవలప్ కావటానికి ఎక్కువ అవకాశం వుంది కనుక ఇక్కడ కూడా ఎక్కువ డబ్బు కేటాయించి రాబోయే జనరేషన్ను మెంటల్గా, ఫిజికల్గా డెవలప్ చేయటానికి కనీసం ఇక్కడకూడా 20 లక్షలు యిచ్చి స్పోర్ట్సు అండ్ గేమ్సును స్ట్రీమ్లైన్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి (గూడూరు).—అధ్యక్షా విశాఖపట్టణం ఉక్కు కర్మాగారం స్థాపన విషయం పదే పదే ఇక్కడ చర్చించుకుంటున్నప్పటికి ఇప్పటి వరకూ అది ఒక రూపానికి రాలేదు స్థల సేకరణ పూర్తి కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి ఎప్పుడు స్థల సేకరణ పూర్తి అవుతుందో అప్పుడు కేంద్ర ప్రభుత్వ తరపున పని మొదలు పెట్టటానికి అవకాశం వుంటుంది అది నత్త నడక నడవటానికి కారణం ఏమిటో అర్థం చేసుకోవాలి అది రాదేమోనన్న అపోహ ప్రజలలో వుంది. భావి తరాల వారు మనలను నిందించకుండా రాష్ట్ర శాసనసభ సభ్యులు కాని, పార్లమెంటు సభ్యులు కాని వారివారి బాధ్యతను నెరవేర్చి త్వరలో ఇది కార్యరూపం దాల్చేటట్లు చూడాలని మనవిచేస్తాన్నాను. ఇక నడికూడు బీబీనగరు రైలు మార్గం విషయం, స్వాతంత్ర్యం వచ్చిన 25 సంవత్సరాల తరువాత ఆంధ్ర ప్రదేశ్లో తొలిసారిగా దీనికి పునాది వేసుకున్నాము. ఇప్పటికే చాలా కాలం అయిపోయింది, స్వాతంత్ర్యం వచ్చి 28 వ సంవత్సరం నడుస్తున్నది. అది ఎంతవరకు నిర్మాణం జరిగింది అనేది ఇంతవరకు వూహించలేక పోతున్నాము. ప్రధాన మంత్రిగారి చేత పునాది వేసుకున్నాము. దీని విషయములో కూడ పార్లమెంటు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇతర రాష్ట్రాలు కొద్దో గొప్పో రైలు మార్గాలకు నోచుకున్నా ఆంధ్ర ప్రదేశ్ నోచుకోలేదు. దానికి టైము బౌండు ప్రోగ్రాం నిర్ణయించే విధంగా కేంద్రప్రభుత్వమును ఒప్పించి మెప్పించి సాధించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఇక విజయవాడ థర్మల్ పవరు స్టేషను విషయం, పని చాలా మందకొడిగా జరుగుతున్నది. రాజారాం గారు యిక్కడే వున్నారు. పవరు డిఫిసిట్ వుందని అందరికి తెలిసిన విషయమే. హైడల్ రిజర్వాయరులో నీరు లేనందువల్ల హైడల్ ప్రాజక్టులు సంవత్సరానికి మూడు నెలలే పని చేస్తున్నాయి. థర్మల్ పవరు స్టేషన్సు మీద ఆధారపడవలసిన అవసరం వుంది. వాటిని త్వరగా పూర్తి చేసుకోగలిగితే మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు స్వయంపోషకత్వం

చేస్తున్నామంటే-అది మన ఉద్దేశం కాకపోయినా క్రింది సబార్డినేట్స్ అవిధంగా చేస్తున్నారు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రెవిన్యూ స్టాఫ్‌ను హెచ్చరించి రైతులను బాధపెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పాలని కోరుతున్నాను

ఇక, అబ్కారీకి సంబంధించి రాష్ట్రంలోని పెద్ద పెద్ద పెట్టుబడిదారులు, లక్షాధికారులు సారాయి దుకాణాలతో పాటు కల్లుదుకాణాలుకూడా వారే పాడుకుంటున్నారు ఎక్సైజ్ ఆఫీసర్స్ వారితో కొల్యూడ్ అయి పేదలకు కాకుండా ఆ దుకాణాలను వారికే అప్పగిస్తున్నారు ప్రక్కన కల్లు దుకాణాలు వుంటే సారాయి అమ్మకం సాగదు అనే ఉద్దేశంతో కల్లు దుకాణాలు కూడా వారే పాడి టేపర్స్‌కు ఉపాధి లేకుండా చేస్తున్నారు ఇలాంటివి లేకుండా చర్యలు తీసుకోవాలని, ఈ బెల్ట్ సిస్టమ్‌ను రద్దు చేయాలని కోరుతున్నాను బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌వారు బెనిఫిటు పొందాలంటే ఇలా గ్రూప్ షాప్స్ పెట్టడానికి వీలులేకుండా చేయాలని కోరుతున్నాను.

ఆర్ అండ్ బి రోడ్స్ విషయంలో తూర్పు గోదావరి జిల్లాలో సెంట్రల్ డెల్టాలో వున్న ప్రాంతం ప్రొడ్యూసర్స్ ప్రాంతం అక్కడ నుండి ధాన్యం మెయిన్ రోడ్డుకు రావాలంటే వున్నవన్నీ చిన్న రోడ్స్, లూజ్ సాయిల్‌వి కావడం వల్ల తొందరగా పాడైపోతున్నాయి. వాటికి ప్రభుత్వం ఎయిడ్ ఇవ్వడం లేదు ఎక్కువగా ధాన్యం పండించే రైతాంగం అక్కడవున్నప్పుడు ఆ రోడ్లు బాగు చేస్తే తప్ప వారికి ప్రయోజనం వుండదు ట్రాన్స్‌పోర్టు ఖర్చులన్నీ రైతులపై అధికంగా పడుతున్నాయి ఆ ఏరియాలలో వున్న రోడ్లను అర్ అండ్ బి కి ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంటు ఎంట్రప్రెనర్స్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పెట్టుకోవడం జరుగుతున్నది. కాని ఎలక్ట్రిసిటీ బోర్డు ఎన్నో రిస్ట్రిక్షన్స్ పెట్టడంవల్ల రోజుకు 5 గంటలుకూడా పని చేయలేని పరిస్థితిలో వుండటం, తమ ప్రొడక్షన్స్ టార్గెట్ రీచ్ కాలేకపోవడం జరుగుతున్నది పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ మాదిరి కాకుండా సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీము క్రింద స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నడుపుతున్నవారిని ప్రత్యేక దృష్టితో చూసి వారికి ఎలక్ట్రిసిటీ సప్లయి చేయాలని కోరుతున్నాను కాయిల్ బేస్డు ఇండస్ట్రీసును స్టడీ చేయడానికి మన ప్రభుత్వం కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు ఒక ఎంట్రప్రెనర్స్ యూనిటును పంపడం జరిగింది. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను కోకోనట్ అభివృద్ధి చేయడానికి మన రాష్ట్రంలో ఎక్కువ అవకాశాలు వున్నాయి దీనికి సంబంధించి ఇండస్ట్రీసు డిపార్టుమెంటు ఒక రిపోర్టు సబ్‌మిట్ చేస్తున్నది అక్కడ తయారయ్యే ఫైబర్ కొంటే వారికి నష్టం వుండదు కనుక కేరళ మాదిరి ఇక్కడ కూడ నెలకొల్పే అవకాశం వుంది కనుక దాని గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

ఫారెస్టులలో పోడు కల్టివేషనును చాలామంది చేస్తూవుండడంవల్ల ఎట్మాస్ఫియర్ కండిషన్సులో తేడా వచ్చి రెయిన్సు లేకపోవడంవల్ల కల్టివేషను దెబ్బతింటున్నది గనుక పోడు కల్టివేషన్ను రిస్ట్రిక్టు చేయవలసి వుంది

ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో స్పోర్ట్స్ అండ్ గేమ్సు విషయంలో చాలా వెనుకబడివున్నాము ఇతర రాష్ట్రాల్లో సంవత్సరానికి 20, 30 లక్షలు ఖర్చు చేస్తుంటే మనం 7, 8 లక్షలకంటే ఎక్కువ ఖర్చు చేయడంలేదు. రష్యాలాంటి దేశంలో చిన్నతనం నుండే గేమ్సు అండ్ స్పోర్ట్సును ఎంకరేజ్ చేస్తున్నారు వాటివల్ల పిల్లలు మెంటల్గా ఫిజికల్గా డెవలప్ కావటానికి ఎక్కువ అవకాశం వుంది కనుక ఇక్కడ కూడా ఎక్కువ డబ్బు కేటాయించి రాబోయే జనరేషన్ను మెంటల్గా, ఫిజికల్గా డెవలప్ చేయటానికి కనీసం ఇక్కడకూడా 20 లక్షలు యిచ్చి స్పోర్ట్సు అండ్ గేమ్సును స్ట్రీమ్లైన్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎన్ శ్రీనివాసులు రెడ్డి (గూడూరు).—అధ్యక్షా విశాఖపట్టణం ఉక్కు కర్మాగారం స్థాపన విషయం పదే పదే ఇక్కడ చర్చించుకుంటున్నప్పటికి ఇప్పటి వరకూ అది ఒక రూపానికి రాలేదు. స్థల సేకరణ పూర్తి కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి ఎప్పుడు స్థల సేకరణ పూర్తి అవుతుందో అప్పుడు కేంద్ర ప్రభుత్వ తరపున పని మొదలు పెట్టటానికి అవకాశం వుంటుంది అది నత్త నడక నడవటానికి కారణం ఏమిటో అర్థం చేసుకోవాలి అది రాదేమోనన్న అపోహ ప్రజలలో వుంది. భావి తరాల వారు మనలను నిందించకుండా రాష్ట్ర శాసనసభ సభ్యులు కాని, పార్లమెంటు సభ్యులు కాని వారివారి భాద్యతను నెరవేర్చి త్వరలో ఇది కార్యరూపం దాల్చేటట్లు చూడాలని మనవి చేస్తాన్నాను. ఇక నడికూడు బీబీనగరు రైలు మార్గం విషయం, స్వాతంత్ర్యం వచ్చిన 25 సంవత్సరాల తరువాత ఆంధ్ర ప్రదేశ్లో తొలిసారిగా దీనికి పునాది వేసుకున్నాము ఇప్పటికే చాలా కాలం అయిపోయింది, స్వాతంత్ర్యం వచ్చి 28 వ సంవత్సరం నడుస్తున్నది. అది ఎంతవరకు నిర్మాణం జరిగింది అనేది ఇంతవరకు వూహించలేక పోతున్నాము. ప్రధాన మంత్రిగారి చేత పునాది వేసుకున్నాము. దీని విషయములో కూడ పార్లమెంటు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇతర రాష్ట్రాలు కొద్దో గొప్పో రైలు మార్గాలకు నోచుకున్నా ఆంధ్ర ప్రదేశ్ నోచుకోలేదు. దానికి టైము బౌండు ప్రోగ్రాం నిర్ణయించే విధంగా కేంద్రప్రభుత్వమును ఒప్పించి మెప్పించి సాధించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఇక విజయవాడ థర్మల్ పవరు స్టేషను విషయం, పని చాలా మందకొడిగా జరుగుతున్నది. రాజారాం గారు యిక్కడే వున్నారు. పవరు డిఫిసిట్ వుందని అందరికి తెలిసిన విషయమే. హైడల్ రిజర్వాయరులో నీరు లేనందువల్ల హైడల్ ప్రాజక్టులు సంవత్సరానికి మూడు నెలలే పని చేస్తున్నాయి. థర్మల్ పవరు స్టేషన్సు మీద ఆధారపడవలసిన అవసరం వుంది. వాటిని త్వరగా పూర్తి చేసుకోగలిగితే మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు స్వయంపోషకత్వం

సాధించుకోగలుగుతాము అయితే కేవలం జనరేషను వైపే ఆలోచించకుండా డిస్ట్రిబ్యూషన్ వైపు సిస్టం యింప్రూవ్‌మెంటు వైపు కూడ ఆలోచించాలి కొత్త గ్రామాలకు విద్యుచ్ఛక్తి తెచ్చుకోవలసిన అవసరం వుంది నిన్న మనవి చేశాను, స్పీకరుగారు కోస్టలు బోర్డు చైర్మన్‌గా వున్నప్పుడు తీర్మానం చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం తాలూకాకు అర డజను గ్రామాలను నార్మల్ ప్రోగ్రామ్‌లో విద్యుచ్ఛక్తి విస్తరణ కొరకు చేర్పించాలని లేకపోతే వెనుకబడిన గ్రామాలు వెనుకబడిపోతాయని ఇక యిరిగేషనుకు సంబంధించి కేవలం స్పిల్ ఓవరు వర్క్సు డెవలప్‌మెంటు బోర్డ్సు తరఫున నార్మల్ ప్రోగ్రామ్స్ క్రింద జరుగుతున్నవి. కాని కొత్త కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం లేకుండా పోయింది, ముఖ్యంగా మైనరు యిరిగేషనుకు సంబంధించి 50 వేలు, లక్షా, 25 వేలు, యిట్లా పూర్తి చేయనటువంటి నీటి వనరుల కార్యక్రమాలు అనేకం వున్నప్పుడు కొత్త పనులు జరగడానికి లేదు అవి అమలుజరుపాలని వెనుకబడిన ప్రాంతాలలో కొత్త కార్యక్రమాలను తీసుకోవడం లేదు, నోరు కలిగినవారు ముందుగా ప్రారంభించిన వారి పనులు జరుగుతున్నాయి కాని వెనుకబడిన ప్రాంతాలలో కొత్తగా కార్యక్రమాలు ప్రారంభించనందువల్ల వెనుకబడిన ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగానే వుండిపోయే అవకాశం వుందని మనవి చేస్తున్నాను. ఇక ఫర్టిలైజేషర్సు విషయం. సహకార సంఘాలలో రసాయన ఎరువులు అమ్మడు పోకుండా నిలిచి వున్నవి, ఎందుకంటే వ్యవసాయ విస్తరణాధికారులు ప్రైవేటు డీలర్సు వద్దకు రైతులను తీసుకుపోయి వారి నుండి కొనిపిస్తున్నారు, సహకార సంఘాల ద్వారా కొనిపించడంలేదు. ఎందుకంటే వ్యవసాయ విస్తరణాధికారులకు ప్రైవేటు డీలర్సుకు సంబంధాలు ఎక్కువగా వుంటాయి కాబట్టి రైతులను ప్రోత్సహించి వారి నుండి కొనిపిస్తున్నారు. దానివల్ల సొసైటీలలో వున్న స్టాకు నిలిచిపోయి అవి నష్టపోయే ప్రమాదం ఏర్పడింది కొన్ని లక్షల రూపాయల సరుకును యీ సొసైటీలు అప్పు తెచ్చి ముందు కొని పెట్టినవి. వాటికి వడ్డీ నష్టం ఏర్పడింది ఇప్పుడు అవి అన్ని దివాళా తీసే పరిస్థితి ఏర్పడింది. చొక్కారావు గారు యిక్కడనే వున్నారు. ఖచ్చితమైన ఆదేశాలు యివ్వాలి.

శ్రీ జె. చొక్కారావు:—అదేమి లేదు, ప్రైవేటుగా కొనాలనే సిస్టం తీసివేశాము. ఇప్పుడు ధరలు కూడా తగ్గించాము. ఎక్కడైన డీలర్సు తగ్గించక పోతే ప్రభుత్వ డిపోలో ఎక్కువ అమ్మకం జరుగుతుంది. విలేజ్ లెవల్‌లో కూడా ఎడ్వాన్సులు యిచ్చి విలేజి కోఆపరేటివ్ సొసైటీకి ఒక లారీ పంపించడం జరుగుతుంది రైతులకు యిబ్బందులు లేకుండా సుళువుగా చేయడం అయింది. ఇంకా ఏమైనా యిబ్బందులు వుంటే తెలపండి

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—చొక్కారావు గారి దృష్టికి కొన్ని విషయాలు రాకపోవచ్చు చాలా సమితులలో కార్డ్సు యిష్యూ చేయలేదు. అక్కడ వ్యవసాయ విస్తరణాధికారులు స్లిప్స్ యిస్తారు. ప్రైవేటు డీలర్సుకు యిష్యూ చేస్తారు. సొసైటీ పేర యిష్యూ చేయడం లేదు. ప్రైవేటు డీలర్సుకు వీరికి అండర్ హ్యాండ్ డీలింగ్సు వుండి కొన్ని చోట్ల యీ విధంగా జరుగుతున్నది.

సొసైటీ స్టాకు నిలిచి పోయింది, దీని మీద విచారణ జరిపి ఖచ్చితమైన ఉదేశాలు యిచ్చి ముందు సొసైటీ నుండి కొనిపించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను పోతే తమిళనాడులో మారెటోరియం ప్రకటించారు, పై జనవరి వరకు రైతులు వ్యవసాయానికి తీసుకున్న అప్పులు ప్రస్తుతానికి చెల్లించవలసిన అవసరం లేదని, ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేసింది, మనము ఆర్డినెన్సు జారీ చేయక పోయినా యీ శాసనసభలోకి తీసుకుని వచ్చి అటువంటి చట్టాన్ని తయారు చేసుకుంటే బాగుంటుంది. వ్యవసాయదారులు మనీ లెండర్సు చేతుల్లో చిక్కి నలిగిపోతున్నారు అసలు ఎగొట్టాలని చెప్పడం లేదు, కాంఫౌండు యింటరెస్ట్ తీసి వారిని రుణ విముక్తులను చేస్తే బాగుంటుంది సన్నకారు చిన్నకారు మధ్యతరగతి రైతాంగము యీ రుణ బాధలతో కుమిలిపోతున్నారు చక్రవడ్డీలు కట్టడంవల్ల వీరు నాశనం అయిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని శాసన సభను వెంటనే కాల్ఫర్ చేసి బిల్లును తీసుకురావాలని కోరుతున్నాను. ఇక పీనల్ యింటరెస్ట్-జూన్ అఖరు వరకు గడవు యిచ్చారు, గత సంవత్సరం 60 కోట్లు నిలిచిపోయిన బకాయీలను వసూలు చేశారు, ఈ సంవత్సరం 50, 60 కోట్లు వసూలు అయి వుండవచ్చు, పాత బకాయీలు రైతాంగం ప్రభుత్వానికి బాకీ వుంది, మార్చి అఖరు వరకు గడవు యిస్తే బాగుంటుంది, 76 మార్చి అఖరు లోపల చెల్లించగలిగే వారిమీద పీనల్ యింటరెస్ట్ త్రోసివేస్తామని ప్రకటనచేస్తే బాగుంటుంది, రాజారాంగారికి ఒక విషయం చెప్పాలి. యాన్యువల్ మినిమం గ్యారంటీ యిన్‌సిస్ట్ చేస్తున్నారు. మీరు యిచ్చేది ఆరు గంటలు అయినా ఎ ఎం జి చెల్లించి తీరాలి, బావుల్లో నీరు వున్నా లేకున్నా చెల్లించి తీరాలి. అగ్రిమెంటు వ్రాసి పది సంవత్సరాలు అయినా అది చెల్లించి తీరాలి. యిది న్యాయం గాదు, వారు పవరు మినిస్టరు అయిన తరువాత ఖచ్చితంగా చెప్పారు పవరు 24 గంటలు సప్లయి చేయడం లేదు, మా డిపార్టుమెంటు తప్పు వుంది ఎ ఎం జి. వైవ్ చేయమని

శ్రీ జి.రాజారాం (విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు):—ఇప్పుడుకూడా యీ సంవత్సరంకొరకు వాయిదా పడింది తుది నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి.—ఆ నిర్ణయం తీసుకునేవరకు వసూలు చేయవద్దని చెబితే బాగుంటుంది ఇక అనేకచోట్ల వర్షాలులేని పరిస్థితి వుంది, 21 జిల్లాలలో క్షామం లేదని రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయానికి రావడం మంచిది గాదు కొన్ని చోట్ల వర్షాలు పడవచ్చు, వర్షాలులేని తాలూకాలు వున్నవి, త్రాగడానికి మంచినీరు దొరకని ప్రాంతాలు వున్నవి. క్షామ నివారణ కార్యక్రమాలు ఎక్కడ అవసరముంటే అక్కడ ప్రభుత్వం చేపట్టాలని కలక్టర్లకు ఆదేశాలు యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి. శ్రీరామమూర్తి(నాగరికటకం):—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన అప్రోప్రియేషను బిల్లును బలపరుస్తున్నాను. మన ప్లాను స్కీమ్సుకు 10-40 a.m. 42 కోట్ల రూపాయలు ఎక్కువ చేసి చాలవరకూ పవరు ప్రాజక్ట్సు ఇరిగేషను ప్రాజక్ట్సు అభివృద్ధికి కృషిచేసే విషయం చాలా మంచిది.అయితే డబ్బు ఏ విధంగా

ఖర్చు చేస్తున్నా మనేది చూస్తే ఆ విషయం ఆర్థిక మంత్రిగారుకాని ఇతర శాఖల మంత్రులుకాని పరిశీలిస్తున్నట్లుగా లేదు. ఒక ఉదాహరణ చెబుతాను. శ్రీకాకుళం జిల్లాలో రోడ్సు వైడనింగుకు 30 లక్షల రూపాయలకు టెండర్సు పిలిచారు సుమారు 80 మంది షెడ్యూల్సు కొన్నారు. తరువాత డేటు పోస్టుపోను చేశారు. తరువాత డేటు ఫిక్సుచేసి షెడ్యూల్సు అమ్మకుండా నోటీసుకు ఇవ్వకుండా టెండర్సు పిలిచారు. 18కి వాయిదా వేసి 19 వ తేదీన నోటీసు లేకుండా నూటికి 10 శాతంకు ఎక్కువ టెండర్సు పిలిచారు. 10 లక్షలు అదనంగా కాంట్రాక్టర్సుకు ఆఫీసర్సు 80 లక్షల పైన ప్రాఫిట్ చూపించారు. యీ విషయం ఆర్థిక మంత్రిగారికి పి డబ్ల్యు డి మంత్రిగారికి ఇంజనీర్సుకుకూడా చెప్పాను. కాని తీసుకున్నచర్య ఏమీ లేదు. ఇటువంటి అవినీతి కలిగిన ఆఫీసర్సు ఉంటె వారి పయిన చర్య తీసుకోకుండా వర్కు మాత్రము స్టాప్ చేశామన్నారు. పది లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారు. ఇటువంటి ఆఫీసర్సు డిపార్టుమెంటులో ఉంటె అవినీతి ఎలాగ రూపుమాపుతారో తెలియదు మన డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ పొజిషను యీ విధంగా ఉంది. మా శ్రీకాకుళంజిల్లాలో అయిదుగురు ఐ ఏ యస్. ఆఫీసర్సు ఉన్నారు. ఇద్దరు సబ్ కలక్టర్సు ఒక డి.ఆర్.ఓ. ఒక కలక్టరు, ఒక ప్రాజక్టు ఆఫీసరు ఉన్నారు ఒక గిరిజన్ డెవలప్‌మెంటు ఆఫీసరుకూడా ఉన్నారు జిల్లాలో ఉన్న సామాన్య ప్రజలు వారిని అప్రోచ్ కావాలో తెలియడం లేదు రెవిన్యుబోర్డునుంచి డి ఆర్ ఒ కు పవర్సు ఇచ్చారు. వారు ఒరియా మాట్లాడేవారు తెలుగు రాదు వారి ద్వారా పనులు ఏమీ జరగడంలేదు. కలక్టరుకు చెప్పుకుంటె డి ఆర్ ఒ కు పవర్సు ఉన్నాయి మేము ఇంటర్ ఫియరు కావడానికి కాదు అంటున్నారు, ఇంతమంది ఐ ఎ యస్ ఆఫీసర్సు మా జిల్లాకు ఉన్నారు. కాని సామాన్య ప్రజలకు వారికి కావలసిన సౌకర్యాలు మాత్రం ఏమీ జరగడం లేదు ప్రతి సారి జిల్లా పరిషత్తు అధ్యక్షులు సమితి ప్రసిడెంట్సు కలక్టరుతో ప్రజల తరఫున మాట్లాడలేరుకదా. కాబట్టి ఫైల్సు 10-12 రోజులు ఉంచుకోకుండా త్వరగా ఫైల్సు డిస్పోజు చేసే ఏర్పాటు ఉండాలి. ప్రజలు చాలా కష్టాలు ఇబ్బందులు పడుతున్నారు. తరువాత పి డబ్ల్యు. డి. రివర్ చానలు క్రింద తోటపల్లి వద్ద ఆనకట్ట క్రింద లక్ష ఎకరాలు ఇరిగేట్ చేసె అవకాశం ఉంది. మేము నిన్న కూడా చెప్పాము. జూలై పస్టుకు నీరు వదలవలసి ఉంది. కాని ఇంతవరకూ నీరు వదల్లేదు సూపర్ చెక్ మెజర్‌మెంటు యస్. ఇ. చేయాలి యస్ ఇ చెక్ మెజరుచేయాలి. నిన్న మంత్రిగారు యీ విషయంలో ఫోను చేశామన్నారు నెల రోజులుగా రైతులకు నీరు ఇవ్వడంలేదు. చెక్ మెజర్ చేయించె బాధ్యత ప్రభుత్వం పయిన ఉంది. ఇలాగ అయితే రైతుల విత్తనాలు ఏమి కావాలి. ఈ విషయం కట్టుదిట్టంగా పరిశీలించే బాధ్యత ప్రభుత్వం పైన ఉందని మనవిచేస్తున్నాను. తరువాత రైస్ డిస్ట్రిబ్యూషను విషయం చూస్తె డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్స్‌కు ఎన్ జి. వో లకు కాని ఇతరులకు కాని ఒక్కొక్క కుటుంబానికి 20 కె.జి.ల చొప్పున ఇస్తున్నారు కాని రూరల్ ఏరియాస్‌కు మాత్రము 500 కుటుంబాలు ఉంటె ఆ గ్రామముకు రెండు కాని మూడు కాని బస్తాలు మాత్రం సప్లయి చేస్తున్నారు. రైస్ డిస్ట్రిబ్యూషను ఏ విధంగా

చేయాలి ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. ఎంత రైస్ అవసరం అవుతుంది అనే ఆలోచనే లేదు ఏదో ఇన్ని వేల టన్నులు సరఫరా చేస్తున్నాము అంటున్నారు. కాని అందులో చాలా భాగము బ్లాక్ మార్కెటుకు పోతున్నది యీ విధంగ బ్లాక్ మార్కెటును ఎంకరేజి చేస్తున్నారు అంతేకాని ప్రజలకు మాత్రము రైస్ అందడంలేదు ఇక ఇరిగేషను విషయం చూస్తే మా జిల్లాలో 12 వేల చెరువులు ఉన్నాయి యీ చెరువుల క్రింద సుమారు ఆరు లక్షల ఎకరాలలో వరి సాగవుతుంది. సైకిల్ క్రింద మే మాసములో ఒక్కొక్క చెరువు రిపేరు చేయాలని ఉంది. కాని గ్రాంట్సు జిల్లా పరిషత్తు ద్వారా జూన్‌లో రిలీజ్ చేస్తే జూలైలో రిపేరు చేశామని డబ్బు తీసుకుంటారు. సెపరేట్‌గా ఒక డివిజను రిస్టొరేషన్ ఆఫ్ ట్యాంక్సుకు ఏర్పాటుచేయాలి తరువాత ఎరువులు సప్లయి చేస్తున్నారు. ఒక యూరియా బస్తా కావాలంటె ఒక డై అమోనియం ఫాస్పేట్ బస్తా కొనాలి. డై అమోనియా ఫాస్పేటు బస్తా ఖరీదు 200 రూపాయలు ఉంది ఆ బస్తా కొంటే కాని యూరియా బస్తా ఇవ్వడంలేదు. ఫ్యాక్టరి నుంచి మాకు కావలసిన ఎరువులు తీసుకోవాలి కాని వారు తయారు చేసిన సరుకు కొంటె కాని మాకు కావలసిన సరుకు ఇవ్వమంటె అది మంచిదికాదు. యీ పద్ధతి వెంటనే మార్చాలని కోరుతున్నాను. తరువాత మా శ్రీకాకుళం జిల్లాకు వంశధార ప్రాజెక్టు ఉంది మన ఆర్థిక మంత్రిగారు ముఖ్యమంత్రిగారు మాకు మూడు కోట్ల రూపాయలు ఇచ్చారు ఓపనింగు చానల్‌గా ఉంది కాని రైట్ చానలు ప్రజలకు అందుబాటులో ఉండి కుడి చానలు కూడా ...

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు (మధ్య తరహా నీటిపారుదల శాఖా మాత్యులు):—యీ విషయం చెప్పాను లెఫ్టు ఛానలు పని చేస్తున్నప్పటికి రైట్ ఛానలులో ఉన్న ఆయకట్టుకు ఇబ్బంది లేకుండా చేస్తున్నారు కష్టంఏమీ లేదు. రైట్ ఛానలు విషయంలో ముందుగా చేసే వీలులేదు కంటిన్యూ చేయడానికే చూస్తున్నారు. సభ్యులు నాకు వ్రాతమూలకంగా ఇస్తే చర్య తీసుకుంటాను. 10-50 a.m

శ్రీ పి. శ్రీరామమూర్తి —థాంక్స్ లిఫ్ట్ ఇరిగేషను 1972 లో శాంక్షను చేశారు ప్రభుత్వం ఏ పరిస్థితులలో శాంక్షను చేశారో తెలియదు అది స్టాప్ చేశారు. మేము మంత్రిగారికి చెప్పాము అది కూడ తప్పకుండా శాంక్షను చేస్తామని గత సంవత్సరం నుంచి చెబుతున్నారు. ఆరు సంవత్సరాలనుంచి ఆ ప్రాంతంలో పంటలు లేకుండా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషను స్కీము వెంటనే అమలు చేయించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (యల్లారెడ్డి) — అధ్యక్షా, ముఖ్యంగా ధరల విషయం చాలామంది చెప్పారు పేదలకు ప్రభుత్వం చాలా సహాయం చేస్తుందని షెడ్యూల్డు కులాలవారికి, వెనుకబడిన తరగతులవారికి ప్రభుత్వం ఎంతోసహాయం చేస్తోందని రేడియోలలోను, పేపర్సులోను మీటింగులోను వింటున్నాము. నేను రెండు జిల్లాలలో టూరు చేశాను అక్కడ వారికి స్వంత భూమి ఉన్నప్పటికి సేద్యం చేసుకోవాలంటే కరంటులేదు. కరంటు మంత్రిగారు ఎక్కడో కూర్చున్నారు. స్వాతంత్రంవచ్చి 28 సంవత్సరాలయింది. గరీబి హటావో

అంటారు గరీబీతో నహీ హాటీ మగర్ గరీబ్‌తో హార్ గయా (పేదరికం మాత్రం పోలేదు పేదలు మాత్రం పోయినారు) 20 సూత్రాల ప్రోగ్రాం ఉంది పేదల గురించి నిన్న నేను అంటే ఆర్థికమంత్రిగారికి కోపం వచ్చింది నన్ను కూడా అంటే ఎలాగ ఉంటుందన్నారు మీమీద ఉన్న బాధ్యత సక్రమంగా నిర్వహిస్తే మిమ్ములను మాట అనే అవకాశం మాకులేదు ఆఫీసర్లు చెప్పిందే మీరు చెబుతారు పోలీసు ఆపీసర్లు తప్పుచేస్తే వారు వ్రాసి ఇచ్చిందే ఇక్కడ చదివి వినిపిస్తారు 20 మంది వరకూ మంత్రులు ఉన్నారు ఇదంతా పేదలడబ్బు. పేదలకు అన్నం కావాలి. మీరు సుఖంగా ఫాన్స్‌క్రింద ఉంటున్నారు మీరు మంచి పాటిలో భోజనం చేస్తుంటే పేదలకు భోజనంచేయడానికి చిప్పలు కూడా లేవు మీరు బిల్డిగ్స్‌లో ఉంటే పేదలకు గుడిశెలుకూడా లేవు పేదల గురించి చెబుతున్నాముకాని గొప్పవారి గురించికాదు మీరు షెడ్యూల్డ్ కులాల వారికి వెనుకబడిన తరగతులవారికి సహాయం చేయాలంటే కల్టివయిబుల్ లాండ్సు ఉన్నాయి, అవివారికి ఇవ్వాలి యీజాతి డౌన్‌ట్రాడన్ కమ్యూనిటి బ్రిటిష్ వారి కాలంనుంచి, ముస్లింలు పరిపాలించె కాలంనుంచి యీ జాతి వెనుకబడిన జాతి గానే ఉంది. ఈ జాతిని ఎవరూ చూడడం లేదు అందరూ అయ్యో అనేవాళ్లే వారి కష్టాలను గ్రహించేవారు ఎవరూ లేరు మీరు ఒక కమిటీని వేసి ప్రతి గ్రామము నకు పంపించి వారి కుటుంబాలకు ఎంతెంత ఆస్థులున్నాయో తెలుసుకోండి. ఈనాడు భూములన్నీ పెద్దపెద్ద భూస్వాముల దగ్గరనే ఉన్నాయి ఈనాడు ఆ భూస్వాముల దగ్గరనున్న భూములను తీసుకొనుటకు కలెక్టర్లకు కాని తహశీల్దారకు గాని అధికారాలు లేవు. ఇటు గవర్నమెటుకు కూడా ఆ అధికారం లేదు. దేశంలో పేదవాళ్లను పాడు చేస్తున్నారు అసలు ఈ లా డు సీలింగును ఇంప్లి మెంటు చేస్తారా? చేస్తె ఏమైనా భూమి మిగులుతుందా? మీరేమైనా భూములను పేదలకు పంచుతారా? ఎలక్షనునాడు ఆ పేదవాళ్లు కూలి పోగొట్టుకొని క్యూలో నిలబడి ఓట్లు ఇచ్చి మిమ్ములను ఎలక్టు చేశారు అటువంటి పేద ప్రజానీకానికి మీరు న్యాయం చేస్తున్నారా అని అడుగుతున్నాను మీరు చేయడం లేదు పెద్ద పెద్ద భూస్వాములపైన కాపిటలిస్టులు మీద మీ కాంగ్రెస్ బ్రతుకుతున్నది దేశంలో ఎన్నో కోట్ల మంది పేద ప్రజలున్నారు. మీరు వారిని గురించి మరువకూడదు. ఎవరైనా ఒక వ్యక్తి మినిస్టరు అయితే 5, 10 సంవత్సరాలు టార్గెట్ పెట్టుకొని పెద్దపెద్ద బిల్డింగ్సు కట్టుకుంటారు. అందరికీ రెస్పెక్టు అనేది ఒకటి ఉంది కాబట్టి మనం చెప్పకోము వారు పెద్దపెద్ద హోటల్సు కట్టుకున్నారు అందుచేత ఆ పేదవారిని కూడా బ్రతికేటట్లు చూడండి ఆ పేదవాడు దేశానికి వెన్నెముక లాంటివాడు. వాడు కష్టపడితేనే ధాన్యం పండుతుంది కాని అతనికి ఆ ధాన్యం లేకుండా ఇతర దేశాలకు పంపుతున్నారు. షెడ్యూల్డు కాస్టు పిల్లలకు కట్టుకొన డానికి కాస్త గుడ్డ కూడా దొరకడం లేదు. వారికి చదువు లేదు. ఈ విషయాల గురించి సోషల్ వెల్ ఫేర్ మినిస్టరుగారిని ఏమైన అడిగితే ఎన్నో కథలు చెబుతారు. ఆయన ఇవన్నీ చూడకుండా ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను. ఒక రైతు ఫ్యామిలీకి ఎంత భూమి కావాలో ఆలోచించండి. ఆ భూమికి విత్తనాలు, ఎరువులు

కావాలి ఆవి మీరు ఇచ్చి వారిని బాగు చేయండి పెద్యూల్లు కాస్తు వారు కల్లు, సారా త్రాగుతారు హైదరాబాద్‌లో కల్లు, సారావల్ల ప్రభుత్వానికి ఎంతో ఆదాయం వస్తున్నది ఆ పేద ప్రజలు త్రాగేదానిలో ఆ టాడీ కన్‌ట్రాక్టర్లు ఎన్నో కలిపి అమ్ముతున్నారు. ఈ విషయం మినిస్టర్సుకు తెలియదా అని నేను అడుగుతున్నాను మీకు తెలియకపోతే రిజైన్ చేయండి. మాకు చేత కాదని చెప్పండి ఎలక్ట్రిసిటీ గురించి రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఇప్పుడు క్లస్టర్సు స్కీమ్సు తీసుకొని వస్తున్నాము, చేస్తాము అంటున్నారు ఇప్పుడు రైతులు బావులు త్రవ్వుకుందాము అంటే అక్కడ ఎలక్ట్రిసిటీ లేదు. రైతులకు అటువంటి కష్టాలు లేకుండా చూడాలని చెబుతున్నాను. ఇక నాకు టైము లేదు కనుక సెలవు తీసుకొంటున్నాను

కుమారి ఎమ్. కమల (నర్కెకల్):—అధ్యక్షా, 20 పాయింట్సు ప్రోగ్రాం క్రింద ప్రభుత్వం వారు ప్రజలను అన్ని విధాలా కాపాడడానికి ముందుకు వచ్చిన సందర్భంలో కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించినప్పుడు వారు పంటలు బాగా పండించగలరు. అప్పుడు దేశానికి ఆహార కొరత లేకుండా ఉంటుంది. మనం రైతులకు సప్లయి చేయ వలసినవాటిలో ఎరువులు ఒకటి. ఇప్పుడు బస్తా ఎరువు 105 రూపాయలు ఉంది రైతులకు ఇదే ఎక్కువ ధర. ఈ ఎరువులు సప్లయి చేయడంలో అధికారులు కొన్ని ఇబ్బందులు పెడుతున్నారు. నర్కెకల్ బ్లాక్‌లో 19వ తేదీన ఎ. ఎ.ఒ. బస్తాకు 21/2 కిలోలు ఎరువు తక్కువ ఇస్తూ ఉంటే పట్టుకొని అతనిమీద ప్రభుతానికి కప్లయింటు చేస్తే అతనిమీద కేసు పెట్టలేదు, అరెస్టు చేయలేదు. ఇప్పుడు ఈఎమర్జన్సీలోఅయినా ప్రభుత్వం వారు అన్ని సౌకర్యాలు ప్రజలకు కలుగజేస్తారని అనుకొంటున్నారు కాబట్టి ఆ ఎ.ఎ ఒ. మీద వెంటనే యాక్షను తీసుకోవాలని కోరుతు న్నాను. గ్రామాలలో పటేల్, పట్వారీలు కొన్ని వేల రూపాయలు సెస్ క్రింద వసూలుచేసి తింటున్నారు. వారిని సస్పెండు చేయడం తప్ప ఇంకేమీ చేయలేక పోతున్నారు. మన కాంగ్రెస్ ఎమ్ ఎల్.ఎలు వారిని ఏమీ చేయవద్దని చెప్పినటు వంటి పరిస్థితులున్నాయి. కాబట్టి బాధ్యతగల మనం అటువంటి పరిస్థితులలో కలుగ జేసుకోకుండా ఉంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను అందుచేత పటేల్, పట్వారీలమీద కొన్ని కంప్లయింట్సు ఇస్తే ఇంతవరకు వారిమీద యాక్షను తీసుకో లేదు. కాబట్టి వెంటనే వారిమీద యాక్షను తీసుకోవాలని మనవిచేస్తున్నాను. హరిజనులకు, గిరిజనులకు కంపల్సరీ ఎక్విజిషను క్రింద మనం లాండు ఎక్విజిషను చేస్తున్నాము. కాని మన వాళ్లు కొంతమంది వెళ్ళి చెయ్యనివ్వడం లేదు. అలా కాకుండామనంచెప్పేది చేయడంమంచిదని మీద్వారాసభ్యులందరికీ మనవిచేస్తున్నాను. లాండ్ సీలింగ్ అయినవుడు గ్రామాలలో ఆ సీలింగ్‌కు మించిన భూమి తీసుకొని భూమి లేని పేదవారికి ఇస్తామన్నారు. అయితే ఆ లాండ్ ఏవిధంగా యివ్వాలి ? సరైన పద్ధతులలో ఇవ్వాలి వారు పేదవారు పేదవారికి ఇచ్చిన లాండ్ మళ్ళీ అమ్ముకొంటున్నారు. మళ్ళీ వారికి లాండ్ కావాలంటే దొరకదు వారికి భూమి 11-00 a.m

ఇచ్చినపుడు, ఆ భూమి దున్నుకోటానికి సరిఅయిన అవకాశాలు, వారికి ఆర్థిక సహాయము చేసి, వారిని ముందుకు తీసుకురావాలి అని మనవి చేస్తున్నాను నల్లగొండ జిల్లాకు నాగార్జునసాగర్ హైలెవెల్ ఛానల్ రావలసి వున్నది చీఫ్ ఇంజనీర్‌గా గోపాలరావుగారు వుండగా—ఆ ప్రాంతానికి హైలెవెల్ ఛానల్ తీసుకురావాలని వారు ప్లాన్ వేశారు ఇపుడు గోపాలరావుగారు ఇరిగేషన్ కమిటీకి చైర్మన్‌గా ఉన్నారు కాబట్టి వారిద్వారా మళ్ళీ సర్వే చేయించి—మాకు నీరు లేదు కాబట్టి—లిఫ్ట్ ఇరిగేషన్‌గాని, హైలెవెల్ ఛానల్‌గాని ఏర్పాటు చేసి ఐడిల్‌గా ఉన్న మూసీ ప్రాజెక్టులో నీరు నింపాలని కోరుతున్నాను నాకు యీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి రంగారెడ్డి —అధ్యక్షా, గౌరవ సభ్యులు చక్కని సలహాలు, సముచితమైన సూచనలు చేశారు వారికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను వారు ప్రధానంగా రెవిన్యూ శాఖకు, విద్యుచ్ఛక్తి శాఖకు, సాంఘిక సంక్షేమశాఖకు, ఫారెస్ట్ శాఖకు సంబంధించిన విషయాలను యీ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ రోజు ఆ మంత్రులంతా ఇక్కడనే ఉన్నారు. గౌరవ సభ్యులు చేసిన సూచనలపై లేదా వారు ఇదివరకే నిర్దుష్టంగా ఫలానా విషయాలు మేము వ్రాశామని, కంప్లైయింట్స్ చేశామని చెప్పినట్లయితే, ఆ విషయాలన్నింటిపై రాబోయే 15 రోజులలో వారు చర్య తీసుకొంటారని నేను ఆశిస్తున్నాను. గౌరవ సభ్యులు రంగదాస్‌గారు, కమలమ్మగారు కొన్ని ఆరోపణలు చేశారు. అవి వెంటనే విచారణ చేయించి ఆ విషయాన్నికూడ గౌరవ సభ్యులకు తెలియజేయమని నేను నా సహచర మంత్రులకు చెబుతాను శ్రీ వంకా సత్యనారాయణగారు యీ అప్రోప్రియేషన్ బిల్లును ఆమోదిస్తూ చక్కని సలహాలు చేసినారు. ప్రధానంగా మీ రిసోర్సెస్ పెంచుకొనేదానికి ప్రయత్నం చేయకపోతే ఇంకా అదనంగా మనం మన రాష్ట్రాభివృద్ధికి చేయవలసిన కార్యక్రమాలను ఏ విధంగా సాగిస్తారు అన్న ప్రశ్నతో వారు ఉపన్యాసం ప్రారంభించారు. కొన్ని సూచనలుకూడ చేశారు. నేను వారికి నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను. నిజమే, తప్పనిసరిగా కొత్తగా, అదనంగా పన్నులు వేయటమే ప్రభుత్వము యొక్క విధి కాదు, వేసిన పన్నులు సక్రమంగా రాబట్టవలసిన కర్తవ్యంకూడ ప్రభుత్వంపైన వుంది ప్రభుత్వం చేసే ఆ పనులకు యిక్కడ ప్రజా ప్రతినిధులుగా వున్న గౌరవ సభ్యులు, బయటవారు కూడ సహాయపడాలని అర్థిస్తున్నాను కమర్షియల్ టాక్సెస్‌కు సంబంధించి నేను వచ్చిన వెంటనే కార్యాలయానికి వెళ్ళి మొట్టమొదట చేసిన పని ఏమిటంటే ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగస్థులందరిని పిలిచి—వారికి మన కమర్షియల్ టాక్సెస్ విషయంలో అనేక పర్యాయాలు శాసనసభ్యులు చేస్తున్నటువంటి సూచనలు మీరు దృష్టిలో పెట్టుకోండి అని చెప్పాను. ఒక చెక్‌పోస్టుల విషయంలోనే కాదు, ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ విషయంలోనే కాదు, ఘరానా అయిన పెద్దమనుష్యులు సేల్స్‌టాక్స్ ఎవేడ్ చేయటానికి చేసే ప్రయత్నాలు లేకపోలేదు. మనం ఇదివరలో ఒక విధంగా కొంత ఉపేక్షా భావము వహించినప్పటికి కూడ దానిని ఇపుడు మరచిపోవలసిన సమయం వచ్చింది. యీ ఎమర్జెన్సీని దృష్టిలో పెట్టుకొని ఎక్కడైనాసరే, వారు ఎటువంటి వారైనాసరే, ఎంత ఘరానా

వారైనా సరే, వారిపైన తీసుకోవలసిన చర్యలు నిర్దుష్టంగా తీసుకొని మనకు ఎక్కడైతే టాక్సెస్ లీకేజీ ఉన్నదో, దానిని ప్లగ్ చేయాలని సూచన చేశాను మంత్రివర్గంలో అందరికి, మా సహచరులందరికి యీ ఎమర్జెన్సీని దృష్టి లో పెట్టుకొని అవినీతిగాని, టాక్స్ ఎవేజన్‌గాని, బ్లాక్‌మార్కెటింగ్ గాని, హోర్డింగ్ గాని ఇకముందు జరగకుండా చూడవలసిన కర్తవ్యాన్ని తప్పకుండా నెరవేర్చాలనే భావము ఉన్నది అందుకు చర్యలు తీసుకోవటం జరుగుతున్నదని నేను సభవారికి మనవిచేస్తున్నామ సర్వీసెస్‌లో ఉన్నటువంటి ఇన్‌డిసిప్లెన్‌గురించి చెప్పినారు. విద్యాశాఖామంత్రిగారు తీసుకొన్న చర్యలకు వారికి అభినందనలు కూడ గౌ. సభ్యులు నిన్న తెలిపినారు. నేను యీ రాష్ట్రంలో ఉన్న సర్వీసెస్ అందరికి పెద్ద ఉద్యోగస్థులు, ఐ ఎ ఎస్. ఆఫీసర్స్ దగ్గరనుండి ఎన్. జి ఓస్ క్లాస్ 4 ఎంప్లాయీస్‌వరకు నేను ప్రధమంగా విజ్ఞప్తి చేస్తున్నాను మీరు యీ వచ్చిన ఎమర్జెన్సీని దృష్టిలో పెట్టుకోండి మనము మన కర్తవ్యాన్ని నిర్దుష్టంగా నిర్వహించవలసిన ధర్మం ఉన్నది దానిని దృష్టిలో పెట్టుకొని ప్రవర్తించండి లేకపోతే రాష్ట్రప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొన్న తర్వాత విచారించవలసిన దశకు రావలసి వస్తుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి —ఎమర్జెన్సీ ఉన్నప్పుడే ఆఫీసర్స్‌పైన గట్టిగా చర్యతీసుకొంటూరా? లేకపోతే లేదా ?

శ్రీ పి. రంగారెడ్డి :—మేము ఎప్పుడూ బాగానే పనిచేస్తున్నాము ఇకముందు ఇంకా గట్టిగా పనిచేయాలని సంకల్పము. మిత్రులు కుడిపూడి ప్రభాకర రావుగారు బెంగుళూరులో ఆఫీసర్స్ రేస్‌కోర్స్‌లో ఉండిన సంగతి పత్రికలలో వచ్చిన విషయాన్ని ఇక్కడ ప్రస్తావించారు. డ్యూటీలో ఉన్నామని చెప్పే ఉద్యోగస్థులు రేస్ కోర్స్‌లో కనుపిస్తూ ఉంటారు అనే మాట చెప్పినారు. బెంగుళూరు రేసెస్‌లో కెమేరాతో ఫోటోలు తీసినట్లు డ్యూటీలో ఉన్నామని చెప్పిన ఉద్యోగస్థులు అనేకమంది అక్కడ రేస్‌కోర్స్‌లో ఉన్నారనే మాట పత్రికలలో వచ్చింది. దానిపైన తీవ్రమైన చర్యను తీసుకొంటామనేది కూడ అక్కడ మంత్రి గారు ప్రకటించారు ఇక్కడకూడ ఆ విధంగా జరుగుతున్నది. జాగ్రత్తగా చూడండి అనే మాటగా గౌ. సభ్యులు సూచన చేశారు. నేను ఆసూచనను అందరి దృష్టికి తీసుకువస్తున్నాను. అటువంటి కార్యము మన రాష్ట్రములో జరగకుండా ప్రవర్తిస్తారనే విశ్వాసాన్ని నేను వెలబుచ్చుతున్నాను. జాగ్రత్త పడండి, అనే మాట వారికి యీ సభ ద్వారా, తమ ద్వారా సూచన చేస్తున్నాను. ఇంకా అదనంగా వచ్చే రిసోర్సెస్ విషయం గౌ. సభ్యులు వంకా సత్యనారాయణగారు సూచన చేశారు. ఎందుకు యీ సుగర్ మిల్స్ నేషనలైజ్ చేయరు, అనే మాట అడిగారు. నిజమే, మన శాసనసభకూడ ప్రయివేటు సుగర్ మిల్స్‌ను నేషనలైజ్ చేయమని తీర్మానము చేసుకొన్నాము. అది ఆలోచనలో ఉంది. వారు షేర్‌హోల్డర్స్ యొక్క అభిప్రాయం కూడ అట్లాగే ఉన్నదనే మాట చెప్పారు. షేర్‌హోల్డర్స్ అభిప్రాయం అదే అయినట్లయితే, మనకు అదనంగా దీనివల్ల ఆదాయం వస్తుందనే మాట ఉన్నట్లయితే - కేంద్ర ప్రభుత్వం

యొక్క విధానం కూడయీ సభవారికి తెలుసు: రాష్ట్రప్రభుత్వ విధానం కూడఅదే ఒక షుగర్ మిల్స్ విషయమే కాదు, మనం మేనేజ్ చేయగలుగుతామన్నటునంటి ఏ ఇండస్ట్రీ అయినా సరే, మనకు ఆదాయం వస్తుంది అనుకొనేటటువంటి ఏ ఇండస్ట్రీ అయినా సరే, భవిష్యత్‌లో నేషనలైజ్ చేసే విధానమే ప్రభుత్వము యొక్క విధానము అని విస్పష్టంగా నేను చెబుతున్నాను. ఈ షుగర్ మిల్స్ నేషనలైజ్ చేసే విషయం మన రాష్ట్రంలోనే కాదు, అనేక రాష్ట్రాలలో ఆలోచనలో ఉన్నవి యు. పి. లో చాలా షుగర్ మిల్స్ ఉన్నవి. వాటిని నేషనలైజ్ చేయాలనే మాట మనం చాలా రోజులుగా వింటున్నాము. నేను యీ రోజు వెనువెంటనే వీటిని నేషనలైజ్ చేస్తామనే కమిట్‌మెంటు ఇవ్వలేక పోయినప్పటికి ప్రభుత్వము యొక్క విధానము అది. మనము దీనిని రెండు విధాలుగా పరిశీలన చేయవలసి ఉంటుంది మనకు ఆదాయం రావటము ఒకటి, రెండు-మన మేనేజ్‌మెంటుకు కావలసిన మేనేజీరియల్ ఎక్స్పర్టీస్ మనం సిద్ధంగా పెట్టుకోవాలి. మనం ఇదివరకు తీసుకొని మేనేజ్ చేస్తున్నటువంటివి కూడ ఏ విధంగా మనం చేస్తున్నామన్నది కూడ దృష్టిలో పెట్టుకోవాలి. వాటిలో మనం తీసుకురావలసినటువంటి మార్పులు తీసుకువచ్చి తదనంతరం యీ విషయాన్ని కూడ ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది అనే మాట వారికి తెలియజేస్తున్నాను ఆధాయం ప్రభుత్వానికి వచ్చి, దానికి తోడు రైతాంగానికి మంచి చేకూరుతుంది అన్నప్పుడు-వాటిని ప్రయివేటు పెట్టుబడిదారులు ఒక దోపిడి విధానంగా తీసుకొనే విధానాన్ని భవిష్యత్‌లో యీ ప్రభుత్వంగాని, కేంద్ర ప్రభుత్వంగాని కొనసాగనిస్తుంది అనే మాట ఉండదు అని యీ సభ వారికి మనవిచేస్తున్నాను. ఆ దృష్టితో యీ సమస్యను ఆలోచించటం జరుగుతుంది. అదే విధంగా ఖండసారి ఫ్యాక్టరీల విషయంలో వారు కొన్ని సూచనలు చేశారు. ఈ 10 రు. లు పర్చేజ్ టాక్సు తొలగించాలని వారు అన్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ —అది కాదండి. పెద్ద ఫ్యాక్టరీ వారు 10 రు. లు చెల్లిస్తున్నారు. చిన్నవారు 10 రు లు చెల్లిస్తున్నారు. కాని పెద్ద వారు చెల్లించిన డబ్బు అక్కడ రోడ్స్ డెవలప్‌మెంటు కోసం కేటాయిస్తున్నారు కాని చిన్నవారికి ఏమీ చేయటం లేదు అందులో కనీసం 50 పర్సెంట్ అక్కడి రోడ్స్ డెవలప్‌మెంటు కోసం ఖర్చు పెడితే చిన్నవారికి సౌకర్యంగా ఉంటుంది.

శ్రీ పి. రంగారెడ్డి :—ఇపుడు షుగర్ సెస్సులో నుండి ఇంత పోర్షన్ అని చెప్పక పోయినా, ఎక్కడైతే అవసరము ఉన్నదో, ఎక్కడైతే దానివల్ల రైతులకు, అక్కడ ఉన్న సుగర్ కేన్ గ్రోయర్స్‌కు సహాయం జరుగుతుందో, అటువంటిచోట్ల-ఆ రోడ్స్‌కు ప్రాధాన్యత ఇచ్చి, ఆ రోడ్స్ పూర్తిచేయాలనేది ప్రభుత్వ సంకల్పము.

11-10 a.m. శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—ఖండసారి ఫాక్టరీ ఏరియా వారికి వర్తించదు అని చెప్పారు.

శ్రీ ఎ. భాస్కరరావు ( కంకిపాడు ) :—షుగర్ ఫాక్టరీస్‌కు యిచ్చినట్లే ఖండసారి ఫ్యాక్టరీస్‌కు కూడ పర్చేజింగ్ టాక్సు యిస్తామని షుగర్ కేన్‌లో

అందుకొరకు డబ్బు ఏదో కొంత కేటాయించబడుతుంది అన్నారు ఖండసారి ఫ్యాక్టరీ ఏరియాలో ఉన్న రోడ్స్‌కు యింతవరకు డబ్బు కేటాయింపులు జరగలేదని కూడ మనవిచేసి ఉన్నాను. విధిగా షుగర్ కేన్ ఫ్యాక్టరీ ఏరియాస్‌లో వాళ్ళ దగ్గర నుంచి వసూలు అయిన మొత్తంలో 50 పర్సెంట్ అయినా కేటాయింపు చేయవలసిందిగా మరొక సారి అభ్యర్థిస్తున్నాను. ఆ విషయం వారు క్లారిఫికేషన్ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్థన రెడ్డి (కమలాపూర్) —షుగర్ కేన్ సెస్ వసూలు చేస్తున్నారు అది జనరల్ రెవెన్యూస్‌తో కలిపి తిరిగి యిస్తున్నట్లు తెలుస్తున్నది. అది జనరల్ రెవెన్యూస్‌లో కలపవలసిన అవసరం ఏమిటి ? ఆ ప్రాంతాన్ని డెవలప్ చేస్తామని షుగర్ కేన్‌సెస్ వసూలు చేస్తున్నారు జనరల్ రెవెన్యూస్‌లో కలపకుండా చేయలేరా ?

శ్రీ పి రంగారెడ్డి —జనరల్ రెవెన్యూస్‌లో కలిపే విధానం యున్నది ఆ విధానం ముందు కూడ సాగుతుంది. అక్కడ ఉండే రైతాంగానికి నష్టం కలిగేటట్లుగా కాకుండా, రోడ్స్ కావాలంటే ఖండసారి ఫ్యాక్టరీకి గాని, షుగర్ మిల్స్‌కు గాని తప్పకుండా రోడ్స్‌కు షేర్ పెట్టేటట్లు చేయడం జరుగుతుందని చెపుతున్నాను.

మైన్స్ విషయం మైనింగ్ కార్పొరేషన్ మైన్స్ అన్నీ తీసుకొని నిర్వహించ గలుగుతుందా అనేది యున్నది నా అభిప్రాయం, గౌరవసభ్యులు చెప్పినది- మనం తీసుకొని నిర్వహిస్తే దానిలో ఆదాయం సాధించాలని కోరిక. ఒకప్పుడు ఆ విధానంతోనే స్టేటు మైనింగ్ కార్పొరేషన్ ప్రారంభించుకొన్నాము. దానిని ప్రైవేటు వారికి యిచ్చి హెచ్చు ఆధాయం రాకుండా దానిని కూల గొట్టేటటువంటి విధానం చేస్తున్నారని చెపుతున్నారు. నేను ప్రత్యేకంగా ఆ మంత్రిగారికి చెప్పి దానిని విచారణ చేసి భవిష్యత్తులో మనమే తీసుకొని చేసే విధానం వీలు పడేటట్లయితే తప్పకుండా వానిని అమలు పెడతామని చెపుతున్నాను. పెనాల్టీస్ విషయం ప్రస్తావన చేశారు. మనం అధికాహారోత్పత్తి చేయమని చెప్పి వారికి కావలసిన నీరు యిచ్చి పంట పండించిన తరువాత వారిపైన 10 రెట్లు పెనాల్టీలు వేసినారనేమాట ప్రస్తావన చేసినారు. రెవెన్యూ మినిష్టర్‌గారిని అడిగినాను. అది లీగల్‌గా ఉన్నటువంటి రైతులపై ఎవరూ వేయలేదని చెపుతున్నారు

శ్రీ వంకా సత్యనారాయణ :—లీగల్‌గా ఉన్న రైతుల మీద ఎందుకు పెనాల్టి వేస్తారు ?

శ్రీ పి. రంగారెడ్డి :—వారు చెప్పినారు మొదటి సంవత్సరంలో వన్ టైమ్ పెనాల్టి వేసినారు దానిని మరల దుర్వినియోగం చేస్తూ ఉంటే నాలుగు పర్సెంట్ చేసినాము. అప్పటికి ఆగకుండా ఉంటే ఈ విధంగా 10 టైమ్స్ వేయవలసి వచ్చినది అని చెప్పారు. గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విధానాన్ని మానుకోమని సలహాచెప్పి ఈ విధానం లేకుండా చేసినట్లయితే ఈ పెనాల్టీస్ ఉండవు అని చెపుతున్నాను. ధరల విషయంలో వారు చెప్పారు.

హోల్ సేల్ డీలర్స్ దగ్గర కాస్త ధర తగ్గడం జరిగి ఉన్నదేమో గాని రిటెయిల్స్‌కు వచ్చేటప్పటికి, కన్‌స్యూమర్‌కు సంబంధించినంతవరకు చూచినట్లయితే చాల తగ్గినట్లుగా కనుపించడంలేదని చెప్పినారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— కొబ్బరినూనె తప్ప యింకేమి తగ్గలేదు.

శ్రీ పి. రంగారెడ్డి :—తగ్గుతాయనే ఆశ యున్నది. వాటంతట అవి తగ్గుతాయని చెప్పడం లేదు ప్రభుత్వం తీసుకొనే చర్యల పైన ఈ తగ్గుదల రావచ్చు ప్రతి తాలూకాలో సూపర్ బజారు పెట్టడం అనే ఆలోచన యున్నది. అదేకాకుండా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా సామాన్య ప్రజానీకానికి అవసరమైన వస్తువులు, ఆయిల్స్, ఫుడ్ గ్రెయిన్స్ మొదలైన ప్రధానమైన వస్తువులు డైరెక్ట్‌గా మిల్ నుంచి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ తీసుకొని మధ్యవర్తులు లేకుండా సూపర్ బజార్లకు సప్లయి చేయగలిగినట్లయితే కొంత ఈ ధరలు వెను వెంటనే తగ్గడానికి ఆస్కారం ఉంటుందనే ఆలోచన యున్నది అది ప్రభుత్వ పరిశీలనలో యున్నదని చెపుతున్నాను. గ్రామాలలో ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఏ విధంగా పనిచేస్తున్నాయో గౌరవసభ్యులందరికి తెలుసు ఫెయిర్ ప్రైస్ షాప్స్ లేకపోతే యిప్పుడున్నటువంటి కో ఆపరేటివ్స్, లేకపోతే మరేదైనా యింకొక ఆర్గనైజేషన్ పెట్టి యివి సక్రమంగా జరిగేటటువంటిది చూడాలి. అది కూడ పరిశీలన చేసి భాగ్యవంతులకు కాదు, పేద వారికి, మధ్యతరగతి కుటుంబాలకు, సర్వీసెస్‌లో ఉండే వారికి, నిర్దుష్ట వేతనంపైన ఆధారపడి జీవితంగడిపేవారు. ఈ సెక్టార్‌కు సంబంధించినవారికి అనుదినం కావలసిన సామాగ్రి అధిక ధరలకు కాకుండా న్యాయమైన ధరలకు, తక్కువ ధరలకు లభించే విధానాన్ని అమలులో పెట్టేదానికి ఈ చర్యలు తీసుకోవాలనే కోరిక యున్నది దాని కొరకు ప్రయత్నం జరుగుతుందని చెపుతున్నాను. ఫెర్టిలైజర్ విషయం ప్రస్తావన చేశారు, మంత్రిగారు చెప్పినారు, నాకు తెలిసినంతవరకు మన రాష్ట్రంలో డిపార్ట్‌మెంటల్ డిపోస్ ద్వారా కోఆపరేటివ్స్ ద్వారా ప్రైవేటు డీలర్స్ద్వారా పంపకం జరిగే టటువంటిది యున్నది మనకు కావలసిన ఫెర్టిలైజర్ యున్నది. స్టాక్స్ కూడ ఎక్కువగా ఉన్నాయి ఇది చాల సంతోషకరమైన విషయం. ఒకప్పుడు చాల తక్కువగా ఉన్న పరిస్థితి ఈ రోజు మనకు కావలసినంత లభిస్తున్నదనే మాట అందరికి విశ్వాసం కలిగేటట్లుగా యున్నది మంచిదే. అయితే దీని యొక్క పంపకం విధానంలో పనిచేసే ఉద్యోగులలో గాని, యితరులలోగాని అన్యాయాలు జరుగుతూ ఉంటే దానిని అరికట్టాలనేది యున్నది. దాని కొరకు ముందుగా ప్రైవేటు డీలర్ దగ్గర తీసుకొనే విధానాన్ని అరికట్టి, స్టాక్స్ ఉన్నట్లయితే గవర్నమెంట్ స్టాక్స్ నుంచి, కోఆపరేటివ్స్ నుంచి తీసుకొని, వాటికి ప్రాధాన్యం యిచ్చి, తరువాత ప్రైవేటు డీలర్ దగ్గర ఉంటే తీసుకోవడం అనే సూచన చేయ డానికి వ్యవసాయశాఖా మాత్యులకు అభ్యంతరం ఉండదు అనుకుంటాను.

కుమారి ఎమ్. కమలమ్మ :—ఫెర్టిలైజర్ గురించి ఆఫీసర్స్ మీద ఆరోపణలు జరిగితే చర్య తీసుకుంటామని అన్నారు. నేను అగ్రికల్చర్ మినిస్టర్‌గారికి అప్లికేషన్ యిచ్చి ఈ ప్రొద్దుకు వారం రోజులు అయిపోయింది. బస్తాకు

రెండున్నర కె జి లు తక్కువచేసి అమ్ముతూ ఉంటే ఆన్ ది స్పాట్ 200 మంది ఎదుట పట్టించాను. పోలీసు ఎంక్వయిరి చేశారు దానిని పూర్తిగా సీల్ చేశారు. వారిని కోర్టులో బెయిల్ మీద వదిలిపెట్టిన తరువాత ప్రభుత్వాన్ని అడిగితే మంత్రిగారు సెక్రటరిగారి దగ్గరకు పోయి మాట్లాడమంటే ఎట్లా సాధ్య మవుతుంది ? నేను మాట్లాడితే బాగా ఉంటుందా, మంత్రిగారు మాట్లాడితే బాగా ఉంటుందా ? మీరే చెప్పాలి ఇది చాల సీరియస్ విషయం అందరికి న్యాయం జరగాలని ఫైనాన్స్ మినిష్టర్ గారు చెప్పుతున్నారు అక్కడ ఉండే స్టాఫ్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు డిస్ట్రిక్టులో వాళ్ళమీద నమ్మకం లేదు ఇమీడియేట్‌గా సర్‌ప్రైజ్ విజిట్ చేసి న్యాయమా కాదా అని తేల్చాల్సిన అవసరం యున్నది ఇది మాత్రం తేలకపోయినట్లయితే ప్రభుత్వం పనిచేయడం లేదని ప్రజలముందు నిర్ధారణ అవుతుంది కాబట్టి అది చూడాల్సిందని మనవి చేస్తున్నాను.

శ్రీ జె చొక్కారావు:—గౌరవ సభ్యురాలు అక్కడ తూకంలో పొరపాటు జరిగిందని కంప్లయింట్ చేయడం, వెంటనే డిస్ట్రిక్ట్ ఎడ్మినిస్ట్రేషన్ కేస్ పెట్టడం, కోర్టులు బెయిల్ ఇవ్వడం జరిగింది. తూకంలో తప్పు జరిగిన దానిపైన చర్య తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యురాలు నాకు చెప్పిన వెంటనే జరిగిన పొరపాటు తక్షణం చర్య తీసుకోవాలని అగ్రికల్చర్ సెక్రటరీతో ఖచ్చితంగా చెప్పాను. జిల్లా కలెక్టరుకు కూడా చెప్పడం జరిగింది. ఎంప్లాయీస్ ఎసోసియేషన్ నుంచి రిప్రెజెంటేషన్ వచ్చింది దానిపై కూడా విచారణ చేయాలని చెప్పడం జరిగింది. ఇంకా చెప్పవలసింది ఏమైనా అగ్రికలర్ సెక్రటరీగారితో చెప్పవలసిందని గౌరవ సభ్యురాలికి చెప్పాను. ఆ రోజున అగ్రికల్చర్ సెక్రటరీగారితో మాట్లాడుతూంటే గౌరసభ్యురాలితో ఇంకా సమాచారం ఏమైనా ఉందా అని అడిగాము. జిల్లా కలెక్టరు నుంచి రిపోర్టు వచ్చిన తరువాత జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ చేయవలసింది చేస్తారు. 11-20 a m.

కుమారి ఎమ్ కమల :—మీసా క్రింద అరెస్టు చేయవలసిందని 70 వేల మందిని రిప్రెజెంట్ చేసే గౌరవ సభ్యురాలు చెబితే అది కాదని కలెక్టరు మీద ఎస్ పి మీద ఆధారపడవలసిన అవసరం ప్రభుత్వానికి ఏమి వుంది ? ప్రజలచేత ఎన్నుకోబడి ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశం తప్ప మరేమీ లేదు అక్కడ అందరిని ట్రాన్స్‌ఫర్ చేశారు. బిడివోను ట్రాన్స్‌ఫర్ చేసి రక్షించాలనే అభిప్రాయంలో ఉన్నారు ఇది నా ప్రిస్టేజి కాదు, ప్రభుత్వం ప్రిస్టేజి అని చెబుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఇది చాలా సిగ్గుచేటు వ్యవహారం. కాంగ్రెస్ సభ్యురాలు చెబితేనే ఈ విధంగా ఉంటే ప్రతిపక్షం చెప్పేది ఏమి వింటారు ? తన వద్దకు వచ్చి చెప్పిన తరువాత మహిళా సభ్యురాలిని సెక్రటరీవద్దకు వెళ్ళవలసిందని మంత్రి ఎందుకు చెప్పాలి ?

శ్రీ పి. రంగారెడ్డి:—నేను ఎక్కువ విషయాలల్లోనికి పోను. విద్యుచ్ఛక్తికి సంబంధించి మంత్రిగారు చెప్పారు. ఎమ్. జి. ఎజెంగన్స్‌లో పెట్టారని చెప్పారు.

**Sri A. Sreeramulu:**— Sir, a very pertinent point has been raised by an hon Member and the Minister attempted to give a reply Can it be stopped half-way in that way, Sir ?

**Mr. Speaker**:— Nobody stopped.

శ్రీ ఎ. శ్రీరాములు:— మంత్రిగారు సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేశారు. కలెక్టర్లదే అంతా ఎడ్మినిస్ట్రేషన్, గౌరవ సభ్యులకు ఏమీ అవకాశం లేనట్లు ఆమె చెప్పారు. దానిపై ఆర్థిక మంత్రిగారైనా సమాధానం చెప్పాలి వ్యవసాయ మంత్రిగారైనా చెప్పాలి. లేకపోతే ముఖ్యమంత్రిగారు ఛాంబరు నుంచి వచ్చి ఐనా సమాధానం చెప్పాలి ఇది కలెక్టర్ల ఎడ్మినిస్ట్రేషనా, సభ్యుల మాటలను అధికారులు ఖాతరుచేస్తున్నారా లేదా అనేది ఆత్మ విమర్శ చేసుకుని చెప్పకపోతే ఎట్లా ?

శ్రీ జె. చొక్కారావు:— దీనిని తమరు పరిశీలించవలసిన అవసరం ఉంది. గౌరవసభ్యురాలు ఇక్కడ చర్చలో మాట్లాడారు. ముఖ్యమంత్రిగారికి కంప్లెయింట్ చేస్తూ ఒక పిటిషను ఇచ్చారు నాకు ఒక కాపీ ఇచ్చారు కారు దిగుతుంటే చెప్పారు. నేను వెంటనే 15 నిముషాలలో చర్య తీసుకోడం జరిగింది. ఎసోసియేషన్ నుంచి ఎంప్లాయికి అన్యాయం జరుగుతోందనిఅంటే తప్పులు జరిగితే ఎవరిని క్షమించడానికి లేదని చెప్పడం జరిగింది. లోబీలలో నన్ను అడిగితే డైరెక్టరుకు కలెక్టరుకు వ్రాయడం జరిగింది బి డి వో ట్రాన్స్‌ఫర్ అనేది వేరు విషయం గౌరవసభ్యురాలు చెప్పినంతమాత్రం చేతనే ఎట్టి విచారణ లేకుండా ఎట్లా చేస్తాం ? మిసా ఎప్పుడు ఉపయోగించాలో ఎక్కడ ఎటువంటి గట్టిచర్య తీసుకోవాలో ప్రభుత్వం నిష్పక్షపాతంగా చేస్తుంది. ఎవరి ఇన్‌ఫ్లూయెన్సులోనికి రావడం సాధ్యంకాదు. ఈ విషయంలో న్యాయం జరిపిస్తామని వ్యవసాయశాఖ పక్షాన మనవిచేస్తూ ఇటువంటి విషయాలలో సభ్యుల నుంచి తమరు రక్షణఇవ్వాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ పి గోవర్ధనరెడ్డి, కుమారి ఎం. కమల ఒకసారి తమ స్థానములలో లేచి మాట్లాడసాగిరి.)

శ్రీ పి రంగారెడ్డి:— ఒక్కమాట చెప్పి ముగిస్తాను. ఇరిగేషన్ పవర్ ప్రాజెక్టుల విషయంలో ప్లాన్ నిధులపై మాత్రమే ఆధారపడితే చాలదని కేంద్రప్రభుత్వంపై వత్తిడిచేసి అదనంగా నిధులు సాధించి వాటిని సత్వరంగా పూర్తిచేయాలనే ఆశ ఉంది. ఇటీవలనే ప్రధానమంత్రిగారు ఇరిగేషను ప్రాజెక్టులు విషయంలో ప్రత్యేకంగా త్వరగా అదనంగా సేద్యానికి పొలం తీసుకురావాలని చర్చలు జరిపినపుడు మన ముఖ్యమంత్రిగారు, ఇరిగేషను మంత్రిగారు ఆ చర్చలలో పాల్గొని చెప్పడం జరిగింది కనీసం 20 కోట్ల రూపాయలయినా అదనంగా లభిస్తాయనే ఆశ ఉంది అది జరుగుతుందనే నమ్మిక ఉంది. ఆ విధంగా అదనపు నిధులు సాధించి ప్రాజెక్టులు పూర్తిచేసుకోవచ్చును. క్రొత్తగా ఇరిగేషను ప్రాజెక్టులు ప్రారంభించడం కంటే ప్రారంభించినవాటిని పూర్తిచేసుకుని తర్వాత క్రొత్తవి తీసుకోవచ్చును. ఆ పద్ధతిపై జరుగుతుందని చెబుతున్నాను. ఈశ్వరీబాయిగారు షెడ్యూల్డు తరగతులవారి గురించి హృదయవిదారకంగా

చెప్పారు. తమరు సమయం ఇస్తే ఇంకా మాట్లాడేవారు ఆలోపల అలసట వచ్చి కూర్చున్నారు. నా సానుభూతిని తెలియచేస్తున్నాను. హరిజనులకు ప్రభుత్వం ఏమి చేస్తున్నదనే విషయమై పూర్తిగా చెప్పాలంటే కొన్ని గంటలు పడుతుంది. హాస్టల్స్ విషయంలోకాని భూములు ఇవ్వడంలోకాని మంచినీటి వసతికి సంబంధించికాని ఎంత సహాయం ప్రభుత్వం చేస్తున్నదో వివరాలు చెప్ప వలసిన పనిలేదు. మీకే తెలుసు. ఆమెకు కూడా తెలుసు కాని ప్రతిపక్షంలో ఉన్నారు కనుక చెప్పారు.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—నేను పల్లెటూళ్ళు స్వయముగా పోయి చూశాను. మంత్రిగారు కూడ వెళ్ళి చూడాలని చెబుతున్నాను. వారికి సదు పాయాలు కలుగచేస్తే సంతోషము. ఏ జిల్లాలో, ఏ తాలూకాలో చేశారో చెప్పమనండి. 11-30 a

శ్రీ పి రంగారెడ్డి :—ఆమెవెంట పోవడము నాకు సంతోషమే. ఆ గ్రామాలు ఏమిటో చూపిస్తే వెళ్ళి చూడడానికి అభ్యంతరము వుండదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నేను ఫిక్స్ చేస్తాను. మంత్రిగారిని నన్ను ఫాలో అవమనండి.

శ్రీ పి. రంగారెడ్డి :—అంతకంటె సంతోషము నాకు ఇంక ఏమివుంటుంది? అట్లాగే గౌరవ సభ్యులు శ్రీనివాసులురెడ్డిగారు ప్రధానమైన ఉక్కు-ఫ్యాక్టరీ, నడికూడి, బీబీనగర్, విజయవాడ థర్మల్ స్టేషను గురించి ప్రస్తావించారు. సభ్యు లకు తెలుసు. ప్రజలకు తెలుసు. ప్రధానమంత్రిగారు వచ్చి పునాదిరాయి వేసిన పెద్ద ప్రాజెక్టులు ఇవి. వీటి విషయములో మనకు సంబంధించినంతవరకు ఎటు వంటి చర్యలు తీసుకొంటున్నదీ అనేకపర్యాయాలు ఈ సభద్వారా అభ్యర్థన చేయడము జరిగింది. భవిష్యత్తులో అవి పూర్తి అవుతాయనే విశ్వాసము వుంది. వారిమీద కావలసిన వత్తిడి తీసుకువచ్చి మన పార్లమెంటు సభ్యులే కాకుండా మనందరము కూడ ప్రయత్నముచేసి సాధిద్దామనే విశ్వాసమును ప్రకటిస్తూ ఈ అప్రాప్రియేషను బిల్లును పాస్ చేయాలని మనవిచేస్తున్నాను.

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 1975 be taken into consideration"

The Motion was adopted.

## CLAUSE 2

Mr Speaker :—The question is:

"That Clause 2 do stand part of the Bill."

The Motion was adopted.

CLAUSE 1, Schedule, Enacting Formula and Long Title.

Mr Speaker :—The question is

"That Clause 1, Schedule, Enacting Formula and long Title o the Bill do stand part of the Bill "

The Motion was adopted Clause1, Schedule enacting formula and long title were added to theBill

Sri P Ranga Reddy —Sir, I beg to move

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 1975 be passed."

Mr Speaker —Motion moved.

The question is

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 1975 be passed "

The Motion was adopted and the Bill was passed

## THE ANDHRA PRADESH GENERAL SALES TAX (AMENDMENT) BILL, 1975.

Sri P Ranga Reddy —Sir, I beg to move,

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1975 be taken into consideration "

Mr. Speaker.—Motion moved

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా, 20 పాయింట్స్ ప్రోగ్రామ్ ప్రకటించబడగానే వెంటనే వచ్చిన ఆర్డినెన్సు ఇది ఇంటర్నల్ సోర్సెస్ పెంచుకో వాలనుకొన్నప్పుడు ఏ శక్తులమీద పన్ను వేస్తే భరించగలరు. ఎవరిపైన వేస్తే భరించలేరు అనే క్రయిటీరియా నిర్ణయించకపోతే మనము అనుకొన్న ఫలితాలు కాక భిన్నమైన ఫలితాలు వస్తాయని మనవిచేస్తున్నాను ఎన్ని పైసలు వేసినా చివరకు వచ్చేటప్పటికి కన్స్యూమర్ దీనిని భరిస్తాడు నిత్యజీవితావసర వస్తువుల పైన ఈ టాక్సేషన్ తక్కువగా వుండాలి. విలాస వస్తువులను అనుభవించే వారి పైన టాక్సేషన్ పెంచినా తప్పులేదు. ఆ దృక్పధమును దృష్టిలో పెట్టుకోక పోతే యిబ్బంది కలుగుతుంది ఒక శాతము మేరకే పెంచుకొంటూ వెళ్లారు. ఇవేజన్ చాల వుందనేది మంత్రిగారు ఒప్పుకొంటారనుకొంటాను. చాల మంది వ్యాపారస్తులు అకౌంట్స్ లేకుండా చేసే పద్ధతి వుంది. దానిని అరికడితే ఇట్లా పెంచుకొనవలసిన అవసరము వుండదు. కేంద్ర ప్రభుత్వము ఆర్డినెన్సును ఇమ్ప్లై చేసినది కనుక ఆటోమెటిక్‌గా మనము అప్లయి చేయాలనుకొనడముకంటె టాక్సేషన్ విషయములోవున్న మెథడ్ గురించి మనందరము కలసి ఆలోచించాలి. ఇవేజన్‌ని అరికడితే పెంచవలసిన అవసరము వుండదు టాక్సేషన్ ఎగకొట్టకుండా ఎట్లా ఆపాలి అనే ప్రయత్నము గత 12 సం,ల నుంచి జరుగుతున్నది. దానికి సొల్యూషన్ లీగల్ డిపార్టుమెంటు కమర్షియల్ టాక్సెస్ డిపార్టుమెంటు చెప్పలేకపోతున్నారు. ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రమునుంచి బెల్లమును ఎగుమతి

చేస్తున్నాము. ఇతర రాష్ట్రాలవారు కొనుక్కొని పోతూవుంటే వారిపైన టాక్స్ వేసే అధికారము మనకులేదు. పండించే వారిమీద వేయడమువల్ల చిక్కులు ఏర్పడుతున్నవి. అట్టులో ప్రొడ్యూసరుపైన టాక్స్ వేయాలని వుంది. రైతుల నుంచి వసూలు చేయడము న్యాయముకాదు. కొనుక్కొనేవారు రైతులనుంచి కొన్నట్లు తీసుకుపోతున్నారు. ప్రతి సం.రం 2,3 కోట్లు ఈ బెల్లం ఎగుమతి ద్వారా నష్టము వస్తున్నది. 1942 నుంచి ఇక్కడ వస్తున్నది. పెద్ద లిటిగేషన్ వచ్చినది మనము పెట్టిన ప్రొవిజనను హైకోర్టు కొట్టివేయడము సుప్రీమ్ కోర్టుకు వెడితే అక్కడ కొట్టివేయడమువల్ల రైతులపైనే పన్ను వేసే పరిస్థితి రావడము, రైతులను చీట్ చేసి రైతే అమ్మినట్లుగా వ్రాయించుకొని ఇతర రాష్ట్రాలవారు పన్నులు ఎగగొట్టడము జరుగుతున్నది. సం.రానికి 4 కోట్ల రూపాయలు సేల్స్ టాక్స్ ఈ ఎగుమతి అయ్యే బెల్లము పైన నష్టము వస్తునది. ఇదివరకు అడ్వైజరీ కమిటీలో చర్చ జరిగింది. కాని సొల్యూషన్ రాలేదు. ఇవేజన్ జరుగుతున్నది దీనిని అరికడితే కొన్ని ఆర్టికల్స్ మీద సేల్స్ టాక్స్ పెంచవలసిన అవసరము వుండదు. మంత్రిగారు ప్రత్యేకమైన ఇంటరెస్ట్ తీసుకోవాలని కోరుతున్నాను. కొబ్బరికాయ పెరిషబుల్ ఆర్టికిల్. మన డిపార్టుమెంటు ఒకసారి నిర్ణయము తీసుకొంటె అది ప్రాక్టికబుల్ అవునా కాదా అనేది ఆలోచించరు. కొబ్బరి బొండాలపైన కూడ సేల్స్ టాక్స్ వసూలు చేస్తున్నారు. కొబ్బరి బొండము 3 రోజులు తరువాత కుళ్ళిపోతుంది దానిపైనకూడ వసూలు చేస్తున్నారు. ఆ డిస్టిన్‌క్షన్‌ని డ్రా చేయడములో డిపార్టుమెంటు ఫెయిల్ అవుతున్నది. ఒక పైసా పెంచామనుకొనవచ్చు. కాని 100 పైసలు కలెక్టుచేస్తే మనకు 30 పైసలు వస్తుంది. 70పైసలు వ్యాపారస్థుడువుచ్చుకొంటున్నాడు. మొత్తముడిపార్టుమెంటుని స్ట్రీమ్‌లైన్ చేయడానికి, టాక్స్ యివేజన్ లేకుండాచేయడానికి స్పెషల్ మెషినరీని క్రియేట్ చేయకపోతే యీ భారమంతా రైతులపైన, కన్‌స్యూమర్‌పైన పడుతుంది. రంగారెడ్డి గారు ఫైనాన్స్ మినిస్టరు అయిన తరువాత యింటర్నల్ సోర్సెస్ ద్వారా ఆదాయము పెరగడానికి కారణము యీ డిపార్టుమెంటుద్వారా జరిగినదే. ఇంతటితో ఆగకుండా యింకా పెంచుకుంటూపోతే భారమంతా కన్‌స్యూమర్‌పైనే పడుతుంది. ఎమర్జెన్సీ. కాని పేదవారిపైన టాక్సులు వేస్తే మేము బలపరుస్తున్నామని అనుకోవద్దు. టాక్స్ యివేజన్‌ని అరికడితే ఎక్కువ ఆదాయము రావడానికి అవకాశము వుంది కనుక ప్రభుత్వ దృక్పథము మారాలని చెబుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ యస్. వెంకటరత్నం (గుంటూరు-2) :—అధ్యక్షా, మన దేశములో ఒక దురభిప్రాయం వుంది. సేల్ టాక్స్ పెంచారు అంటే వ్యాపారస్తులు వారిపైన టాక్సులు పెంచినట్లు గొడవ చేస్తారు. నిజమనుకొంటారు ప్రజలు. ప్రజలను అటు ప్రభుత్వము, యిటు వ్యాపారస్తులు కలిసి చేస్తున్న మోసము. నిత్య జీవితావసర వస్తువులపైన ప్రభుత్వం 1 శాతం పెంచితే వ్యాపారస్తులకు 2, 3 శాతంకంటె మిగులు వుంటుంది. వ్యాపారస్తుల పైన పడదు. వ్యాపారస్తుల పైన వేస్తున్నాము, మీకు ఏమికష్టం అనే దురభిప్రాయమును ప్రభుత్వం ప్రజలలో

వ్యాపింపచేస్తున్నారు. కేంద్రప్రభుత్వం చేసినది కనుక మనం కూడ చేయాలనే ఉద్దేశ్యం స్టేట్ మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో తెలియచేశారు. కేంద్రప్రభుత్వం చేసినంతమాత్రాన మనం చేయవలసిన అవసరం లేదు అది మెండేటరీ ఏమీ కాదు. ఇప్పటికే సేల్స్ టాక్స్ మన రాష్ట్రములో ఎక్కువ వుంది. ఇంకా హెచ్చుగా వేయవలసిన అవసరం లేదు. ఎమర్జెన్సీ వచ్చిన తరువాత ధరలు చాల తగ్గినవని రేడియోలోను, మనకు వార్తలు అందే సదుపాయాలన్నింటిలోను చెబుతున్నారు యాక్చువల్‌గా తగ్గినవో లేదో ప్రజలకు తెలుసు. కాస్తోకూస్తో తగ్గితే కొబ్బరినూనె ధర తగ్గినది. అది కూడ ఎమర్జెన్సీవల్ల తగ్గినది అనుకుంటే మనం మోసం చేసినట్లే. అటువంటి కొబ్బరినూనె పైన టాక్స్ వేశారు. పొరపాటున తగ్గినది. తగ్గడానికి వీలులేదని చెబుతున్నారన్నమాట 3 షెడ్యూల్స్‌లో యీ ఆర్టికల్స్ మీద టాక్స్ వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ఆ 3 ఆర్టికల్స్ ఏమిటో మనముందు పెట్టలేదు. స్టేటుమెంటు అఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో 3 కేటగిరిస్ కాటన్, కాటన్ యారన్, గ్రౌండ్‌నట్ ఆయిల్, కోకోనట్స్ విషయం ఇచ్చారు. కోకోనట్ ఆయిల్, గ్రౌండ్‌నట్ ఆయిల్, కోకోనట్స్ సామాన్యంగా ప్రతివారు వుపయోగించే ఆర్టికల్స్. సామాన్య ప్రజలపైన పడుతుంది ఒకప్రక్క స్మగ్లర్స్‌ని పట్టుకొంటున్నాము బ్లాక్‌మార్కెటీర్లను పట్టుకొంటున్నాము గుప్త ధనాన్ని బయటకు తీస్తున్నాము అని చెబుతూ మరొక ప్రక్క యిట్లా టాక్స్ వేయడమంటే ప్రజలకు వుపయోగపడేది కాదు. ఇప్పుడు వున్న టాక్స్‌నే వసూలు చేసుకొనలేకుండా వున్నాము. పెద్ద సినిమా హాల్స్‌లో, పెద్ద హోటల్స్‌లో. లగ్జరీ ఎపార్టుమెంట్సులో అనేకరకాలుగా యివేజన్ జరుగుతున్నది. ఉపయోగించుకొనేవారు పెద్దవారు కనుక వారికి వారికి లావాదేవీలు వుంటాయి పెద్దవారు వస్తే సినిమా హాల్స్‌లో ఫ్రీగా విడిచిపెడతారు. హోటల్‌కు వస్తే ఫ్రీగా ఫీడ్ చేయాలి. గెస్టు హౌస్‌కి వస్తే అక్కడ రెంట్ వసూలు చేసేది లేదు ఈ రకంగా చేసి తప్పించుకొంటున్నారు గేట్లుపెట్టినా టాక్స్ యివేజన్ జరుగుతున్నది లారీ ఆపాలని పెట్టారు. ఏమిజరుగుతున్నదో మనకు తెలుసు. ఒక్కొక్కలారీకి 50 రూపాయలు ఇస్తే ఎన్ని లారీలు అయినా దాటి వెళ్లవచ్చు రాష్ట్రంలో తిరగవచ్చు రాష్ట్రం బయట తిరగవచ్చు. సరియైన చెక్ లేదు సి. టి. ఓ. వున్నారు. డెప్యూటీ కమీషనర్ వున్నారు. ఇనస్పెక్ట్ చేస్తున్నారనవచ్చు. కాని వారు ఎవరిని పట్టుకొంటున్నారంటే ఏదో 10 శేర్లు బియ్యం కిల్ మీద తీసుకువెడుతూ వుంటే, తట్టలో కొబ్బరినూనే తీసుకువెడుతూ వుంటే పట్టుకొంటున్నారు. ప్రభుత్వమును విమర్శ చేసే పద్ధతి కాదు. టాక్స్ ఇవేజన్ జరిగేచోట జరగకుండా, వసూలు చేసే పద్ధతిని మెరుగు పరచే పద్ధతిలో వసూలు చేయాలి. అట్లా వసూలు చేస్తే అనేక లక్షల ఆదాయం ఎక్కువ వస్తుంది. దానివల్ల పేదవారిపైన టాక్స్ పడే అవకాశం తగ్గుతుంది. పేద ప్రజలు సంతోషిస్తారని మనవి చేస్తున్నాను

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ) :—అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తున్నాను. సేల్స్ టాక్స్ రూపాయకు పైసాతో మొదలుపెట్టినది ఇప్పటికి విపరీతముగా

పెంచబడినది. పెరిగిన దానివల్ల నాకు ఆక్షేపణ లేదు సేల్స్ టాక్స్ అనేది కన్స్యూమర్ నుంచి వ్యాపారస్తుడు వసూలు చేసి ప్రభుత్వానికి కడతాడు. వ్యాపారస్తులు వసూలు చేసేది సక్రమంగా ప్రభుత్వానికి కట్టకుండా తప్పుడు లెక్కలు వ్రాసి డిపార్టుమెంటు వుద్యోగులతో లాలూచీ పడుటవల్ల ప్రభుత్వానికి రావలసిన ఆదాయము రావడంలేదు కొన్ని లక్షల రూపాయల టాక్స్ వ్యాపారస్తులు ఎగవేయడం జరుగుతున్నది డిపార్టుమెంటు వుద్యోగులు వుద్యోగంలో చేరేటపుడు వారి ఆస్థి ఎంత, వుద్యోగం నుంచి బయటకు వచ్చేటపుడు వారి ఆదాయం ఎంత అనే అజమాయిషీ వుండవలసిన అవసరం వుంది. కొన్ని లక్షలు సంపాదించిన ఆఫీసర్లు మా దృష్టిలో వున్నారు. సరియైన చర్య తీసుకుంటే ఈ లంచగొండితనం బట్టబయలు అవుతుంది ఎంటర్టెయిన్మెంటు టాక్స్ వుంది. ఇదివరకు డిస్ట్రిబ్యూటర్స్ రిప్రజెంటేటివ్స్‌ని పంపి, వారి నిఘాతో టికెట్స్ అమ్ముతూ వుండేవారు. ఇప్పుడు కంట్రాక్ట్ బేసిస్ మీద పిక్చర్స్ యిచ్చుటవల్ల 50 శాతం టిక్కెట్స్ లెక్కలోకి వచ్చుట లేదు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రావడంలేదు ఇట్లా పెంచుటకంటె నికరముగా ప్రభుత్వానికి రావలసిన ఆదాయమును రాబట్టేదానికి కృషి చేస్తే, గట్టి చర్యలు తీసుకుంటే ఆదాయం పెరుగుతుంది. లంచగొండి వుద్యోగులపైన చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ విధంగా చర్య తీసుకొంటే సేల్స్ టాక్స్ వల్ల వచ్చే ఆదాయం రెండింతలు పెరుగుతుంది ఆర్థిక మంత్రిగారు గట్టి చర్య తీసుకొని సక్రమంగా ఆదాయం వచ్చేటట్లు చేస్తారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. హెచ్. పరశురాం నాయుడు (పార్వతీపురం).—అధ్యక్షా అడిగిన డబ్బు అంతా ఇవ్వడం అచారం అయింది. ఎంత అడిగినా తప్పనిసరిగా ఇస్తూ వుంటాము. ఒక్క పైసా ఎక్కువ చేశారంటే ఎన్నో కోట్లు ఎక్కువగా చేసినట్లు చాలామంది ఎక్సుపర్ట్సు వ్యవసాయదారులపై చాలా తక్కువ పన్ను వుంది, ఇంకా ఎక్కువ చేయాలి అనే చెబుతూ వుంటారు సేల్సుటాక్సు ఎవరు చెల్లిస్తున్నారు? ఆర్థిక మంత్రి కేంద్ర మంత్రితో ఈ విషయంలో ఎక్కువ ఎవరు చెల్లిస్తున్నారో చర్చిస్తే తెలుస్తుంది. 11-50 a.m.

అధ్యక్షా, నేను ఒక విషయం చెప్పాలని ఈ అవకాశం తీసుకున్నాను పన్నుల వసూళ్ల విషయంలో చాలా లోపాలు వున్నాయి. ఇప్పుడు వున్నదే ఖచ్చితంగా వసూలు చేస్తే ఇంకా మూడు రెట్లు రావడానికి అవకాశం వుంది. నిన్ననే సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఒకటి వచ్చింది వసూలు చేయటానికి వీలులేని పన్ను, వసూలు చేయతగని పన్ను వసూలు చేశారు. వసూలు చేసే అధికారం వున్నదానికంటే ఎక్కువ చేశారు. ఆ రెంటిని వాపసుకు దావా వేస్తే అది పనికిరాదని కోర్టు కొట్టేసింది. వారు వసూలు చేస్తున్నారు. ప్రజల డబ్బు పోతున్నది. వసూలు చేసే విధానంలో చాలా లోపాలు వున్నాయి నేను ఇదివరకు ఎన్నోసార్లు చెప్పాను. దానిని ఫైనాన్స్ మినిష్టరుగారు. ట్రాన్స్‌పోర్టు మినిష్టరుగారు అంగీకరించారు, లారీ ట్రాన్స్‌పోర్టు ద్వారా పంపించి ఎకౌంటు కాకుండా తప్పించుకొంటున్నారు. లారీ ట్రాన్స్ పోర్టును నేషనలైజ్ చేసే అభిప్రాయం వున్నట్లు

కన్పిస్తున్నది. దానిని అమలు చేస్తే పన్ను వసూలు సక్రమంగా జరగటానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. నేనొక విషయం మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో జ్యూట్ వ్యాపారం వుంది రాష్ట్రంలో విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో చాలా ఎక్కువగా జ్యూట్ పండుతుంది ఇందులో చాలా పన్ను ఎగవేత జరుగుతున్నది. గ్రామాలలో కొన్నది పట్టణాలకు వస్తుంది పట్టణంలో 30 మంది వర్తకులు వుంటే అందులో 20 మంది మార్వాడీలు వుంటారు. మిగిలిన పది మంది వారి క్రింద పని చేసేవారు వుంటారు ఆ 30 మందికి వచ్చిన సరుకుకు ఎకౌంట్ వుండదు. డైరెక్టుగా రైతు నుండి కొని కంపెనీలకు అమ్ముకుంటు న్నారు ఇక్కడ పెద్ద ఫ్రాడ్ జరుగుతున్నది పార్వతీపురం నుండి సంవత్సరానికి 4 లక్షల బేళ్ల జ్యూట్ ఎగుమతి అవుతుంది ఎకౌంట్ లేకపోవడం వల్ల అన్ ఎకౌంట్‌గా రైతుల నుండి బేలుకు ఏడు రూపాయలు కాజేస్తున్నారు. తూకానికి ఇంత, దానికి ఇంత, దీనికి ఇంత అని చెప్పి తగ్గించి ఇస్తున్నారు. లెజిటిమేట్‌గా కళాసీలకు కట్టవలసిన డబ్బు రూపాయి సలభై పైసలు పోనూ మిగిలిన అయిదు రూపాయల అరవై పైసలు వారు తీసుకుంటున్నారు ఈ విధంగా రైతుకు నష్టం కలుగుతున్నది. ప్రభుత్వానికి రావలసిన సొమ్ము రావడం లేదు అక్కడ సేల్స్ టాక్సు ఆఫీసర్లు, ఇన్‌కమ్ టాక్సు ఆఫీసర్స్ వున్నా ఇది బహిరంగంగా జరుగుతున్నది. ప్రభుత్వానికి రావలసిన డబ్బు రాకుండా పోతున్నదంటే అక్కడున్న ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తున్నదని అడుగుతున్నాను. రంగారెడ్డిగారి వంటి దక్షులు ఎడ్మనిస్ట్రేటర్‌గా వుంటున్నప్పుడుకూడా ఇటువంటివి జరుగుతున్నాయంటే బహుశా ఇటువంటివి వారి నోటీసుకు రాకపోయి వుండవచ్చు. వారి నోటీసుకు ప్రత్యేకంగా ఈ విషయం తీసుకురావాలనే ఈ అవకాశం తీసుకున్నాను వారు దీని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మనకు రావలసిన సొమ్ము వసూలు చేసే చర్యలు తీసుకొంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగదాస్ —అధ్యక్షా, సేల్స్‌టాక్సు హెచ్చింపు ఒక్క పైసా చొప్పున కొన్ని వస్తువుల మీద మాత్రమే చేశారు దానివల్ల దాదాపు కొన్ని రూపాయలుప్రభుత్వానికివస్తుందని స్పష్టమవుతున్నది కానిప్రజాసామాన్యంఉపయోగించే బొగ్గు, వేరుసెనగ నూనె, నువ్వులు, కొంకాయ, ఆముదాలు, పత్తివిత్తనాలు పత్తి,తోళ్ళు, చింతపండు వీటిపై పన్ను పెరుగుతున్నది వెస్ట్ బెంగాల్‌లో ఉప్పు మీద పన్ను వేసినట్లు విన్నాము. ఇక్కడ ఆ పన్నును ఎందుకు మినహాయించారో తెలియదు. ఆ ఘనత కూడ ఈ ప్రభుత్వం తీసుకుంటే బాగుంటుంది. ఈ విధంగా సంవత్సరానికి రెండు మూడు సార్లు శాసనసభ జరిగినా జరగకపోయినా సేల్స్ టాక్సు హెచ్చింపు జరుగుతూనే వుంటున్నది. ఉదాహరణకు చెబుతాను ఒక టైర్ విలువ ఈ రోజు 2 వేల రూపాయలు వుంటే 60 రూపాయలు సేల్సు టాక్సు చెల్లించవలసివుండగా ఇప్పుడు అదనంగా 20 రూపాయలు చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. అయినా పెంచినడబ్బుఅంతా, వసూలు చేయాల్సినడబ్బుఅంతా ప్రభుత్వానికి చేరుతున్నదా అంటే అదీ నమ్మకం లేకుండా వుంది. ఆది కూడా ప్రభుత్వానికి

తెలుసు. ఈ లీకేజ్‌ని ఆపటానికి అనేక సార్లు ఈ ఎసంబ్లిలో మాట్లాడాము. దానికి మార్గాలు చూపండి అని మంత్రులు అడిగారు కూడా మేము కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేశాము. కాని చేసిన సూచనలు సూచనలుగానే వున్నాయి కాని వాటిని ఏ మంత్రిగాని, ఏ అధికారికాని పట్టించుకున్న పాపాన పోలేదు. దుర దృష్టవశాత్తూ మీరు వేసే పన్ను ఎంత భారంగా వున్నప్పటికీ ప్రజలు భరించక తప్పటం లేదు. పోనీ రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగపడుతుందిలే అని అనుకుందామన్నా ఆ సొమ్ము ప్రభుత్వ ఖజానాలోకి పోవడంలేదు ఎక్కువ భాగం అధికారుల జేబుల్లోకి పోతున్నది (Dr Mrs. Fatimunnisa Begum in the Chair) బహిరంగ నిదర్శనాలు అనేకము వున్నవి 12-00 noon హైదరాబాదు సిటి గురించి చెప్పాలంటే ఒక్కొక్క షావ్‌కు సైకిల్, మోటారు సైకిలు, లేక కారులలో వెళ్ళి ఎవరినుండి అయితే టాక్సెస్ రావాలో వారి వద్దకు వెళ్ళి వారి నుండి మామూళ్లు వసూలు చేసుకొని వెళ్ళిపోతూ వుంటారు. వారు చెప్పిన ప్రకారం, ఒక ఖాతా, రెండు ఖాతాలు, మూడు ఖాతాలు, ఎన్ని వుంటాయో తెలియదు గాని నేను ఒక పర్యాయం ఒక అంగట్లో కూర్చున్నప్పుడు ఒక అధికారి వచ్చాడు. సాయంత్రం అయిదారు గంటల సమయం. వచ్చి కూర్చున్నాడు ఘరానాగా, ఆయన కూర్చున్న తరువాత షావ్ కీపరు లేచి బయటకు వెళ్ళాడు, యీయన వెళ్ళాడు. మళ్ళీ ఆయన వచ్చాడు, మళ్ళీ వెళ్ళాడు, ఏదో ముట్టచెప్పాడు, యీ భాగోతం ఏమిటీ అంటే చెప్పాడు, వీళ్ళు మాకు మగలు, వీరిని తృప్తి పరిస్తేనేగాని మేము వ్యాపారం చేసుకోలేము వారిని తృప్తి పరచకపోతే మా పని హుళక్కి, వారు విధించినట్లు వేల రూపాయలు చెల్లించవలసి వస్తుంది. వారిని తృప్తి పరిస్తేనే మేము బ్రతుకగలము. ఇంత విచ్చలవిడిగా జరుగుతున్నటువంటి వ్యవహారం మీ విజిలెన్సు పార్టీస్, సి. ఐ డీ లు ఎవరి మీద వున్నారు? ఎవరైనా ఖర్మం జాలక ఏ మంత్రిని అయినా విమర్శిస్తే వారిని మిసా క్రింద అరెస్టు చేస్తారు ఇందిరా గాంధీ పేరు పెట్టి ఎవరైనా మాట్లాడితే వారిని లోపల పెడుతారు.

శ్రీ జె వెంగళరావు :—ఎక్కడ లోపల పెట్టాము. ఎవరిని పెట్టాము?

శ్రీ కె రంగదాసు :—మీరు గాదు. మీ అధికారుల సంగతి చెబుతున్నాను. నిజంగా గుమ్మి క్రింద పందికొక్కులుల్లాగా బలుస్తూ ప్రజల క్షేమాన్ని అపహరిస్తూ ఘరానా దొంగలుగా చలామణి అవుతున్న వారి విషయములో ప్రభుత్వం ఉదాసీనత ఎందుకు వహిస్తుందో అర్థం కావడం లేదు. నిజంగా ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు గట్టిగా వున్నారు. వారి మీద తగిన గట్టి చర్యలు తీసుకుంటామంటారు. వారు సదుద్దేశముతో చేస్తారు ఈ ప్రకటనలు అన్ని, అయినాఎక్కడ యీ లోపం వుంది? త్వరగా వారిపుద్దేశాలు నెరవేర్చడం ఎలా అన్నసంగతి మళ్ళీ పునరాలోచించాలని ముఖ్యమంత్రిగారిని ఆర్థిక మంత్రిగారినికోరుతున్నాను. సేల్స్ టాక్స్‌లో 60 నుండి 70 శాతం వరకు లీకేజ్ వుంది. 30,40 శాతం మాత్రం ప్రభుత్వానికి వస్తుంది. మిగతాది అధికారులు కాజేస్తున్నారు లారీస్‌టుగెదర్ కమ్యూనల్ క్యాష్ బిల్స్ లేకుండా వచ్చి జీరోగా విక్రయం అయిపోతున్నాయి.

ప్రభుత్వానికి వేల రూపాయల టాక్స్ రావలసివుంటే నాలుగైదు వందల లంచంతో రాకుండా పోతున్నది. ఈ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. నిజంగా నిజాయితీ గల అధికారులను ఏరి గంజుల్లో పెట్టండి, నేను చెప్పేది నిజమా అబద్దమా అనేది తేలుతుంది ప్రతి దుకాణంవద్ద జరుగుతున్నటువంటి భోగట్టా, వాటిని పట్టుకోవాలి, అప్పుడే ఏదైనా ప్రభుత్వానికి టాక్స్ వస్తుంది, ప్రజలకు ఉపయోగపడుతుంది. అంతేగాని మీరు టాక్స్ పెంచుతూపోతూవుంటే లంచాలు పెరగడానికి ఆస్కారం వుంటుందిగాని ప్రభుత్వానికి ఆదాయం రాని పరిస్థితి వుంటుంది ఈ విషయములో ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టరుగారు ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి ఇంతకుముందు వేసినటువంటి కమర్షియల్ టాక్సెస్ మీద ఫల వృక్షాలకు సంబంధించి తోటల మీద ఎకరా ఒక్కంటికి రు 15 లు ప్లస్ లోకల్ ఫండు వసూలు చేయడం జరిగింది ఈనాడు వాణిజ్య పంటలకుకూడా అదే జరుగుతుంది, యీ రూపకంగా ఒక పంట పండించే రైతు దాదాపు లోకల్ ఫండును కలుపుకొని 37 న్నర రూపాయలు ఎకరాకు చెల్లించాలి. ఆ విధంగానే వేరుసెనగ, నువ్వులు, ఆముదాలు వీటి మీద మళ్లీ మీరు విధించే హెచ్చు సేల్స్‌టాక్స్ భరించవలసిన అవసరం ఏర్పడుతుంది. అమ్మివేసిన తరువాత మళ్లీ వాటిమీద కొనేవాడు చూచుకుంటాడు, వాడే భరిస్తాడు అంటారు, రైతు మార్కెటుకు తీసుకువెళ్లి అమ్మిన తరువాత సక్రమంగా సేల్స్‌టాక్స్ చెల్లించవలసి వుంటుంది రైతునుండి కొనుగోలు చేసినప్పుడు సరైన రసీదులు యిస్తున్నారా అనేది ప్రతి రైతు తెలుసుకోవడం కష్టం. మార్కెటులో మామూలు మానవుడు నూనె ఖరీదు చేయాలంటే విధిగా టాక్స్ చెల్లించవలసి వుంటుంది, అది ఏ పెద్దవారో భరిస్తారనే విషయం గాదు ఇందులో చూపించిన వస్తువులను పెద్దవారు చాలా తక్కువగా భరిస్తారు, చిన్నవారే ఎక్కువగా ఖరీదు చేసే వస్తువులు యివి వీటి విషయములో పన్నులు పెంచుకుంటూ పోతూవుంటే కష్టం. ఒక సంవత్సరములో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, బడ్జెటు ఆలోచించి ఏదో ఒక నిర్దుష్టమైన రూపం తెల్చి తరువాత నిర్ణయం చేస్తే బాగుంటుంది. ప్రతి అసెంబ్లీ సెషనులో యీ విధంగా టాక్స్ పెంచడం, అసెంబ్లీ సెషను లేనప్పుడు ఆర్డినెన్స్ ద్వారా పెంచి తరువాత రాటిఫై చేయమనడం మంచిపద్ధతి కాదు ముఖ్యమంత్రిగారు కొత్త పన్నులు వేయను అంటున్నారు. కాని ఒకసారి వేయడం లేదు, అప్పుడు కొంత అప్పుడు కొంత ఏదో రూపంలో వేస్తూ పన్నులుమాత్రం అనుకున్న దానికంటే చాలా హెచ్చుగా వేస్తున్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడింది, పన్నులు పెంచారు, కనీసం ప్రభుత్వం యికమీదట వచ్చే బడ్జెటు సెషనువరకు ఎలాంటి పన్నులు హెచ్చించకుండా చూస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి .—అధ్యక్షా, చాలా విచారకరంగా చెప్పవలసి వుంటుంది. మొన్న మార్చిలోనే పెంచారు, యీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇందిరా గాంధీ ప్రభుత్వానికి యిక వేరే పనులు లేవా? టాక్స్ పెంచేదానికంటే ఏదైనా మంచిపని చేయండి, ప్రజలలో మంచిపేరు తెచ్చుకోండి. మొన్న మార్చిలో పెంచారు, మూడు నాలుగు నెలలుకూడా కాలేదు. ఎప్పుడూ పెంచడమేగాని ఒకసారి దించామన్న సంగతే లేదు, యీ విధంగా ప్రజలపైన భారం మోపడం

మంచిదికాదు. హోల్ సేల్ వాడికి నష్టంలేదు, రీటెల్ వాడికి నష్టంలేదు కంజ్యూమర్ మీదపడుతుంది మనవద్దవున్న మినిష్టర్లకు బాగాపంటలువస్తవి, వారికికొనే అవసరం పడదు. మాలాంటివారికి కష్టం ఈ విధంగా పెంచుకుంటూపోతే ఎట్లా అని అడుగుతున్నాను ఈ సేల్స్‌టాక్స్‌డిపార్ట్‌మెంటుకరప్టుడిపార్ట్‌మెంటు. నేనుఎప్పుడూచెబుతూ వుంటాను. ఒక్కొక్క అధికారి లక్షల రూపాయలు ఖరీదుచేసే బిల్డింగు కట్టాడు, ఎక్కడినుండి వచ్చింది డబ్బు ? వారి మీద మీరు ఏమి చర్యలు తీసుకున్నారు ? అలాంటివారిని ఎంతమందిని మిసా క్రింద అరెస్టు చేశారు ? ఒక పొలిటిషియన్ యిది అన్యాయంగా వుంది అని అంటే బిహాండ్ ది బార్స్ పెడుతారు దేశములో పెద్ద పెద్ద లీడర్స్‌ను కట్టివేశారు అంటే వారు ఏమి క్రైం చేశారు జైలుకు పోవడానికి ? పట్టపగలు లూట్ చేసేవారిని ఎందుకు పట్టుకోవడంలేదు ? పేదవారిపైన యింత పన్ను వేయడం దేనికి ? పేదలు తినే చింతపండుమీద వేశారు, బీదవాడు పచ్చిపులుసు మెతుకులు తింటాడు, చింతపండు, కారం, ఉప్పు కలిపి పచ్చిపులుసు పిసుక్కొని తినడానికికూడా లేకుండా చేస్తే ఎట్లా? 20పాయింట్సు ప్రోగ్రాం అని తీసుకువచ్చారు పేదవాడికి ఏమి లాభం చేస్తున్నారు ? వాడి కడుపు కొడుతున్నారు. ఇక్కడ 5 రూపాయలు పెంచితే అక్కడ వది రూపాయలు పెరుగుతాయి. ఒక పైసా పెంచినా కోట్ల రూపాయలు అవుతుంది, యీ విధంగా లూట్ చేస్తారా అని అడుగుతున్నాను.

మనకు స్వాతంత్రం వచ్చే ముందు బ్రిటిషువారి గురించిచేసిన స్పీచెస్ చూస్తే 12-10 p.m. విచిత్రంగా ఉంటుంది. బ్రిటిషువారు ఎప్పుడో రక్తం త్రాగేరు అంటే మీరు పట్టపగలే పేదల రక్తం త్రాగుతున్నారు. పేదలను దోచేస్తున్నారు. ఏదైనా హోటలుకు సేల్సు టాక్సు ఆఫీసర్సు వెడితే అక్కడ ఫ్రీ. షాప్పుకు వెడితే అక్కడ సారీస్ ఫ్రీ. ఈ ఆఫీసర్సు లెక్కల తనికికి వెళ్ళి ఇన్ని పైసలు తక్కువ చేస్తే ఇన్ని పైసలు మాకు ఇవ్వాలని డిమాండు చేస్తారు ఈ పరిస్థితి చక్కదిద్దలేక పోతున్నారు మీరు. బీడి త్రాగే వాడిపైన టాక్సు, మురికి బట్టలు ఉతుక్కునె సబ్బుపైన టాక్సు వేస్తున్నారు. ఇది పేదలకు మీరు చేసే సహాయం అంటారా ? ఇంత సహాయం పేదలకు చేస్తున్నాము ఆ సంగతి ఈశ్వరిబాయికి తెలుసు అంటారు. పేదలు త్రాగె చార్మినారు సిగరెట్లు పైన, వాడుకునె బెల్లముపైన కట్టుకునె బట్టలపైన టాక్సు వేస్తున్నారు. పేదలు మిమ్మ్ము క్షమిస్తారా అని అడుగుతున్నామ. మీరు పేదలు అమాయకులు కాబట్టి ఒక పైసా మాత్రం వేస్తున్నామని చెబుతారు ఈ ఒక్కొక్క పైస కొన్ని కోట్ల రూపాయలకు టాక్సు పెరుగుతుంది ఇప్పుడైనా ఈ 20 పాయింటు ప్రోగ్రాములో అయినా ఈ టాక్సులు లేకుండా పేదలకు సదుపాయం చేయండి చింతపండుపైన టాక్సు వేస్తారా ఎప్పటినుంచోవున్న చింతచెట్టునుంచి తెచ్చుకున్న చింతపండుపైన టాక్సు వేస్తున్నారు. గాంధిగారు చేసిన ఉప్పు సత్యాగ్రహం విషయం మరచి ఉప్పుపైన టాక్సు వేస్తున్నారు. ఒక నీతి నిజాయితి లేకుండా చేస్తున్నారు. ఈ మధ్య ఒక హోటలులో సరోవరు ఏమోఏదో హోటలులో మాడిన దోసె తెచ్చి సర్వ్‌చేస్తే ఇదేమి దోశ ఇందిరా గాంధి లాగ ఉందని అంటే ఆ వ్యక్తిని పోలీసులువచ్చి చితుక కొట్టారు. ఎవరైనా ముఖ్యమంత్రినిగాని మేముకాని ఏమైనా అంటే పోలీసులు వస్తారు వారికి ఇంత

పవరు ఎవరు ఇచ్చారు? ముఖ్యమంత్రి గారే ఇచ్చి వుండాలి. డెమక్రిసిలో అందరకూ మాట్లాడె హక్కు ఉంది. ఏమైనా అంటే జైలులో పెడితే ఎలాగ? పిల్లలుగలవారి గతి ఏమి? చిన్నవారిపైన టాక్సు తీసేయ్యాలి ఏమైనా లారి పోతుంటే పట్టుకుంటే ప్రెస్‌వారు ఎంతగానో వ్రాస్తారు. అపోజిషన్‌వారు ఏమైనా మాట్లాడితే అసలు వ్రాయరు ఆ పేపరు వార్తలు చూస్తుంటే వాంతి వస్తున్నట్లుగా ఉంటుంది. పనిలేకుండా ఏమో వ్రాస్తూంటారు చెక్ పోస్టులో పది లారీలు ఉంటే అంతా కాజేసి ఒక లారీ పట్టుకున్నట్లు వ్రాస్తారు అవన్ని వదలిపెట్టి పేదలపైన భారం వేయవద్దు. వారినుంచి మనకు వోట్సు కావాలి. తరువాత సినిమా హాలులో సేల్సు టాక్సు వారికి కుటుంబాలతో సహా ఫ్రీ. పోలీసు వారికి సినిమా ఫ్రీ. ఈ విషయం ఆర్థిక మంత్రిగారికి తెలియదా? ఆర్థిక మంత్రిగారు మారు వేషంతో ఒకసారి వెళ్ళిచూస్తే ఎంత మంది సేల్సు టాక్సు వారు ఫ్రీగా సినిమాలు చూస్తున్నారో తెలుస్తుంది. ఎంటర టైన్‌మెంటు టాక్సు వేస్తారు ఎక్స్‌ట్రాగా సీట్సు కేటాయిస్తారు ఈ ఆఫీసర్సు కూర్చోవడానికి. ఇవన్నీ బయటకు చెప్పే వీలులేదు, అన్యాయం అనడానికి వీలుకాదు ఏమైనా అంటే బిహైండ్ ది బార్ అంటారు. ఇవన్నీ ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ యం. వెంకటయ్య (కొడంగల్):— అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన సేల్సు టాక్సు అమెండుమెంటు చట్టమును బలపరుస్తున్నాను. చాలా మంది సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పారు సేల్సు టాక్సు డిపార్టుమెంటులో వున్న అవకతవకలు, అధికారులు చేస్తున్న అవకతవకలు రూపుమాపె విషయంలో ప్రభుత్వ విధానం మార్చవలసిన అవసరం ఎంతయినా ఉంది. కేవలం పరస్పర నిందా రోపణలతో మాట్లాడితే ఈ టాక్సు ఎగకొట్టడం మాన్పించలేము. ప్రభుత్వ ముకు వచ్చే ఆదాయం అభివృద్ధి చేయడం కూడా సాధ్యంకాదు. ఇదివరకు శ్రీ యం టి రాజుగారు ఫస్ట్ మెంబరుగా ఉన్నప్పుడు వ్యాపారస్థులతోను, అధికారులతోను, అనధికారులతోను ఒక సమావేశము ఏర్పాటుచేసి ఈ చట్టం అమలులో ఉన్న ఇబ్బందుల గురించి అడిగారు. అక్కడ జరిగిన చర్చలలో ఏ అధికారులు సరైన సమాధానాలు చెప్పలేకపోయినారు. కొన్ని సందర్భాలలో ఈ పన్ను లాస్ట్ సేల్ ఫస్టు సేల్ పైన వున్నాయి కొన్ని సందర్భాలలో ఫస్ట్ పర్చేజ్ పైన అన్నారు. ఎవరికి అర్థంకాలేదు. ఈ పన్నుల విషయంలో చాలా వస్తువులు స్టీల్ అంటారు. ఒక విధంగా 4 పైసలు ఉంటే పది పైసలు చేసి స్టీల్ అంటారు. ఈ విషయం గురించి అడిగితే అధికారులు సమాధానం చెప్పలేకపోయినారు. ఈ చట్టం రూపొందించడములో తికమకలు, అంచగొండి తనము. టాక్సు ఎగగొట్టె విధానం ఉంది కాబట్టి శ్రీ రంగారెడ్డిగారు ఇవన్నీ అర్థం చేసుకుని అధికారులతోను, వ్యాపారస్థులతోను, అనధికారులతోను ఒక సమావేశం ఏర్పాటుచేసి ఈ విషయాలు సమగ్రంగా చర్చించి ఎక్కడెక్కడ ఏ ఏ మార్పులు చేయాలో ఆ మార్పులు చేసి టాక్సు ఎవేజను ఉండకుండా చేయాలి. ఇప్పుడు పై బిల్లు ద్వారా వ్యాపారస్థులు ముద్రలు ఎక్కడైనా వేయవచ్చు. వ్యాపారస్థులు సరుకులు తీసుకొని వెళ్లాలంటే డిపార్టుమెంటుకు ఆదాయం రాకుండా ఉన్నందువలన చాలా అవకతవకలు జరిగే అవకాశం ఉంది. ఇటువంటి వాటికి

అవకాశం లేకుండా చేయాలంటే డి.సి.టి ఒలు సి.టి.ఒలు అథారిటీస్‌గా ఉన్నారు కాబట్టి వారు సీరియల్‌గా ఇవి ఇస్యూ చేసే అవకాశం ఉండాలి. వెహికిల్ నంబర్సు నోటు చేసుకొని వాటి ద్వారా మూవ్ చేసే అవకాశం ఉండాలి అలాగ అయితే లంచగొండితనముకు ఆస్కారం ఉండదు. వ్యాపారస్థులు లంచం ఇచ్చే పరిస్థితి వారికి ఉంటే టాక్సు ఎగకొట్టె పరిస్థితికూడా ఉంటుంది. కాబట్టి ఆర్థిక మంత్రిగారు ఒక సబ్ కమిటి వేసి వారి సలహాలు తీసుకొని మార్పులు చేస్తారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం):—అధ్యక్షా, ఈ సేల్సుటాక్సు ద్వారా ప్రభుత్వానికి కొంత డబ్బు రావడం అవసరం అందువల్ల ప్రజలు చెల్లించవలసిందే. కాని ఏ డబ్బు అయితే ప్రజలు ప్రభుత్వానికి ఉపయోగపడుతుందని చెల్లిస్తారో అది సద్వినియోగం అవుతున్నదని విశ్వాసం ప్రభుత్వం కలిగించవలసిన అవసరం ఉంది. షావుకారు టాక్సురూపంలో వసూలుచేసి ఏ ఖాతాకు జమకట్టకుండా బ్లాక్‌మనీలో జమ కట్టుకుంటాడు ప్రభుత్వోద్యోగి అతనితో కొల్యూడ్ అయి అతను కొంత తీసుకుంటాడు. ప్రొడ్యూసరునుంచి టాక్సు రూపంలో పూర్తిగా వసూలు చేస్తాడు. కన్‌స్యూమరుకు అమ్ముతున్నప్పుడు టాక్సు వసూలు చేసి ఏ ఖాతాకు జమకట్టడు అందువల్ల తాను ఆఫీసర్లకు కొంత తినిపించవలసిన అవసరం ఏర్పడుతుంది. దానివల్ల మనం కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము ఏ దుకాణములోకి వెళ్లినా ఏ వస్తువుమీద ఎంత టాక్సు వసూలుచేస్తున్నారో ఎవరికీ తెలియదు. కాబట్టి ప్రతి దుకాణములో ఏ ఆర్టికల్ మీద ఎంత టాక్సు ఉంటుందో తెలియజేసే ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను వస్తువుయొక్క ప్యాకింగుమీదే ఆ వస్తువుయొక్క దర ఉండాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోనున్నట్లు ఈ మధ్య పేపర్లలో చూసాను. దానితోపాటు వసూలుచేయవలసిన టాక్సుకూడా ఉంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అలాగ చేసిననాడు కన్‌స్యూమరుకు నష్టం ఉండదని మనవిచేస్తున్నాను. ఈ నాడు ప్రొక్యూర్‌మెంటు క్రింద 10 పల్లాలు ధాన్యం వస్తే 1, 2 పల్లాలకు రసీదు ఇచ్చి టాక్సు వసూలు చేసి 7, 8 పల్లాలు తను జమకట్టుకుంటున్నాడు నేను 4 పల్లాలు పంపిస్తే ఒక పల్లాకు రశీదు వచ్చింది. డబ్బు మాత్రం నాలుగుపల్లాలకు ఇచ్చారు. అది ఎవరికి చెప్పాలి, ఎవరు ఎంక్వయిరీ చేయాలి ? ఇప్పుడు కంచె చేను మేస్తున్నది. అసలు మీరు అదనంగా పన్నులు వేయవలసిన అవసరం లేదు. వేసిన పన్నులు చాలు మీరు సక్రమంగా వసూలుచేస్తే రెండింతలు ఆదాయం వస్తుంది, కొత్తగా టాక్సులు వేయడం వల్ల ప్రభుత్వానికి ఉపయోగం తక్కువ, ఉద్యోగులకు, బ్లాక్ మార్కెటీర్సుకు ఉపయోగం ఎక్కువ ఉంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను. 12-20 p.m.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—అధ్యక్షా, నేను సోదర సభ్యులు చెప్పినవి మళ్లీ చెప్పకుండా ఒక పర్టిక్యులర్ ప్రశ్న ఫైనాన్సు మినిష్టరుగారికి పోజ్ చేస్తున్నాను. గత అన్ని సమావేశాలలో కూడా ఈ లూప్ హోల్సు ప్లగ్ చేస్తే సరిపోతుంది వేరే టాక్సులు వేయనక్కరలేదని చెప్పడం జరిగింది. ఫైనాన్సు

మినిష్టరుగారు ఇవన్నీ చెక్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. గత సెషను నుంచి ఇప్పటివరకు ఆ లూప్ హోల్సును ప్లగ్ చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరుతున్నాను. ఆఫీసర్సు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నప్పుడు అక్కడ 2, 2 1/2 సంవత్సరములు ఉండకుండానే ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు? ఉదాహరణకు కాకినాడలో ఉన్న డిప్యూటీ కమీషనర్ గత ఒకటిన్నర సంవత్సరాల నుంచి తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ ఉంటే — అక్కడున్న స్టాఫ్‌లో మార్పులు తీసుకొని వస్తూ ఉంటే — అనేక టాక్సులను పట్టుకొంటూ ఉంటే - అక్కడ అడ్మినిస్ట్రేషనును పూర్తిగా స్ట్రీమ్‌లైన్ చేయకుండా ట్రాన్స్‌ఫర్ చేసారు. ఇది ఎందుకు జరిగింది? వీలైతే దానిని రెక్టిఫై చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—ఆయన సేల్సుటాక్సులోనే ఉన్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు .—ఒక ఏరియాను స్ట్రీమ్‌లైన్ చేస్తూ ఉంటే ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు? ఆయన ఫీల్డుమీద ఉండి రెయిడ్సు చేసి లక్షలు పట్టుకొని వచ్చాడు. అటువంటివారిని ఫీల్డులో ఉంచకుండా హైదరాబాద్‌లో పెడితే ఏమి లాభం? అందుచేత స్టాటస్కో రెస్టోర్ చేయండి.

శ్రీ జె. వెంగళరావు :—మీరు చెప్పింది నేను ఒప్పుకున్నాను. ఆయన హైదరాబాద్‌లో ఉంటే స్టేట్ అంతా ఉపయోగిస్తాడని చేసాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—2 సంవత్సరాలు అయిన తరువాత ట్రాన్స్‌ఫర్ చేయండి. ఈ రెండు పాయింట్సు స్పెసిఫిక్‌గా క్లారిఫై చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. రంగారెడ్డి :—మేడమ్ చైర్మన్, ఈ అమెండుమెంటు బిల్లుపైన అసలు విషయం కంటె కమర్షియల్ టాక్సు పరిపాలనా నిర్వహణలో ఉన్నటువంటి లోపాలను సభ్యులు చెప్పారు. చాలా సంతోషం. ఇదివరకు డిమాండ్సుపైన చర్చ చేసేప్పుడు ఇట్లాగే గౌరవసభ్యులు సూచనలు చేసారు. ఇప్పుడే కుడిపూడి ప్రభాకరరావుగారు అడిగారు—అప్పటినుంచి ఇప్పటివరకు ఏమి చర్యలు తీసుకున్నారని. మేము అనేక చర్యలు తీసుకొనడం జరిగింది. ఈ డిపార్టుమెంటును స్ట్రెంగ్తెను చేసి ఈ చెక్ పోస్టులలో జరుగుతున్నటువంటి లీకేజీ నిలపడానికి 40 లక్షలు రు. లు అదనంగా ఖర్చు ఆయ్యే సిబ్బందిని తీసుకొనడం జరిగింది. దానివల్ల కొంత ఫలితం కూడా వచ్చింది ఇక్కడ మీరు చేసినటువంటి చర్చలను పురస్కరించుకొని అధికారులకు అనేక సూచనలు చెప్పడం జరిగింది. ఇప్పుడు కాకినాడ డి. సి. గురించి శ్రీ కుడిపూడి ప్రభాకరరావుగారు ఒక విషయం చెప్పారు. ఆ డి. సి డిపార్టుమెంటును స్ట్రీమ్‌లైన్ చేయడానికి మంచి చర్యలు తీసుకున్నారని అభినందన వాక్యాలు చెప్పారు. అట్లాగే చాలామంది డి.సిలు ఇక్కడ డిపార్టుమెంటుఇచ్చిన సూచనలను అమలులో పెట్టడానికి ప్రయత్నం చేసారు. దానివల్ల ఫలితం చాలా వచ్చిందని మనవిచేస్తున్నాను. ఇంతకుముందు ఎప్రోప్రియేషన్ బిల్లుపైన మాట్లా

డినప్పుడు లీకేజి ఉందని, రాబట్టు కోవలసినది చాలా ఉందని మనవిచేసాను. అయినా ఉన్నదానిలో మీరు చేసినటువంటి సూచనల వల్ల, ఇంకా అనేక మంది చేసిన సూచనల వల్ల ప్రభుత్వం, డిపార్టుమెంటుతీసు కున్నటువంటి చర్యల ద్వారా కమర్షియల్ టాక్సు సంవత్సర సంవత్సరానికి పెరుగుతూ వచ్చింది. ఆ వివరాలు మీకు తెలియజేయాలనే కోరిక ఉంది. 1971-72 లో 46.85 కోట్లు అయినట్లయితే 75-76 లో అంచనా వేసుకొన్నది 96.46 కోట్లు అయితే 100 కంటె ఇంకా ఎక్కువ వస్తుంది.

శ్రీ కె. రంగదాస్ .—అయితే అప్పటినుండి ఎంత టాక్స్ పెంచారో అది కూడ చెప్పండి. 12-30 p.m.

శ్రీ పి రంగారెడ్డి —పెంచినటువంటి టాక్స్‌కు ప్రపోర్షనేట్‌గా చూస్తే కూడ ఇంకా ఎక్కువ వచ్చింది. ఇంకా చాలా వసూలు చేయవచ్చును ఇక్కడ మా అధికారులు సీనియర్ ఆఫీసర్స్‌కూడ ఉన్నారు మీరు చెప్పిన సూచనలు వారు విని ఉన్నారు. నేను కూడ విన్నాను. తప్పకుండా మీరు చేసిన సూచనలను ఆధారంగా చేసుకొని ఉన్నటువంటి లీకేజెస్‌ను ప్లగ్ చేసి ఎక్కువ ఆదాయం రాబట్టటానికి ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను ఇప్పుడు మాట్లాడిన సభ్యులేకాకుండా ఇందులో అభిరుచి ఉన్న సభ్యులు ఒక కమిటీగా కూర్చునప్పుడు ఇంకా వివరంగా చెప్పగలుగుతారనే నమ్మకం నాకు ఉంది. ఇదివరకు యీ డిమాండ్ వచ్చినపుడు నేను సభవారికి వాగ్దానం చేశాను ఇపుడు వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులతో పబ్లిక్ రిప్రజెంటిటివ్స్‌తో కలిపి సేల్స్‌టాక్స్ అడ్వయిజరీ కమిటీ ఉన్నది. అది ఉన్నప్పటికి ఇక్కడ అనేకమంది గౌరవ సభ్యులు సూచనలు చేస్తున్నవి ఉన్నవి ఈ స్వల్ప వ్యవధిలో ఇంకా అనేకమంది తమ సలహాలు సూచనలు చెప్పలేకుండా ఉండి ఉంటారని అను కొంటున్నాను. మనం దీనికి సంబంధించి గౌరవ సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటుచేసి ఆ కమిటీ కూర్చునప్పుడు వారు నిర్దుష్టంగా తమ సలహాలు సూచనలు పేర్కొనటం జరుగుతుంది. ఎవరెవరికైతే ఇందులో బాగా అనుభవం ఉన్నదో. వారితో ఒక కమిటీ 15 రోజులలోపల వేసి, అప్పుడు మా సీనియర్ ఆఫీసర్స్‌ను కూడ పిలిచి, మనం ఒకటి రెండు రోజులు చర్చచేసి యీ సేల్సుటాక్స్, కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌ను స్ట్రెంగ్‌దెన్ చేయాలని కోరిక ఉన్నది. మనమందరం కలిసి ఎక్కడెక్కడైతే లీకేజ్ ఉన్నదో దానిని ప్లగ్ చేయటానికి ప్రయత్నం చేద్దాము. శ్రీ వంకా సత్యనారాయణగారు బెల్లం విషయం చెప్పారు. చాలా రోజులుగా ఆ సమస్య చాలా క్లిష్టంగా ఉంది. ఇప్పుడు ఏమి జరుగుతున్నదంటే సాధారణంగా రైతు బెల్లం తయారుచేసి సెల్లింగ్ ఏజంట్స్‌కు అమ్ముతున్నారు. ఆ సెల్లింగ్ ఏజంట్స్ యీ టాక్స్ పే చేయవలసిఉంటుంది. అయితే వారు ఏమి చేస్తున్నారంటే మేము సెల్లిగ్ ఏజంట్స్‌కాదు. పర్చేజర్స్ అని చెప్పి యీ టాక్స్ ఇవేడ్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. అందువల్ల యీ టాక్స్ ప్రొడ్యూసర్స్ పైన వేయవలసివస్తున్నది. ఈ ఇబ్బంది ఉన్నది. ఈ ఇబ్బంది ప్రభుత్వదృష్టిలో ఉంది. డిపార్ట్‌మెంట్ కూడ దీనిని పరిశీలిస్తున్నది. త్వరలోనే దీనికి ఒక సవ్యమైన మార్గం కనిపెట్టి యీ బాధ ఇకముందు జరగకుండా చేయటానికి ప్రయత్నం

చేస్తామని మనవిచేస్తున్నాను శ్రీ పరశురామనాయుడుగారు లారీ ట్రాన్స్‌పోర్ట్ నేషనలైజ్ చేయమని అన్నారు. లారీలవల్ల మనకు కొంత ఎవేజన్ జరుగుతున్నమాట వాస్తవమే ఇపుడు మనం పాసింజర్స్ ట్రాన్స్‌పోర్టు రాష్ట్రమంతటా నేషనలైజ్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నాము. దానికి కావలసిన ధనమేకాదు, వెహికిల్స్ అండ్ ఆర్గనైజేషన్ సెటప్ కావాలి. ఇవన్నీ అయిన తర్వాత లారీ ట్రాన్స్‌పోర్టు నేషనలైజ్ చేయటము అన్నది ఆలోచన చేసుకోవచ్చును. లారీ ట్రాన్స్‌పోర్టు నేషనలైజేషన్‌వల్ల సత్ఫలితాలు వస్తాయన్న మాటతో నేను సంపూర్ణంగా అంగీకరిస్తున్నాను శ్రీమతి ఈశ్వరీబాయిగారు చింతపండు మీద టాక్స్ ఉన్నది అన్నారు. చింతపండుపైన టాక్స్ లేదు. మనం ఎకనమిక్ ప్రోగ్రామ్‌ను బాగా నిర్దుష్టంగా సాగించుకోవాలంటే, మరింత హెచ్చుగా అభివృద్ధి కార్యక్రమాలు సాగించుకోవాలంటే ప్రభుత్వానికి నిధులు కావాలి. ఇప్పుడు పెంచిన దానివల్ల ప్రభుత్వానికి పెద్ద హెచ్చుగా వచ్చేది ఏమీలేదు. ఒక కోటిన్నర రూపాయలు మాత్రమే వస్తుందని అంచనా వేసుకొన్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—రెండు నెలల క్రిందటే సేల్సుటాక్స్ పెంచారుకదా. మళ్ళీ ఇప్పుడు పెంచటము ఎందుకు ?

శ్రీ పి. రంగారెడ్డి .—ప్రజలకు మరింత హెచ్చుగా సేవ చేయటం కొరకు పెంచాలి. రంగదాస్‌గారు ఇంకా ఎక్కువ బ్రిడ్జీలు కట్టాలని అంటారు. వాటికి డబ్బు ఎక్కడనుండి తేవాలి ? అందువల్ల యీ బిల్లును ఆమోదించాలని గౌరవ సభ్యులను ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను

Chairman.—I am now putting the motion to vote.

The question is;

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1975 be taken into consideration"

The motion was adopted

Chairman:—The question is

"That Clauses 2 to 6 do stand part of the Bill."

The motion was adopted and clauses 2 to 6 were added to the Bill.

Chairman:—The question is.

"That Clause 1, Enacting formula and long title do stand part of the Bill."

The motion was adopted and Clause 1, Enacting formula and long title were added to the Bill

The Minister for Finance (Sri P Ranga Reddy) -Madam,

I beg to move

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1975 be passed"

Chairman —Motion moved

The question is

"That the Andhra Pradesh General Sales Tax(Amendment) Bill 1975 be passed."

The motion was adopted and the Bill was passed

THE ANDHRA PRADESH MUNICIPALITIES (FOURTH AMENDMENT) BILL, 1975:

The Minister for Municipal Administration (Sri Ch.Subbarayudu)·

Sir, I beg to move

"That the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1975 be taken into consideration"

Chairman —Motion moved

There are amendments to be moved by the Members.

Sri N Venkataratnam —Madam, I beg to move

"In clause 3 for the words 'ten percent' Substitute the words 'twenty five percent'"

Chairman·—Amendment moved.

Sri N. Venkataratnam —Madam, I beg to move

"Delete sub-clause (1) (b) of clause 4"

Chairman —Amendment moved

12-40 p m.

శ్రీ సి. హెచ్ సుబ్బారాయుడు (పురపాలక శాఖామాత్యులు) .—అధ్యక్షా, 1965 చట్టంలో కాపిటల్ వాల్యు ఆఫ్ ప్రాపర్టి ఎసెస్‌మెంట్ విధానం పొందు పరచబడింది. ఆ విధానాన్ని అమలుపరచడానికి అన్నిచర్యలు తీసుకోబడి, 1970-71 సంవత్సరంలో అమలులో పెట్టడానికి ప్రయత్నం చేశారు. స్పెషల్ నోటీసెస్ యిచ్చారు. ఆ సందర్భంలో, విజయవాడ, నిజామాబాద్, సామర్ల కోట రైస్ గ్రోయర్స్ అసోసియేషన్‌వారు ఆ మునిసిపాలిటీకి సంబంధించి రిట్ తెచ్చారు. చాంబర్ ఆఫ్ మునిసిపల్ చైర్మన్ గవర్నమెంటుకు రిప్రజంటేషన్ చేయడం, కాపిటల్ వాల్యు వద్దు, రెంటల్ వాల్యు పెట్టాలని వినతి పత్రాలు యివ్వడం, దానిపైన ప్రభుత్వం ఆలోచనచేసి ఆ పన్నులు వసూలుచేయకుండా

అపుదల చేయడం జరిగింది తదుపరి రిట్ పిటిషన్స్ డిస్మిస్ అయినాయి. 1972 లో కూడ అమలులో పెట్టాలని ప్రయత్నం చేయడం జరిగింది. అప్పుడు చాలమంది శాసనసభ్యులు తిరిగి రిప్రజంటేషన్ యివ్వడం, అప్పుడున్నటువంటి చీఫ్ మినిస్టర్ స్టే ఆర్డర్స్ యివ్వడం జరిగింది. ఈ పరిస్థితులబట్టి ప్రజా ప్రతినిధుల నుంచి ప్రజలనుంచి వ్యతిరేకత వచ్చిన కారణంచేత ప్రెసిడెంట్ రూల్ లో యింతకు ముందు ఉన్న విధానాన్నే అమలుపరచమని వారు ఆదేశించడం, ఆ పద్ధతి క్రిందే చేస్తూ వచ్చారు. 1965 తదుపది వచ్చిన మునిసిపాలిటీలు కావలి, మంగళగిరి, ఎమ్మిగనూరు, బొబ్బిలి మొదలైన వాటిల్లో కాపిటల్ వాల్యు అమలుపరుస్తూ వచ్చినది ఇప్పుడు అవన్నీ క్షుణ్ణంగా ఆలోచనచేసి యింతకుముందు ఉన్నటువంటి రెంటల్ వాల్యు పద్ధతినే పునరుద్ధరించడానికి ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగింది, గౌరవసభ్యులు, ప్రజా ప్రతినిధులు చెప్పిన మాటనే నెరవేర్చడం జరిగింది. నరసింహం కమిటీవారు రెంటల్ వాల్యు గురించి సిఫార్సు చేశారు. అందువల్ల యిది గౌరవసభ్యులకు, ప్రజలకు ఆమోదకరమైనటువంటిది కనుక ఆమోదించమని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్నం - 2) —అధ్యక్షా, మన పురపాలక శాఖ మంత్రిగారు రెంటల్ వాల్యు ప్రకారం పన్నులు వసూలు ఉంటుందనే విధంగా బిల్లు పెట్టడం జరిగింది. కాని ఈ రెంటల్ వాల్యు ఎంత వసూలు చేస్తారు ? ఎంత పర్సంటేజ్ అనేది మంత్రిగారు తెలవివ్వలేదు. పాతది ఎంత, యిప్పుడు పెంచేది ఎంత వున్నది అనేది తెలవివ్వలేదు. రెంటల్ వాల్యు పేరు చెప్పి పట్టణాలలో పన్నులు పెంచడానికి పురపాలక శాఖ మంత్రిగారు గవర్నరు ద్వారా ఆర్డినెన్స్ తీసుకువచ్చి, మరల యిక్కడ బిల్లు పెట్టి అదనపు పన్ను వేయడానికి పూనుకొన్నట్లుగా అభిప్రాయ పడక తప్పదు. ఇప్పుడు 20 పాయింట్స్ ఫార్ములా యున్నది. మంత్రులందరు ఈ మూడురోజులు చక్కగా చెప్పారు. సామాన్య ప్రజలయొక్క ఆర్థిక విధానాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి, ప్రజలయొక్క స్థోమతు పెంచడానికి అని చెప్పి, యిప్పుడిప్పుడే సేల్స్ టాక్స్ వేయడం మరల యిప్పుడు ఈ మంత్రిగారు అదనంగా పన్ను పెంచడానికి, రెంటల్ వాల్యుగా తీసుకొని వెళ్లడం చూస్తే 20 పాయింట్స్‌కు వ్యతిరేకంగా మన రాష్ట్రప్రభుత్వమే నడుస్తున్నది అని చెప్పకతప్పదు. ఫస్ట్ ఐటమ్. ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని చెపుతున్నారు. రెండవ ప్రక్క ఈ రోజు రెండు రకాల పన్నులు పెంచారు అంటే నిజంగా 20 పాయింట్స్ కేంద్రం అమలు జరపడానికి పూనుకుంటుందా? దానికి వ్యతిరేకంగా ఈ పన్నుల విధానం ఉన్నదనేది యిందులో 17వ పాయింట్ లో యున్నది. ఆరు వేల రూపాయలు పైబడిన వారికి యిన్‌కం టాక్స్ మినహాయించి 8వేల పైబడిన వారికి యిన్‌కం టాక్స్ వసూలు చేయడానికి పూనుకొన్నప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం ఏ సందర్భంలో ఈ రకంగా పన్నులు పెంచడానికి పూనుకుంటుంది? పన్నులు పెంచడానికి అవకాశం ఉండకూడదు. ప్రభుత్వ విధానం సరిగా ఉన్నట్లయితే క్రొత్త పన్నులు వేయకుండానే ఈ మెషినరి

చేస్తున్న అవకతవకలు జాగ్రత్తగా పరిశీలించి చేసినట్లయితే కావలసిన ఆదాయం రావడానికి అవకాశం ఉన్నదని మనవి చేస్తున్నాను గ్రామాలలో భూస్వాములు ఎలా యున్నారో, పట్టణాలలో 10 యిళ్లు, 60 యిళ్లు కలిగిన యిండ్ల యజమానులు ఉన్నారు వారు ఎన్ని యిళ్లు ఉంటే అన్ని వందల రూపాయలు ఆఫీసర్‌కు యిచ్చి పన్ను తగ్గించుకోడానికి ప్రయత్నాలు చేస్తారు పన్ను ఎవరి మీద పడుతుందని మంత్రిగారు ఆలోచించినట్లయితే ఆయింటిలో ఉంటూ బాధ పడుతున్న సామాన్య కుటుంబాల మీదనే పడుతుంది మంత్రులు వాగ్దానాలు చేస్తున్నారు. అసెంబ్లి అయిపోగానే వారి యాత్ర వారిది ప్రజల బాధ ప్రజలది అన్నట్లు ఉండిపోతుంది; ఎన్ని మార్లు మీ మాటలు నమ్మమంటారు? ఎన్ని వాగ్దానాలు నమ్మమంటారు? వారి వాగ్దానాలు దేవుడి ముడుపుల క్రింద కట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు చేసిన అన్యాయాలను సభ్యులు ఋజువు చేస్తే ప్రభుత్వం కిమ్మనకుండా ఊరుకుంటున్నారు. ఎవరి తరఫున వీరు ప్రతినిధులుగా ఉంటున్నారో ఆలోచించమని చెపుతున్నాను. నేను ఎమ్ ఎల్ ఎ. మ. నాకు ఒక ఇల్లు ఉన్నది. ఎమ్ ఎల్ ఎ గారి యింటి మీద 50 రూపాయలు. 60 రూపాయలు వేస్తే ఏమి అవుతుందో. 40 రూపాయలు వేసినట్లయితే ప్రజల దగ్గర నుంచి ఎంతైనా గుంజవచ్చునని పెద్దపెద్ద అధికారులు యిష్టం వచ్చినట్లు చేస్తున్నారు పెద్దపెద్ద వాళ్లు తక్కువ పన్నులతో కాలయాపన చేస్తున్నారు ఇప్పటికైనా దానిని అరికట్టడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోవడం లేదు. చాలమంది బ్రోకర్స్ ఉన్నారు. దీనికి ప్రత్యేకమైన మెషినరిని ఏర్పాటు చేసి ఏ యింటికి ఎంత యున్నది, పెద్దవాడి మేడకు ఎంత యున్నది, సామాన్యుడికి ఎంత యున్నది అని జాగ్రత్తగా పరిశీలన చేసి క్రొత్త పన్ను వేయకుండానే మనం చేయగలిగితే కావలసిన ఆదాయం రావడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను ఇక్కడ ప్రభుత్వంలో ఏవైతే కీలకమైన రాతసులు అనుకుంటున్నారో అలాగే మునిసిపాలిటీలో మూడు డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. వారికి తెలుసు. ఒప్పకుంటున్నారు రెవెన్యూ డిపార్ట్‌మెంటు, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్, ఆర్థిక శాఖ. రోడ్ ప్రక్కన దుకాణం పెట్టుకుంటారు ఈ ప్రభుత్వం పనులు చూపించలేదు. కాని పేవ్‌మెంట్‌ల మీద ఉన్నారని పోలీసువారికి చెప్పి మొత్తం తీసివేయమనడం జరిగింది ఆ యినస్పెక్టర్‌కు 10 రూపాయిలు యిచ్చినట్లయితే మళ్లీ రోడ్స్ ప్రక్కన పెట్టనిస్తున్నారు. పేవ్‌మెంట్స్ పైన ఉండవలసిన అవసరం లేదు, కీ సెంటర్స్‌లో బడ్డీకొట్లు కట్టించియిస్తే ప్రభుత్వానికి అద్దె వస్తుంది. వారికి బ్రతకడానికి అవకాశం కలుగుతుంది ప్రజలకు కావలసిన అవసరం తీర్చడానికి అవకాశం ఉంటుంది. ఆ రకమైన పద్ధతి యిప్పటికైనా మంత్రిగారు చేయడం మంచిదని మనవి చేస్తున్నాను.

టౌన్ ప్లానింగ్ రోడ్స్ వేయడంలో వంకర టింకరల రోడ్ల ప్లానింగ్ నా యిల్లు తెగి పోతుంది అంటే ప్లాన్ అంతా మళ్లీ మార్చవలసి ఉంటుంది ఈ రకమైన ప్లానింగ్, మొత్తం సమాజానికి ఉపయోగపడేటటువంటి ప్లానింగ్ ఉండాలి, తూర్పు జర్మనీ వెళ్లాను అక్కడ మునిసిపాలిటీలు ఉన్నాయి. ఎంత జాగ్రత్తగా ఆ పట్టణాలను అక్కడ ఉన్న అధికారులు కాపాడుతున్నారో

అక్కడ ఉన్న పొలిటికల్ పార్టీలు ఎంత జాగ్రత్తగా చేస్తున్నారో చూసిరావడానికి మనమందరం తీర్మానం చేసి మంత్రిగారిని అక్కడకు పంపించడం మంచిది వెళ్లి ప్రపంచాన్ని చూడండి చూసిన తరువాత కొన్ని అయినా యిక్కడ అమలు పెట్టడానికి ప్రయత్నం చేయండి (యింటరప్షన్) అక్కడ పాకలు లేవు. సమాజం యొక్క అవసరాలు తీర్చేది ప్లాన్ అందుచేత ఇప్పటివరకూ మన ప్లాన్ ఏవిధంగా వున్నదంటే-పెద్ద వారి అవసరాలు తీర్చే విధంగానే ఉన్నది. ఇది కామన్ మాన్ ప్లాన్ కాదు మంత్రిగారు దీనిని గురించి ఆలోచించాలి ఇప్పటికే పట్టణాలు సర్వనాశనమై పోయినవి. ఇప్పటికయినా దీనిని సరియైన పద్ధతిలో పెట్టడానికి ప్రయత్నాలు చేయడం మంచిదని మనవిజేస్తున్నాను ఇంకొక విషయం కూడా వుంది చాలా మంది మంత్రులు మారిపోయారు మన మంత్రిగారి కాలంలో నయినా న్యాయం జరుగుతుందనుకుంటే-ఈగలు పోలేదు, దోమలు పోలేగు ఏ పేటకు పోయినా కంపు మాత్రం ఉన్నది. అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ ఏర్పాటు చేస్తామని గత పది సంవత్సరాల నుంచి స్కీమ్సు స్కీమ్సుగానే ఉన్నవి. ఆ స్కీమ్సులో పడి జనం చనిపోతున్నారు తప్ప అవి ఎప్పటికి పూర్తి కావడంలేదు. ఏ మునిసిపాలిటీ అయినా పూర్తి చేద్దామంటే ప్రొవిన్షియల్ గవర్నమెంట్ డబ్బులేదు, డబ్బులేదు అంటున్నది రాష్ట్రంలో డ్రెయినేజి గనుక అమలు జరుపకపోయి నట్లయితే మలేరియా తదితర వ్యాధులు విపరీతంగా పెరగడానికి అవకాశం కల్పిస్తున్నది మన విధానం, యిది గుర్తించవలసిందిగా మాత్రం వారికి నేను మనవి చేస్తున్నాను ఇప్పటికయినా యీ డ్రెయినేజి స్కీమ్సు పూర్తి చేయడానికి, అన్ని పట్టణాలలోను పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తారని నేను ఆశిస్తున్నాను. ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇక వాటర్ స్కీమ్సు గురించి ఉన్నది మా మంత్రిగారు వచ్చి మాకు మల్కాపురానికి నీరు యిచ్చారు కాని అరగంటే వస్తున్నది తక్కిన సమయంలో రావడంలేదు. ఏమి చేయాలి ? బోర్సు వేశారు కాని పనిముట్లు లేవు మునిసిపాలిటీ వారు, జిల్లా పరిషత్తు వారితో అక్కడ ద్వంద్వ ప్రభుత్వం నడుస్తున్నది. సమన్వయం లేదు పట్టణాలకు మంచినీటి సరఫరా విధిగా ఇవ్వాలనే దానికి సంబంధించి యీ 20 పాయింట్ ఫార్ములాతో కలిపి, దానిని 21 వ పాయింట్‌గా చేర్చి ప్రయత్నం చేసినా అందుకు నాకు అంభ్యంతరం లేదు. ఈ సమస్యను మాత్రం పరిష్కరించవలసిన అవసరమున్నది అలాగే రెంటల్ వాల్యూకు సంబంధించి అతనికి ఏదయినా అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్ళే హక్కు మనం అతనికి ఇవ్వకపోతే అతనికి వున్నది ఏమిటవుతుందనే విషయంవుంది. ఆ విషయంపై కూడ మంత్రిగారు తప్పకుండా క్లారిఫై చేయవలసినదిగా కోరుతున్నాను దీనిని విపులీకరించవలసినదిగా కోరుతున్నాను. ఇందులో నాకేమీ స్వార్థంలేదు.

ఆఖరున మరోసారి మనవిజేస్తున్నాను, మునిసిపాలిటీస్‌కి సంబంధించి—తతుణ సమస్యలు-మంచినీటి సమస్య మొదలయినవి పరిష్కరించడం అవసరం. టాక్సెస్

పేదవారిపై హెచ్చుగాను, పెద్దవారిపై తక్కువగాను పడకుండా చూడాలి. కొన్ని సెంటర్సులో పాప్సుకట్టి వారు అమ్ముకునేటట్లుగా సౌకర్యం కల్పించడం అవసరం. డ్రెయినేజి సౌకర్యం ఏర్పాటు చేస్తే మలేరియా మొదలయిన వ్యాధులను ఆంధ్రదేశంలో అరికట్టడానికి వీలవుతుంది. ఈ విషయాలన్ని దృష్టిలో పెట్టుకుని చేయవలసినదిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

డా. యం. ఆర్. డీన్ (విశాఖపట్నం) :— అధ్యక్షా, ఈ మునిసిపల్ అమెండింగు బిల్లును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను ఈ టాక్సేస్ విషయంలో—రెండు మూడు అంతస్థుల భవనాలు కట్టిన ఆసాములు, టెనెంట్స్ నుంచి ఎగ్రిమెంటు తీసుకుంటారు. రెంట్ వెయ్యి రూపాయలు వుంటే రూ 500 లకే ఎగ్రిమెంటు వ్రాయించుకుంటారు ఎందుకంటే-తరువాత వాల్యుయేషన్ అఫీసర్ వచ్చినపుడు వెయ్యిరూపాయలు కాకుండా, అయిదు వందలు మాత్రమే అద్దె తీసుకుంటున్నామని చూపించడానికి. కాని, వాస్తవానికి అయిదువందలుగాక, అనేక రకాలుగా వారి నుంచి పెద్ద మొత్తం తీసుకుంటూవుంటారు నేను యింతకుముందు చెప్పినట్లుగా, టాక్సు అయిదువందలపైనే ఎసెస్ చేసి పడేందుకుగాను వెయ్యి రూ లు తీసుకుంటున్నప్పటికి, అయిదు వందలకే ఎగ్రిమెంటులో ఎంటరుఅయి దానిని చూపిస్తూ ఉంటారు. అందువలన, యీ రెంటల్ వాల్యూ ఎసెస్‌మెంటుకు సంబంధించి ఆఫీసర్స్ వారితో ఎగ్రీ కాకుండా తప్పకుండా వెయ్యి రూ లు రెంట్‌గా వెయ్యాలని కోరుతున్నాను. ఎందుకంటే కామన్ పీపుల్ వుండే పెంకుటిల్లు, సిమెంటు రేకుల ఇళ్ళపై అయిదు వందల రూ.లు వేస్తున్నారు ఎందుకంటే అక్కడ ఎగ్రిమెంటు వుండదు, లేనందువలన, వాల్యుయేషన్ ఆఫీసర్స్ ఈ విధంగా వేస్తున్నారు ఈ అన్యాయాన్ని అరికట్టాలని కోరుతున్నాను. తరువాత, యిప్పుడు కొన్ని గుడిసెల వారిపై కూడా అక్కడక్కడ పన్నులు వేస్తున్నారు. మురికివాడల సంగతి చెప్పనే అక్కరలేదు ముఖ్యంగా విశాఖపట్నం పారిశ్రామిక పట్టణం, అభివృద్ధి చెందుతున్న పట్టణం. మీరు ఒక్కసారి పాప్యులేషన్ లెక్కలు చూడండి విశాఖపట్నం ఎంత అభివృద్ధి చెందుతున్నదీ తెలుస్తుంది. ఒకప్పుడు 80 వేల జనాభా వున్నది 1974 లెక్కలు చూస్తే లక్షలు అయినది. 1974 లో చూస్తే 6 లక్షల 55 వేల జనాభా అయినది. ఈ విధంగా డెవలప్ అవుతున్న సిటీలో ఎక్కడ చూసినా మురికివాడలు, శానిటేషన్ లేదు, మేము ఎన్నో సార్లు ఈ విషయమై రిప్రజెంట్ చేయడం, కంప్లైయింట్ చేయడం జరిగింది. కాని దీని గురించి ఎవరూ శ్రద్ధ తీసుకోలేదు, అందులోనూ ఆరు నెలల నుంచి స్పెషల్ ఆఫీసర్ లేరక్కడ. ఆయన అర్బన్ డెవలప్‌మెంటు గురించి తెలుసుకొనడానికి, నేర్చుకోవడానికి లండన్ వెళ్ళారని విన్నాం. వారు వచ్చేంతవరకు టెంపొరరిగా ఇన్‌చార్జ్ స్పెషల్ ఆఫీసర్‌ను వెయ్యలేదు. విశాఖపట్నంవంటి పెద్ద టౌన్‌ను ఏమాత్రం పట్టించుకోకపోవడం సరియైనదికాదు. అక్కడ ఎగ్జిక్యూటివ్ కమిటీని పెడితే బాగుంటుంది. టాక్సేషన్ యింతవరకూ పెట్టకపోవడం అన్యాయం.

ఇంక టాక్సేషన్ విషయంవుంది. అక్కడ టాక్సుగా వస్తున్నది కోటి కంటే ఎక్కువ రాబడి వున్నది. ఈ మధ్య మన మునిసిపల్ మంత్రిగారు రెండు, మూడు పర్సెంట్ పోర్ట్ నుంచి కూడా తీసుకుంటున్నారు. అది కూడా 30,40 లక్షల వరకు వస్తుంది. యింత ఆదాయం వస్తున్నప్పటికీ, విశాఖపట్నం రోడ్లు ఆరు అంగుళాలనుంచి పన్నెండు అంగుళాలకు పైగా గోతులు పడివున్నవి. వాహనాలు వెళ్ళలేక పోతున్నవి. కొన్ని చోట్ల మనుషులు కూడా నడవడానికి వీలు లేని పరిస్థితి వుంది. మరమ్మతులు లేవు మంత్రులు విశాఖపట్నం వచ్చినప్పుడు సర్క్యూటు హౌస్ ప్రాంతం, పెద్ద పెద్ద భవనాలు వున్న ప్రాంతం చూస్తారు, వెళ్ళిపోతారు. ఓల్డు టౌన్‌లోకి వచ్చి చూస్తే వారికి తెలుస్తుంది విశాఖపట్నం ఎటువంటి పరిస్థితిలో వున్నదో. పది సంవత్సరాలు శాంక్షన్ అయినా, ఇంతవరకూ అండర్ గ్రౌండ్ డ్రెయినేజి రాలేదు అది వస్తే, శానిటేషన్ ప్రోబ్లెమ్ సాల్వ్ అవుతుందని మనవిచేస్తున్నాను విశాఖపట్నంలో రోజు రోజుకు కాలుష్యం పెరిగి పోతున్నది. పరిశ్రమలు కావలసిందే ఓర్ హాండ్లింగ్ ప్లాంటు వస్తున్నదంటే సంతోషమే. కాని ప్రజల ఆరోగ్యం కూడా చూడవలసి ఉంటుంది పూర్తిగా కవర్ చేసినప్పుడే ధూళి రాకుండా ఉంటుంది తెల్లటి గోడలు ఎర్రగా ఐపోతున్నాయి. అనేకసార్లు దీనిని గురించి చెప్పి ఉన్నాను. ప్లానింగ్ సరిగా లేదు గొప్ప వారిని తప్పించి సామాన్యులపై పడేట్లు టౌన్ ప్లానింగ్ జరుగుతున్నది డబ్బు వచ్చిన తరువాత విశాఖపట్నం అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ఇందులో కోర్టులకు వెళ్లకుండా ప్రొవిజన్ పెట్టారు. పెద్దవారికి తక్కువ పన్నులు, పేదవారిపై ఎక్కువ పన్నులు వేస్తే కోర్టులకు వెళ్లక ఏమి చేస్తారు? కోర్టులకు వెళ్లే అవకాశం ఉండాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ అప్పన్న దొర (విజయనగరం).—అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశ పెట్టిన బిల్లును నేను సమర్థిస్తున్నాను. ఇందులో క్రొత్త టాక్స్ లేదు. 1965కు పూర్వం ఆస్తిపన్ను రెంటల్ వాల్యూ మీద ఉండేది. తరువాత కొన్ని ఇబ్బందులు రావడం వల్ల పెద్దవారికి తక్కువ సామాన్యులపై ఎక్కువ భారం పడుతోందనే ఉద్దేశం పెట్టుకొని కాపిటల్ వాల్యూ మీద గ్రేడెడ్‌గా టాక్స్ వేయాలని అనుకొని ఇంగ్లండులో ఉంటున్న టాక్స్ పద్ధతిని కూడా దృష్టిలో పెట్టుకుని కాపిటల్ వాల్యూ మీద టాక్స్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. కాపిటల్ వాల్యూ మీద టాక్స్ వేయడం ప్రారంభించే సరికి గుంటూరు, విజయవాడ వంటి పెద్ద పట్టణాల నుండి మహాజర్లు వచ్చి ప్రభుత్వానికి వత్తిడి వచ్చి దీనిని మార్చి వేయాలనే ఆందోళన వల్ల, మంత్రిగారు చెప్పినట్లు ప్రజాప్రతినిధుల సలహా మీదనే పాత పద్ధతికి రివర్ట్ అయ్యే స్థితి వచ్చింది, ఆనాడు పురపాలక సంఘాలకు తక్కువ పరిమితులు, తక్కువ కమిట్‌మెంట్స్ ఉండేవి. ఆదాయం కూడా తక్కువగా ఉండేది ఈ నాడు ప్రాపర్టీ టాక్స్ తీసుకుంటే సంవత్సర ఆదాయంలో నాలుగవ వంతు కలెక్షన్, మాత్రమే వస్తున్నది. మిగతా నాలుగింట మూడు వంతులు ఇతర రిసోర్సెస్ నుంచి తీసుకురావలసి వస్తున్నది. లేకపోతే కనీస వేతనాలు ఇవ్వలేని స్థితిలో పురపాలక సంఘాలున్నాయి 1941లో 30 వేలుంటే

ఈ రోజున ఆరు లక్షలు ఉన్నదంటే దానికి కారణం గ్రామాలలో సరైన వసతులు కల్పించకపోవడంవల్ల విద్యావంతులకు ఉద్యోగాలు లేకపోవడంవల్ల ప్రజలు పట్టణాలకు ఎగబడడం వల్ల పురపాలక సంఘాలు ఈ ఎక్స్‌పాన్షన్‌ను తట్టుకోలేక పోతున్నాయి దీనిని అరికట్టలేకపోతే మనం ఎన్ని చేసినప్పటికి స్లమ్స్ తగ్గవు పెరుగుతూనే ఉంటాయి కేంద్ర ప్రభుత్వ భవనాలకు ఇప్పుడు ప్రాపర్టీ టాక్స్ వారు కట్టడం లేదు, కేంద్రప్రభుత్వం యాక్టివిటీలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి 1966లో జరిగిన బొంబాయి సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ తరపున నేను పాల్గొనడం జరిగింది. అప్పుడు పాటిల్ గారు అనుకుంటాను యాక్టును సవరిస్తున్నాం అని చెప్పారు. వారు హామీ ఇచ్చినప్పటికి నేటివరకు రాష్ట్ర ప్రభుత్వాలు నిద్రపోతున్నాయో, ఏమో కాని కేంద్ర ప్రభుత్వ భవనాలకు కావలసిన నీటి సౌకర్యం, యితర వసతులు కల్పిస్తున్నామే కాని దాని వల్ల ప్రతిఫలం మాత్రం పొందలేకపోతున్నాము దీనిని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి నెరవేర్చకపోతే యిప్పుడున్న రిసోర్సెస్ చాలవు ప్రాపర్టీ టాక్స్‌కు సంబంధించి సరైన పద్ధతిలో అమలు చేయకపోతే పురపాలక సంఘాలకు ముక్తి, మోక్షం లేదు. 1969 లో అనుకుంటాను మద్రాసులో జరిగిన సమావేశంలో పట్టణాలకు విపరీతంగా గ్రామాలనుంచి ధనం వచ్చి పడుతుంటే సరైన రిసోర్సెస్ లేకుండా పురపాలక సంఘాలు ఏమి అభివృద్ధి సాధించలేవని అనడం జరిగింది. ఐదవ ప్రణాళికలో కమ్యూనిటీ డెవలప్‌మెంటు క్రింద పురపాలక సంఘాలకు గ్రాంటు యిచ్చారు. రెండవ ప్రణాళిక నుంచి పట్టణాలకు గ్రాంటు యివ్వకుండా గ్రామాల లెవెలులో డెవలప్ చేస్తూ వచ్చారు. ఇప్పటికి అక్కడ ప్రజానీకానికి సంతృప్తి లేక పురపాలక సంఘాలపై పడుతుంటే ఏ పురపాలక సంఘం ఈనాడు తట్టుకోగలుగుతుందని ప్రశ్నిస్తున్నాను. ఐతే ఒక సహాయంచేశారు. విద్యా విధానంలో నూటికి నూరు పాళ్ళు గ్రాంటు యిస్తామని ముందుకు వచ్చారు. అందులో కూడా ఒక మెలి పెట్టారు. ప్రాపర్టీ టాక్సులో ఎడ్యుకేషన్ టాక్సు అని ఏదైతే వసూలు చేస్తున్నారో దానిని మినహాయించి పూర్తి గ్రాంటు యిస్తామని అన్నారు. అన్నింటికి సెంట్‌పర్సెంట్ గ్రాంటు యిస్తూ ఈ విషయంలో ప్రాపర్టీ టాక్సులో ఉన్న దానిని మినహాయించి యిస్తామని అనడం అన్యాయం. దీనిని పరిశీలించి పూర్తిగా యిస్తారని ఆశిస్తున్నాను స్థలం ఏరియాల గురించి యిక్కడ చర్చించడంకంటె ఒక హైపవర్ కమిటీని వేసి ఎట్లా బాగు చేయాలి, ఆర్థికంగా ఏమి చేయాలి అనేది ఆలోచన చేయకపోతే స్థలం ఏరియాలు పెరుగుతూనే వుంటాయని మనవిచేస్తున్నాను. ఆర్థిక వనరులు పరిశీలన చేయకపోతే పురపాలక సంఘాలకు ముక్తి లేదని చెబుతున్నాను ప్రాపర్టీ టాక్సు ఎంత వేసినా 25 శాతం కంటె రాదు. ఇటీవల ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సు పెంచితే పురపాలక సంఘాలకు ఎంత వచ్చిందో చూడండి. మిగతాది ఎవరు భరిస్తారని సవినయంగా మనవిచేస్తున్నాను. డీన్ గారు చెప్పారు భర్త భార్య పేర యిల్లు కొంటాడు. భార్య నుండి అద్దెకు తానే తీసుకుని సబ్ లీజ్ చేస్తాడు. రూ. 300 లు భార్య నుంచి అద్దెకు తీసుకుని రూ. 1000 లకు సబ్ లీజ్ చేస్తాడు. దీనిని ఎట్లా వేస్తారు? కోర్టుకు వెళ్ళకూడదని మంత్రిగారు పెట్టారు. ఐనా కాదు. యిది హాస్యాస్పద

మైన విషయం. పాత చట్టంలో కూడ యిటువంటి ప్రొవిజన్ వుంది. ఐనప్పటికి మునిసిపల్ కోర్టులకు సబ్ కోర్టులకు పోతే స్టేలు యిచ్చిన ఉదంతాలు అనేకం ఉన్నాయి. ఈ ప్రొవిజన్ కోర్టుల దృష్టికి తెచ్చినప్పటికి ఇంజెక్షన్ యివ్వడం జరిగింది ఒక మునసబుగారు పన్ను కూడా విధించారు. వారు వీరు చెప్పిందివిని మధ్యరకంగా పన్ను విధించారు అందువల్ల ఈ నిషేధం అంత ఎఫెక్టుగా ఉంటుందని చెప్పలేము. వారు హైకోర్టుకు వెళ్ళవచ్చు. ఈ విషయాలన్నీ ఆలోచించాలని కోరుతున్నాను

1-10 p m. శ్రీ ఎన్ వెంకటరత్నం:—అధ్యక్షా, ఈ ఆక్టు చూస్తే మన ప్రభుత్వం ఒక సారి ఒక విధానం తీసుకోవడం అవసరం అయితే అది కొనసాగించడం లేకపోతే ఆ విధానాన్ని తిరగదోడి పాత విధానాన్ని అనుసరించడం అలవాటు అయినట్లు అర్థం ఔతుంది. రెంట్సు మీద ఆధారపడి టాక్సు వేస్తే బీదలకు అన్యాయం అవుతుంది, పెద్దవారు తప్పించుకుంటారు అనే పాలసీ ఆచరణలోకి తీసుకువచ్చి క్యాపిటల్ వాల్యూ మీద వేయాలని నిర్ణయం తీసుకుని దాని మీద జాయింటు సెలక్టు కమిటీ వేసి అది కూడా నిర్ణయం తీసుకున్న తరువాత క్యాపిటల్ మీదవేస్తే చాలా పెద్ద వారు ఎఫెక్టు ఔతారని పెద్దవారు ప్రభుత్వంలో వున్నారు కాబట్టి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చారు కాబట్టి తిరుగదోడి రెంటల్ వాల్యూ మీద పెట్టాలనే సవరణ వచ్చింది. ప్రభుత్వానికి అది సహజమైన లక్షణం కాబట్టి దానిని మార్చగలమనే ఆశలేదు కాబట్టి ఉన్న దాని మీదనే ప్రొసీడ్ ఔతున్నాం ఇవ్వాళ చిన్న అమెండుమెంటు అయినా సరిగ్గా చేశారా లేదా అని ఆలోచించాలి. చేయడంలో క్లాజ్ 4 అనేది ఒకటి పెట్టారు క్లాజ్ 4ను మంత్రిగారు ఎవరైనా సంప్రదించి ఆలోచించి చేశారో లేక ఆలోచన లేకుండా పెట్టారో అర్థం కాకుండా వుంది. ఏదైన ఒక యిల్లీగల్ ఆక్టు 1920 ఆక్టులో గాని 1956 ఆక్టులో గాని అమలుపరచే పద్ధతులలో ప్రొసీజర్సులో గాని యిల్లీగాలిటీ చేస్తే అది యిల్లీగలుగా భావించడానికి వీలులేదని లాఫుల్ గానే చేయాలనే ఎనేబ్లింగ్ క్లాజు ఒకటి పెట్టారు. యిటువంటి క్లాజులు హాస్యాస్పదముగా వుంటాయి ఇట్ ఈజ్ ప్యూర్ లీ ఇల్లీగల్. యిటువంటి యిల్లీగలు చట్టాన్ని పాసు చేస్తే మనకు లా కూడా తెలియదని అభిప్రాయం ఎవరికైనా కలుగుతుంది. 1920 లో ఒక ఆక్టు ఉంది. ముఖ్యమంత్రిగారున్నారు కనుక వారికి చెబుతున్నాను మంత్రిగారికి వినే అలవాటు లేదని స్వానుభవం మీద తెలుసుకున్నాను. కనీసం ముఖ్యమంత్రిగారైనా విని సమాధానం చెబుతారనే ఆశతో చెబుతున్నాను. 1920 ఆక్టు ఒకటి వుంది, అది పోయి 1965 ఆక్టు వచ్చింది 1965 ఆక్టు ప్రకారం ఆటోమాటిక్ గా 1920 ఆక్టు రిపీల్ అయిపోయింది తప్పులు చేసినా, ఒప్పులు చేసినా 1965 ఆక్టులో చేసినట్లుగా వస్తుంది 1920 ఆక్టుకి సంబంధం లేదు 1920 ఆక్టులో తప్పులు చేసినా 1965 ఆక్టులో తప్పులు చేసినా లాఫుల్ ఆక్టుగా కన్సిడర్ చేయాలని ఎనాక్టుచేశారు. ఇంత కంటె దారుణమైన ' విషయం ఎనాక్టుమెంటులో The 1920 Act is already with the passing of the Act of 1965. There is no need to mention again in this Clause 4. ఎందుకు చేశారో అర్థం కాకు.సబ్ క్లాజు ఎ అండ్ బి ప్రకారం ఏమిటంటే ఇన్ వాలిడ్ గా పాస్ చేసినప్పటికి

కూడా వేలిడ్‌గా పాసు చేసినట్లుగా భావించాలన్నమాట వేలిడ్ అంటే మర్డరు చేసినప్పటికి కూడా నిర్దోషిగా భావించాలని ఏ తప్పు చేసినప్పటికి నిర్దోషిగా భావించాలని అన్నట్లు ఔతుంది. అది సబ్‌క్లాజు ఎ లో చేశారు. బి కి వచ్చేసరికి యిందాక గౌరవ సభ్యులు మనవిచేసినట్లు కోర్టు పరిమితి నుంచి తీసివేశారు. ఇంతకంటె దారుణమైన విషయం మరొకటి వుండదు. పాత ఆక్టులో వుందంటారు. పాత ఆక్టులో వుంటే క్లాజులో పెట్టడం ఎందుకు ? పాత ఆక్టులో వుందని చెప్పేసి ఊరుకుంటున్నారు అందులో దానికి దీనికి తేడా వుంది పాత ఆక్టులో అసెస్మెంటు, లెవీ ఆఫ్ అసెస్మెంటు గురించి క్వశ్చను చేయడానికి వీలులేదు అని మాత్రమే పరిమితమైనది ఇందులో అన్నీ కలిపి చేశారు On the ground that any such action, levy or collection was not taken into consideration, వేసిన పద్ధతిని వసూలు చేసిన పద్ధతిని క్వశ్చను చేయడానికి వీలులేదు కోర్టులో అంటే అంతకంటె దారుణమైన విషయం ఏమీ లేదు కమిషనరు ఎంత టాక్సు వేస్తే అంత చచ్చినట్లు భరించవలసినదే . . . .

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— గౌరవ సభ్యులు లాయరై వుండికూడా అట్లా కలవిస్తే ఎట్లా ?

Clause 4 is crystal-clear, the person has still a right.

శ్రీ ఎన్. వెంకటరత్నం.—మినిస్టరుగారు కూర్చున్నారు కనుక మళ్ళా ప్రారంభం చేస్తాను ఇప్పుడున్న సిస్టం ఏమిటంటే కమిషనరుకు అపీలుంది. సివిలు కోర్టుకు ఏమీ లేదు లాయరుగా చెబుతున్నాను లాయరు కాని మంత్రిగారు నాకు పాఠాలు చెప్పవలసిన అవసరం లేదు. టాక్సు వేసినట్లయితే కమిషనరుకి అపీలు చేసుకోవాలి. ఆయన నో అంటే నో మాత్రమే అవుతుంది. ఇప్పుడు కమిషనర్‌కు యిష్టంలేని మనిషిమీద ఎంత వేసినా చెల్లుబడి ఔతుంది చెల్లించి తీరాల్సిందే లెవీ అండ్ కలెక్షనుకూడా అంటే వేసిన తరువాత కలెక్షను చేయడంలో ఎవరైనా యిష్టం లేని కమీషనరు వస్తే ఏమి చేసినా క్వశ్చను చేయడానికి వీలులేదు ద్వారబంధాలు సోఫాలు ఎత్తుకొని పోయినా క్వశ్చను చేయడానికి వీలులేదు అటువంటి దారుణమైన ప్రొవిజను మంత్రిగారు పెట్టారు. ఇందులో బేసిస్ ఆఫ్ అసెస్మెంటు ఏమిటంటే ప్రొవైసో క్లాజు 3లో రెంట్ కంట్రోల్ ఆక్టు ప్రకారం నిర్ణయం చేయవచ్చునని యిచ్చారు. చాలా మునిసిపాలటీలలో ఒక పద్ధతి ఉంది. రెంటు కంట్రోలు ఆక్టుకి సంబంధించిన రికార్డ్సు సివిలు కోర్టులలో అడిగితే చాలా కోర్టులలో వైట్‌యాంట్స్ తిన్నవనీ రికార్డ్సు తగులబడిపోయినవనీ ఒక రికార్డుకూడా కోర్టుకు రావడం లేదు అటువంటప్పుడు కమిషనరు దయమీద ఆధారపడి ఉండాలి, సివిలు కోర్టుకు రాబట్టుకొనడానికి వీలులేని నిస్సహాయ పరిస్థితులలో ప్రజలను పెడుతున్నారు. న్యాయమైన ఫోరం ఉండాలని కమీషనరు వేసినది కరక్టా, కాదా అని డిసైడు చేయటానికి సరియైన ఫోరం యిమ్మంటున్నాము. ఇదే ఉత్తమమైనది అంటే మన దేశంలో జరుగుతున్న అన్యాయం యింకొక దేశంలో జరుగుతున్నదని చెప్పడానికి వీలులేదు. క్లాజు 42లో 6ఏకి ముందు

వచ్చిన సిస్టం ఒకటి ఆక్టు వచ్చిన తరువాత వచ్చిన సిస్టం ఒకటి డ్యూయల్ సిస్టమును యింట్రడ్యూస్ చేస్తున్నారు. హ్యాప్‌హాజార్డుగా ఆలోచన లేకుండా పెట్టారు ఒక ఎబెరేషన్ ఆఫ్ మైండ్‌గా కనిపిస్తున్నది. ఆలోచించి చూసి చేసిన ఆక్టు కాదు. ఆలోచించవలసిన అవసరం ఉంది. తొందరపడి ఎనాక్టుమెంటు చేయకుండా బాగా కన్సిడర్ చేసి సరియైన చట్టాన్ని ప్రవేశపెట్టడం మంచిదని మనవి చేస్తున్నాను. ఉన్నపాటున చట్టం ప్రవేశపెడితే దారుణమైన అన్యాయం జరుగుతుంది. బీద క్లాసెస్‌కు మరింత అన్యాయం జరుగుతుంది. ఇదివరకు గ్రేడెడ్ మెథడ్ ఆఫ్ అసెస్మెంట్ ఉండేగి. ఇప్పుడు దానికి వీలులేదు. రెంటల్ వాల్యూ అంటే మూడు తరగతులు ఉన్నవి పెద్దపెద్ద భవనాలు నిర్మించుకుని కేవలం అద్దెలకు యిచ్చుకునేవారు, అద్దెలపైన జీవించేవారున్నారు కొంతమంది మిడిల్ క్లాసు ఫ్యామిలీస్ సగం యింట్లో ఉంటూ సగము అద్దెకు యిచ్చుకుని జీవనం చేసుకునేవాదున్నారు ఇప్పుడు తెచ్చిన యిబ్బందివల్ల బీదవారు యిబ్బంది పడతారు. క్యాపిటలిస్టులను, ధనికులను బాగు చేద్దామనే ఉద్దేశంతో చేసినది తప్ప మరేమీ కాదు. ఉన్నపాటున పాసు చేయకుండా వాయిదా వేయాలి ఎమర్జెన్సీ ఎందుకు పెట్టవలసి వచ్చిందో ఎమర్జెన్సీ ఏమిటో నాకు అర్థం కావడంలేదు. హౌస్ ప్రోరోగ్ చేయించి ఆర్డినెన్స్ తేవలసిన అర్జెన్సీ ఏమిటో అర్థం కావడం లేదు దీనిని వాయిదా వేసి దీనికి సంబంధించిన పెదపెద్దవారిని ఆలోచనలోకి తీసుకుని—ఎందుకంటే మంత్రిగారిదే పెద్ద ఆలోచన అని అనుకోడానికి వీలులేదు. అనుభవం ఉన్నవారి సలహాలు తీసుకోవడంవల్ల వచ్చే నష్టం ఏమీ లేదు శరీన్‌గారికి చాలమంది రిప్రజెంటేషన్సు చేశారన్నారు. పెద్దపెద్ద భవనాలున్నవారు యిచ్చారు పెద్దవారు కనుకనే ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకురాగలిగారు. ప్రజాప్రభుత్వం లేనప్పుడు తీసుకున్న నిర్ణయం రెంటల్ వాల్యూమీద రావడం దారుణమైన విషయం. కనుక పునరాలోచన చేయాలి. ఆలోచన చేస్తే తప్పులేదని మంత్రిగారికి అభ్యర్థన చేస్తున్నాను.

డాక్టర్ వి. చక్రధరరావు (నిజామాబాద్):—అధ్యక్షా, పురపాలకశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన బిల్లును బలపరుస్తూ కొన్ని సూచనలను తమద్వారా తెలియచేస్తున్నాను. క్యాపిటల్ వాల్యూ 1965 ఆక్టులో వచ్చింది. 1965లో పురపాలక సంఘాలకు స్పెషల్ ఆఫీసర్స్ ఉన్నప్పుడు యింప్లిమెంటు చేయకుండా పురపాలక సంఘాలకు ఎన్నికలు అయిన తదుపరి 1965లో ఆక్టు వచ్చినప్పటికి 1969 వరకు యిబ్బందులు ఉన్నందువల్లనే పురానా బిల్డింగ్సుకి డిప్రిసియేషను తదితర చిక్కులు ఉన్నందువల్లనే క్యాపిటల్ వాల్యూ ఆచరణలో యిబ్బంది ఉంటుందని 1969లో బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా వారికి పురపాలక సంఘాల అధ్యక్షులు రిప్రజెంటు చేస్తే స్టే యిచ్చారు క్యాపిటల్ వాల్యూలో వున్న యిబ్బంది వల్లనే 1975 వరకు అమలులో పెట్టకుండా ఉంచారు. ఇబ్బందులు ఉన్న విషయం తెలుసుకున్నారు తెలుసుకునే రెంటల్ వాల్యూమీద పన్ను వేసే పద్ధతిని తిరిగి ప్రవేశపెడుతూ బిల్లు తెచ్చినందుకు కొంత వరకు సంతసించవలసి ఉంది. అభినందించవలసి ఉంది అని మనవి చేస్తున్నాను. ఒకసారి కమీషనరు అసెస్ చేస్తారు తరువాత అపీల్ చేసుకొనడానికి అధికారము

వున్నా కమీషనరు వేసిన టాక్స్‌ని తిరిగి ఏ విధంగా తగ్గించాలను కొంటూ వవరించడములేదు. కమీషనరు ఆలోచించడానికి అవకాశము వున్నా ఆలోచించడము లేదు. మునిసిపల్ సంఘాలు వున్నప్పుడు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ కన్సల్టేషనుతో ట్రిబ్యునల్ వుండేది. మున్సిపల్ సంఘాలు లేవు. చైర్మన్లు లేరు. కమీషనర్స్ యిష్టము వచ్చిన విధంగా టాక్స్ వేయడానికి అవకాశాలు వున్నవి అపీలు చేసుకుంటే కమీషనరు ఒక విషయములో చూసి తీర్పు యివ్వడమే కాని చూసి సరియైన టాక్స్ పడినదా లేదా, యిబ్బంది ఏమి అనేది విచారించి తీర్పు యివ్వడము లేదు కొంతమంది లాయర్స్‌ని పెట్టుకొన్నా అపీలెట్ అథారిటీస్ వినడము లేదు. మున్సిపల్ సంఘాలు వచ్చేవరకు స్థానిక శాసన సభ్యుని కన్సల్టేషనుతో చేయాలని పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఆదాయాలు పెరగడానికి ఎన్నో విషయాలు చెప్పాము కమర్షియల్ బ్యాంక్స్‌లో అక్కౌంట్స్ ఓపెన్ చేసుకొంటే ఇంటరెస్ట్ రావడానికి అవకాశము వుంటుందన్నా ఇంతవరకు ప్రభుత్వము నిర్ణయము తీసుకొనలేదు. జిల్లా పరిషత్తులకు కొంతవరకు అధికారాలు యిచ్చారు. అదేవిధంగా పురపాలక సంఘాల ఆదాయాలు పెరగడానికి, ఇంటరెస్ట్ రావడానికి వీలుగా వారికి వున్న ఆదాయాన్ని బ్యాంక్‌లో వేసే విధంగా నిర్ణయము తీసుకోవాలి. జిల్లా గ్రంథాలయాలు మునిసిపాలిటీలకు 4 శాతము చొప్పున టాక్స్ కలెక్ట్ చేసి యిస్తున్నది, నిజామాబాదులో 50,000 రూపాయల వరకు యిస్తున్నది రీడింగ్ రూమ్స్ 4 బస్తీలకు ఒకటి కూడ పెట్టడము లేదు. 50,000 రూపాయలు యిచ్చినా కూడ మునిసిపాలిటీలలో ఎటువంటి సౌకర్యాలు లేవు అంటే విచారించవలసిన విషయము మునిసిపల్ సంఘాల ఆదాయము పెంచుకోడానికి బయట రాష్ట్రాలలో వున్నట్లు ఆక్ట్రాయి పెట్టాలనే ప్రపోజల్ వుంది. లారీ ట్రాన్సుపోర్టుకి దెబ్బతగులుతుంది తీసివేయాలని కేంద్ర మంత్రి శంకర్‌దయాల్‌శర్మ గారు అంటున్నారు. సేల్స్‌టాక్స్‌చెక్ పోస్ట్స్‌లో సమయము పోవడము లేదా ? అట్లాగే సేల్స్ టాక్స్ చెక్‌పోస్టులు పెట్టినప్పుడు మునిసిపాలిటీల ఆదాయము పెరగడానికి ఆక్ట్రాయి టాక్స్‌ని ఎందుకు పెట్టకూడదు ? ఏ కమీషనరు ఎన్ని సం. లు వున్నా టాక్స్‌లు పెంచడం మినహా కానిచేశను కండిషన్స్ విషయము కాని మరొక సౌకర్యము కాని చూడడము లేదు. అన్‌ఆథరైజ్డ్ ఎన్‌క్రోచ్‌మెంట్స్ చాల వుంటున్నవి ఏమి చర్య తీసుకుంటున్నారనేది ఆలోచించవలసిన విషయము. రెంటల్ వాల్యూ ప్రకారము వేయడము చాల సౌకర్యమని మనవిచేస్తున్నాను. 1.20 p.m.

(Mr. Speaker in the Chair)

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— అధ్యక్షా, గౌరవ సభ్యులు మునిసిపల్ పరిపాలన గురించి చెప్పారు బిల్లుకు సంబంధించినంతవరకు చూస్తే 1965 మునిసిపల్ చట్టము ప్రకారము కాపిటల్ వాల్యూ ప్రకారము టాక్స్ విధించడానికి అన్ని చర్యలు తీసుకొన్నారు. అయితే అది ఎందుకు అమలులోకి రాలేదనేది గౌరవ సభ్యులు గుర్తులో పెట్టుకోవాలి. అంతకుముందు 1920 ఆక్టు క్రింద రెంటల్ వ్యాల్యూ ట్రాన్సిషనల్ ప్రొవిజన్స్ అమలులో వుంటూ వచ్చినది. ఇంత హడావుడిగా ఎందుకు చేశారని వెంకటరత్నంగారు అంటున్నారు. 1965 నుంచి బొబ్బిలి, కావలి, ఎమ్మిగనూరు మొదలైన 5 మునిసిపాలిటీలలో కాపిటల్

వ్యాల్యూ మీద అసెస్‌మెంట్ వేస్తున్నారు. మిగతా మునిసిపాలిటీలలో రెంటల్ వ్యాల్యూమీదనే అసెస్ చేస్తున్నారు. కాపిటల్ వ్యాల్యూపైన వేయాలని మార్పు చేయబడినప్పటికి దానిని అమలుచేయకుండా పాత పద్ధతిలోనే అమలుపరచడము జరిగింది. ప్రజలనుంచి కూడ వ్యతిరేకత వచ్చినది కనుక పాతపద్ధతిలో కంటిన్యూ చేద్దామని ఆర్డినెన్సును తీసుకురావడము జరిగింది. పెద్దవారు పన్నులు యివ్వడములేదని సన్యాసిరావుగారు చెప్పారు కొంచెము గౌరవ సభ్యులు సహకరిస్తే మునిసిపాలిటీల ఆదాయము మూడు రెట్లు పెంచవచ్చును. ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరిస్తే ఆదాయము పెంచుకొనవచ్చును. అక్కడక్కడ చెడుదారిన పోయే అవకాశము వుంటుంది. కోర్టుకు పోకుండా చేశారని వెంకటరత్నంగారు తప్పు అపోహతో వున్నారు. అది పొరపాటు అభిప్రాయమని మనవి చేస్తున్నాను. ఇప్పటివరకు ట్రాన్సిషనల్ ప్రొవిజన్స్ క్రింద అమలులో వుంది కొత్త అక్టు క్రింద కాపిటల్ వాల్యూ ప్రకారము అసెస్‌మెంటు వేయాలి. ప్రొసీజరును అవకాశముగా తీసుకొని ఇది చెల్లదు అని ప్రశ్నించడానికి వీలులేదు అన్నాము. అపిలెట్ అథారిటీ వుంది. కమీషనరు వున్నారు. కోర్టుకు పోవచ్చు. కొత్త చట్టము ప్రకారము అమలుపరచలేదు. అని, ప్రొసీజరల్ లాప్సెస్ వున్నాయని కోర్టుకు వెళ్లే అవకాశము లేకుండా చేయడము తప్ప ఇదివరకు వున్నట్లే అప్పీలు చేసుకొనే అవకాశము వుంది. అన్ని విషయాలను ఆలోచించి మార్పు తీసుకురావడము జరిగింది గౌరవ సభ్యులు ఈ సవరణ బిల్లును ఏకగ్రీవముగా ఆమోదిస్తారని అనుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. వెంకటరత్నం :— Clause 4 (1) (b) ప్రకారము no suit or other proceeding shall be instituted అన్నారు. ఇప్పుడు పెండింగ్‌గా వున్న సూట్స్ కంటిన్యూ చేయడానికి వీలులేదు. చాలా సూట్స్ పెండింగ్‌లో వున్నాయి. అసెస్‌మెంటును క్వాష్ చేస్తూ కోర్టుకు వెళ్లవచ్చునని మంత్రిగారు చెబుతున్నారు. ఈ ఎనాక్ట్‌మెంటు అర్థము ఏమిటి అని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—క్లాజు ఎ. బి. ఒకసారి చదివితే అర్థం అవుతుంది ఇప్పుడు క్వాంటమ్ ఆఫ్ పై కోర్టుకు పోవడానికి అడ్డులేదు. కాకపోతే కాపిటల్ వాల్యూ నుండి రెంటల్ వాల్యూకు తీసుకోవడం వీలుకాదు, ప్రొసీజురల్ లాప్సెస్ వున్నాయనే మిషతో రద్దుపరచడానికి అవకాశం లేకుండా భద్రత తీసుకోబడిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ప్రొసీజరల్ లాప్స్ అనే మాట ఎక్కడా లేదు. లెవి అనే మాట వుంది. ప్రొసీజరల్ లాప్స్ అనే మాట ఎనాక్ట్‌మెంటులో ఎక్కడా కన్పించడంలేదు.

1.30 p. m. శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—1920 యాక్టు వర్తిస్తుంది.

డా. వి. చక్రధరరావు :—ఇదివరకు చైర్‌మన్ వున్నప్పుడు with the consent of the Chairman, అని వుంది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. పురపాలక సంఘాలకు తిరిగి ఎన్నికలు జరిగి వారు వచ్చేంతవరకూ మాజీ చైర్‌మన్ గాని, కౌన్సిలు సభ్యులు గాని విత్ ది కన్సెంట్ అని పెడతారా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :— చక్రధరరావుగారు అడిగిన విషయంలో మునిసిపల్ ఫండ్సు విషయంలో కేరళ మద్రాసు, మైసూరులలో ఏ విధంగా పెట్టడానికి అనుమతి యిచ్చారో దానిని ప్రభుత్వం ఆలోచిస్తుంది. లైబ్రరీ, అక్ట్రాయ్ విషయాలుకూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Mr Speaker :— The point raised by Sri N. Venkataratnam, that also you can get it examined.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—మిగిలిన రాష్ట్రాల్లో ఎలా ఉన్నదో ఆలోచిస్తామన్నారు....

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :— మునిసిపల్ ఫండ్సు నేషనలైజ్డ్ బ్యాంకుల్లో పెట్టడానికి ఆలోచించమన్నారు. అది ఆలోచిస్తాము.

శ్రీ ఎన్. వెంకటరత్నం : —ఈ ఇబ్బందిని గెట్ ఓవర్ కావటానికి అప్పీలు కమీషనరు వరకే పరిమితం కాకుండా కమీషనరు ఇచ్చిన తీర్పుమీద సబ్ జడ్జి అప్పీలేటుగా చేయవచ్చు. అటువంటి స్టేజి క్రియేట్ చేస్తే సరిపోతుంది. అటువంటిది తమిళనాడులో వుంది

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :—అది ఆలోచనలో వుంది.

శ్రీ ఎ. శ్రీరాములు :—క్లాజ్ 8 లో ఒక వాక్యం ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

"No suit or other proceeding shall be instituted or continued in any court against the Municipal Council concerned .. on the ground only that any such action or levy and collection was not taken or made in accordance with law," If it is merely confined to that particular point it is all right. But if you say that on no other ground,

ఈ పాయింటు క్లారిఫై చేస్తే ఇదివరకు వున్న డౌట్స్ పోతాయి.

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :—1920 యాక్టు ప్రకారం రెంటల్ వాల్యూపైన వుంది. రెంటల్ వాల్యూ వున్నప్పుడు ప్రొసీజర్ క్రింద వెళ్ళకూడదు. అటువంటి అపోహ వుండనక్కరలేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఇదివరకు వేసిన సూట్స్ సంగతి ఏమిటి? ఇదివరకు ఒక సిస్టం నడుస్తున్నది. రెంటల్ వాల్యూ చేస్తున్నాము. కాపిటల్ వాల్యూ అని ప్రొసీజరల్‌గా ఏమైనా వస్తే వెళ్ళండి అని అంటున్నారు. ఇదివరకు వేసిన సూట్స్ they cannot be continued. పెండింగులో వున్న సూట్స్ they should be declared as invalid. 8 ప్రకారం they cannot be continued. ఈ విధమైన ఎనాక్ట్‌మెంట్ ఎట్లా చేస్తాము ?

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :— సూట్స్ క్వాంటమ్ ఆఫ్ లాక్స్ గురించా లేకపోతే బేసిస్ గురించా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్ వెంకటరత్నం — ఏవైనా ఇదివరకు కోర్టుల్లో వున్న విషయాలు ఇల్లీగల్ అని చెప్పే అధికారం మనకు వున్నదా ?

మిస్టర్ స్పీకర్ .—అధికారం వున్నది

శ్రీ జె. వెంగళరావు :— కాపిటల్ వాల్యూమీద ఇదివరకు కొన్ని స్యూట్స్ వున్నాయి రెంటల్ వాల్యూ అని ఎమెండు చేశాము కనుక అవి పోతాయి.

శ్రీ పి. సన్యాసిరావు — ఇప్పుడు బిల్లు పాస్ చేయబోతున్నారు. మంత్రిగారు పరిశీలిస్తాం, పరిశీలిస్తాం అని అంటున్నారు. బిల్లు పాస్ అయిన తరువాత పరిశీలించేది ఏమిటి ? ఇది క్లారిఫై చేయించండి

శ్రీ ఎన్ వెంకటరత్నం :—అధ్యక్షా, తమరు లేనప్పుడు నేనొక పాయింటు రెయిజ్ చేశాను దానికి సమాధానం రాలేదు. క్లాజు 4 లో 1920 యాక్టుల్లో గాని 65 యాక్టులోగాని ఏ ర క మైన ఇల్లీగాలిటీ జరిగినా కూడా it should be deemed to be legal in general sence. By passing of the 1965 Act. the 1920 Act is automatically repealed. Therefore, whatever is done under 1920 Act should be applicable to the 1965 Act There is no such mention of 1920 Act as this Act is concerned.

Mr. Speaker :—It is not automatically repealed. I am not sure, unless there is. ....

Sri N. Venkataratnam :—One of the clauses is that, Sir.

Mr. Speaker :—Unless it is elaborately explained to the exent of having, there will be provisions.

Sri Ch. Subbarayudu ,— Consequential provisos are there. Transitory provisions are there.

Mr. Speaker :—There will be some provisions also.

Now, the question is :

"That the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1975 be taken into consideration."

The motion was adopted and the bill was considered.

Mr. Speaker :—I am now putting the clauses to vote.

The question is :

"That clause 2 do stand part of the Bill."

The motion was adopted and clause 2 was added to the Bill.

Mr. Speaker :—For clause 3 there is an amendment.

The question is :

"In clause 3 for the words "ten per cent" substitute the words "twenty five per cent"

The amendment was negatived

Mr. Speaker :—The question is

"That clause 3 do stand part of the Bill"

The motion was adopted and clause 3 was added to the Bill

Mr. Speaker —For clause 4, there is an amendment.

The question is :

"Delete sub-clause (1)(b) of clause 4".

The amendment was negatived

Mr. Speaker :—The question is .

"That clause 4 do stand part of the Bill"

The motion was adopted and clause 4 was added to the Bill.

Mr. Speaker .—The question is :

"That clause 5 do stand part of the Bill"

The motion was adopted and the clause 5 was added to the Bill.

Mr. Speaker .—The question is

"That clause 1, enacting formula and long title do stand part of the Bill."

The motion was adopted and clause 1, enacting formula and long title were added to the Bill

Sri Ch. Subbarayudu ·—Sir. I beg to move :

"That the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1975 be passed."

Mr. Speaker:—Motion moved.

The question is :

"That the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1975 be passed."

The motion was adopted and the Bill was passed.

## GOVERNMENT RESOLUTION

re: Adoption of Water (Prevention and control of Pollution) Act, 1974 (Central Act 6 of 1974):

Sri Ch. Subbarayudu (Minister for Municipal Administration):-

Sir I beg to move :

"Whereas Parliament has enacted the Water (Prevention and Control of Pollution) Act, 1974 (Central Act 6 of 1974);

And whereas it is considered desirable that the matters provided in the aforesaid Act should be regulated in the State of Andhra Pradesh by that Act;

Now, therefore, in pursuance of clause (1) of article 252 of the Constitution of India, this Assembly resolves that the Act aforesaid be adopted by the State of Andhra Pradesh for the purposes provided therefor and for matters connected therewith"

Mr. Speaker:— Resolution moved.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—అధ్యక్షా, లోకసభ రాజ్యసభ వాటరు పొల్యూషన్ కంట్రోలు యాక్టును పాసు చేశారు. పది స్టేట్సు పైగా యింతకు ముందే ఎడాప్ట్ చేశాయి, మన స్టేటులో లాస్ట్ టైము కౌన్సిల్ ఎడాప్టు చేసింది, అప్పుడు టైము లేని కారణముచేత యిక్కడ ఎడాప్టు చేయలేదు. ఇది ఎడాప్టు చేస్తే వెంటనే దీనికి కమిటీ ఏర్పాటు చేసి పొల్యూషన్ కంట్రోలు చేయడానికి వీలుంటుంది. పొల్యూషను బోర్డు కన్‌సర్న్ లేకుండా ఏ యిండస్ట్రీ కొత్తగా పెట్టడానికి వీలు లేకుండా చర్యలు తీసుకోడానికి వుంటుంది. ఈ యాక్టు రాక పూర్వము సర్వే డివిజన్ పెట్టి హైదరాబాదు, విశాఖపట్నం, అనకాపల్లి మొదలైన చోట్ల ఎక్కడెక్కడైతే వాటరు పొల్యూషను వుందో అక్కడ సర్వే చేయడం జరిగింది ఈ యాక్టుమ అడాప్టు చేసుకొని అమలులో పెట్టుకుంటే ఒక అథారిటి డిరైవ్ అవుతుంది, గట్టి చర్యలు తీసుకొని పొల్యూషనును కంట్రోలు చేయడానికి వీలుంటుంది. అందుకని దీనిని గౌరవ సభ్యులు ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ యం. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఈ చట్టాన్ని మన రాష్ట్రానికి అమలులో ఆలస్యం అయింది, అయినా యిప్పటికైనా చేస్తున్నందుకు సంతోషం ఈ సందర్భములో ప్రభుత్వం కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. బోర్డు వేసేప్పుడు రాష్ట్రములో వున్న పరిస్థితులను దృష్టిలోకి తీసుకోవాలి. పత్రికలలో వార్తలు వస్తున్నవి. ప్రధానంగా పారిశ్రామిక ప్రాంతాలుగా డెవలప్ అవుతున్న హైదరాబాదు, సికింద్రాబాదు, విశాఖపట్నములలో వాటరు పొల్యూషన్ ఏర్ పొల్యూషను జరిగి హాని కలిగించే పరిస్థితులు వున్నవి. ఈ మధ్యన విశాఖపట్నములో కొంత మంది సైంటిస్టులు, అక్కడవున్న పరిశ్రమల నుండి వచ్చే దుమ్ము, ధూళివల్ల ఏర్ పొల్యూషన్, వాటరు పొల్యూషన్, జరుగుతున్నదని దానివల్ల చాలా డేంజరస్ పరిస్థితులు ఏర్పడినవని, అందుకు ప్రభుత్వం కమిటీని వేశారనో వేయమన్నారనో పత్రికలలో వచ్చింది. అందుకని యీ యాక్టుతోపాటు ఏర్ పొల్యూషనుకు సంబంధించిన చట్టమును కూడ ప్రభుత్వము తీసుకురావడం అవసరమని మనవి చేస్తున్నాను. కొంత మంది ప్రభుత్వ వుత్తర్వులను నిరాకరించేవారు వున్నారు. ఉదాహరణకు మాచర్ల సిమెంటు ఫ్యాక్టరీ వుంది. దానిలో నుండి వచ్చే డస్ట్‌వల్ల మాచర్ల టౌన్ అంతా ఏర్ పొల్యూట్ అయిపోయి జనం వుండడానికి వీలు లేని పరిస్థితులు వుంటున్నాయి. అలాగే తణుకులో

వారికృందప్రిపిహాదు షుగరు ఫ్యాక్టరీ వుంది, దానిలో నుండి వచ్చే పొల్యూటెడ్ వాటరు గోస్తది నదిలో కలసి భీమవరం, నర్సాపురముకు పెడుతుంటే కాంగ్రెస్ సభ్యులు, మంత్రులు వున్నవారు కూడా కంప్లైంటు చేస్తే ఏమీ చేయలేనటువంటి పరిస్థితులు వున్నవి. అలాగే రాజమండ్రి పేపరు మిల్లులో నుండి పొల్యూట్ అయిన వాటరు గోదావరిలో కలసి చాలా దూరంవరకు వాటరు పొల్యూట్ అవుతుంది. బోర్డ్సు ఏర్పాటు చేసి వీటి అన్నింటిని సక్రమంగా పరిశీలన చేయాలి పరిశ్రమలు వున్న చోట కొత్త పరిశ్రమలు లైసెన్సులు యిచ్చే పరిస్థితులు వచ్చినప్పుడు అన్నీ ఒకేచోట కాన్‌సెంట్రేట్ అయి డ్రింకింగ్ వాటరు డెఫిసిట్ ఏర్పడి, ఎర్ పొల్యూషను అయ్యే పరిస్థితులు వున్నవి. ఎక్కడైతే రామెటీరియల్ దొరుకుతుందో అక్కడ పరిశ్రమలు వుంటాయి. ఎక్కడినుండో రా మెటేరియల్ వచ్చే పరిస్థితి వున్నప్పుడు అటువంటి పరిశ్రమలను ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో ఏర్పాటు చేయాలి ఆ విధంగా పరిశ్రమలను వికేంద్రీకరణ చేస్తే వాటరు అండ్ ఎర్ పొల్యూషన్ తగ్గించడానికి మరి రీజినల్ యింబాలెన్సెస్ కూడా తగ్గించడానికి వీలు వుంటుంది ఉన్న పరిశ్రమలను తరలించలేకపోయినా రానున్న కొత్త పరిశ్రమలను అన్ని ప్రాంతాలకు తరలించడానికి అవకాశాలు కల్పించాలి పొల్యూషన్ నిబంధనలను అమలు జరిపి బోర్డ్సు ఏర్పాటుచేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ చట్టాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు యీ చట్టము ఆమోదించకముందే గత సంవత్సరము నుండే చర్యలు తీసుకోబడినవి. సింథటిక్ డ్రగ్స్ కావచ్చు, మిగతా యిండస్ట్రీస్ కావచ్చు, విశాఖపట్నములో వున్నవి కావచ్చు, తణుకులో వున్నవి కావచ్చు, అనకాపల్లిలో వున్నవి కావచ్చు, ఇంతకు ముందే సర్వేచేసి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. కాకపోతే యింతకు ముందు ఫ్యాక్టరీ యాక్టు ద్వారా తప్ప అథారిటీ లేకపోయింది. ఇప్పుడు యీ యాక్టు ద్వారా ప్రభుత్వానికి అధికారము కలుగుతుంది. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, మంత్రిగారు చర్యలు తీసుకుంటున్నాం అంటున్నారు, అవి ఏవిటో వివరించాలి. తణుకు, భీమవరం, నర్సాపురము తాలూకాలలో సుమారు పది లక్షల మంది జనాభా త్రాగే నీరు పొల్యూట్ అయిపోతున్నదని చాలాసార్లు ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది ఈ హౌస్‌లో కూడా వచ్చింది ఆంధ్రా షుగరు ఫ్యాక్టరీస్ మురుగు అంతా గోస్తది నదిలో పోతున్నది. ఆనాడు డిప్యూటీ ప్రధాన మంత్రిగా వున్న మొరార్జీ దేశాయ్ గారికి కూడా ఆ నీరు వాసన చూపించడం జరిగింది, వారు భీమవరం ఆశ్రమానికి వచ్చినప్పుడు—యిన్ని వేల మంది త్రాగే నీరు విషయములో చర్య తీసుకోవాలి, చర్యలు తీసుకున్నామంటే ఏమిటి? కాగితము మీద చర్యలా? ఆ ప్రాంతాలలో వుండేవారికి అనేక రోగాలు వస్తున్నాయి, మీ దృష్టికి వచ్చినా కూడా ఏమీ చేయకపోతే యింతకంటే నేరం వుందా? దానిని ఆపలేరా?

శ్రీ కె వెంగళరావు :—అవి అన్ని దృష్టిలో పెట్టుకొనే యీ యాక్టు తీసుకురావాలని ప్రియత్నం చేస్తున్నాము. అది వద్దు అంటారా ?

శ్రీ వంకా సత్యనారాయణ :—కావాలనే చెప్పాము. చర్యలు తీసుకున్నామని మంత్రిగారు చెప్పడములో ఏమి ధర్మం వుంది ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —చర్య అంటే గౌరవ సభ్యుల దృష్టిలో బహుళ : శిక్షించడమే చర్యనా ?

శ్రీ వంకా సత్యనారాయణ :—లేదు, యింకా 4 పర్మిట్స్ యిస్తే చర్య అవుతుంది.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—చర్య తీసుకోవడం అంటే ఆ పొల్యూషన్ తగ్గించడానికి ప్రాక్టికల్‌గా ఎంతవరకు వీలు అవుతుందో అది చేయడం ఒకటి, రెండవది యిచ్చిన సలహాలు పాటించకపోతే చర్య తీసుకోవడం అనేది మరొకటి.

Mr. Speaker:— The question is:

"Whereas Parliament has enacted the water (Prevention and Control of population) Act, 1974 (Central Act 6 of 1974),

And whereas it is considered desirable that the matters provided in the aforesaid Act should be regulated in the State of Andhra Pradesh by that Act,

Now, therefore, in pursuance of clause (1) of article 252 of the
1.50 p.m. Constitution of India, this Assembly resolves that the Act aforesaid be adopted by the State of Andhra Pradesh for the purpose provided therefor and for matters connected therewith "

The Motion was adopted

Mr. Speaker —The House now stands adjourned *sine die*.

(The House, then adjourned *sine die*)